జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ప్రకటనకర్త ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | గురువారం 15 మే 2025 | సంపుటి : 15 | సంచిక : 246 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# ఎయిమ్స్‌లో రోబోటిక్ సర్జరీలు

- విమ్స్ లో మోకాళ్ల ఆస్పత్రికి ఆపరేషన్లు
- 183 ఎకరాల్లో నిర్మించిన ఎయిమ్స్‌లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు
- అందుబాటులోకి ఎయిమ్స్‌లో గుండెకు సంబంధించిన అన్ని పరీక్షల నిర్వహణకు అవసరమైన పరికరాలూ
- ఎయిమ్స్ నుంచి మంగళగిరి అంబేడ్కర్ విగ్రహం కూడలి వరకు ర్యాలీ



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పరిధిలో ఉన్న మంగళగిరి ఎయిమ్స్ ప్రజలకు మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందిస్తోంది. ఎయిమ్స్‌లో ఉన్న విభాగాలతోపాటు తాజాగా గుండెకు సంబంధించి సర్జరీ విభాగాన్ని ప్రారంభించినట్లు ఎయిమ్స్ డైరెక్టర్ అహంథెం సాంతా సింగ్ తెలిపారు. ఎయిమ్స్‌లో గుండెకు సంబంధించిన అన్ని పరీక్షల నిర్వహణకు అవసరమైన పరికరాలూ అందుబాటులోకి రాగా.. ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జరీని కూడా విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. ఎయిమ్స్‌లో రోబోటిక్ సర్జరీలను ప్రారంభించామన్నారు. ఎయిమ్స్‌లో నర్సింగ్ కళాశాల విద్యార్థులతో ప్రపంచ నర్సింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వాక్‌థాన్‌ను నిర్వహించారు. ఎయిమ్స్ నుంచి మంగళగిరి అంబేడ్కర్ విగ్రహం కూడలి వరకు ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కార్డియాక్ అరెస్ట్ సమయంలో అత్యవసరంగా నిర్వహించాల్సిన సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. మంగళగిరిలోని ఎయిమ్స్‌ని ముఖ్యమంత్రికి అత్యవసర వైద్యసేవల నిమిత్తం కంటింజెన్సీ ఆసుపత్రిగా కూడా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇప్పటి వరకు మణిపాల్ ఆసుపత్రి ఒక్కటే కంటింజెన్సీ ఆస్పత్రిగా ఉంది.కేంద్రం విభజన చట్టం ప్రకారం అమరావతి పరిధిలోని గుంటూరు జిల్లా మంగళగిరిలో ఎయిమ్స్‌ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు అక్కడ పనుల్ని వేగవంతం చేస్తూ ఒక్కో విభాగాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఇప్పటికే ఎయిమ్స్‌లో ప్రజలకు సేవలు కూడా అందుతున్నాయి. ఈ మేరకు ఇటీవల ఎయిమ్స్‌లో ట్రామా కేర్ సెంటర్ నిర్మాణం కోసం భూమిని కేటాయించారు. నేషనల్ హైవే పక్కన 10ఎకరాల భూమి కోసం ప్రతిపాదనలు పంపించారు. 183 ఎకరాల్లో నిర్మించిన ఎయిమ్స్‌లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు కాలేదు.. ఈ విషయాన్ని గమనించి, అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ చొరవతో.. ఎయిమ్స్‌కు వెళ్లే దారిలో నేషనల్ హైవే పక్కన కొలనుకొండలో 10 ఎకరాల భూమిని కేటాయించేందుకు ప్రతిపాదనలు పంపారు. ఈ మేరకు అక్కడ ట్రామా కేర్ ఏర్పాటుకు అడుగులుపడుతున్నాయి. ఎయిమ్స్‌కు 965 పడకలు మంజూరు కాగా.. ప్రస్తుతం 650 ఉన్నాయి. ఈ సంఖ్యను పెంచడంతో పాటు ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు విశాఖపట్నంవాసులకు తీపికబురు.. రూపాయి ఖర్చు లేకుండా మోకాళ్ల నొప్పులకు ఫ్రీగా ట్రీట్మెంట్ అందుతోందని మీకు - మిగతా 3లో



## సింధూ జలాలపై పునఃసమీక్షించండి

- భారత్‌కు పాకిస్థాన్ విజ్ఞప్తి
- సింధూ జలాలు నిలిపివేస్తే పాక్‌లో తీవ్ర దుర్భిక్షం నెలకొంటుంది
- ఈ విషయంలో చర్చించేందుకు పాక్ సిద్ధంగా ఉంది
- ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని ప్రధాని మోదీ ఇప్పటికే స్పష్టంచేశారు.
- పాక్‌తో చర్చలంటూ జరిగితే ఉగ్రవాదం, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పైనే

# నేనెప్పుడూ నిత్య విద్యార్థినే!



- ఎప్పటికప్పుడు కొత్త విషయాలు నేర్చుకుంటా
- కోడిగుడ్ల ఉత్పత్తిలో ఏపీ అగ్రస్థానం
- మాంసం ఉత్పత్తిలో 5, పాల ఉత్పత్తిలో 7వ స్థానం
- గ్రామాల్లో డెయిరీ షెడ్లకు ప్రాపర్టీ టాక్స్ రద్దు చేస్తాం
- కులవృత్తుల వారికి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు
- పశు సంవర్ధక శాఖ టెక్ ఏఐ 2.0 కాన్‌క్లేవ్‌లో సీఎం చంద్రబాబు

**అమరావతి**

పాడి పరిశ్రమ ద్వారా పేదల జీవితాల్లో మార్పు వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ఏపీ నెంబర్ వన్‌గా ఉందని, టీడీపీ అధికారంలో ఉన్నప్పుడల్లా వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. విజయవాడలో బుధవారం హోటల్ మురళీ ఫార్చూన్‌లో జరిగిన పశు - మిగతా 3లో



## చెరువుల్లో మునిగి 8 మంది మృతి

### కడప, ఏలూరు జిల్లాల్లో ఘటన

**భీమడోలు**

కడప, ఏలూరు జిల్లాల్లో చెరువుల్లో మునిగి బుధవారం 8 మంది చిన్నారులు మృతి చెందారు. కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలంలోని మల్లెపల్లె చెరువులో ఈతకు వెళ్లి ఐదుగురు చిన్నారులు నీటిలో మునిగిపోయారు. వేసవి సెలవులకు బంధువుల ఇంటికి వచ్చిన సందర్భంలో ఈ దుర్ఘటన జరిగింది. కడప జిల్లాలో 5 గురు చిన్నారుల మృతిపై మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా ఏలూరు జిల్లా భీమడోలు మండలంలో విషాదం చోటు చేసుకుంది. బుధవారం మధ్యాహ్నం కోమటిగుంట చెరువులో మునిగి ముగ్గురు మతి చెందారు. భీమడోలు మండలంలోని పెదలింగంపాడులో వేడుకకు హాజరైన నలుగురు తిరుగు ప్రయాణంలో కాలకత్యాల కోసం కోమటిగుంట - మిగతా 3లో



## అణ్వాస్త్ర బెదిరింపులకు వ్యతిరేకం

- కేంద్రమంత్రి జైశంకర్
- ఉగ్రవాదాన్ని భారత్ ఏమాత్రం సహించబోదు
- పాక్‌పై మిలిటరీ చర్యకు కారణాలు చెప్పి.. మద్దతు కొనసాగించాలి

# పండుగ వాతావరణంలో తెదేపా మహానాడు

- ఏర్పాట్లపై మంత్రి లోకేశ్ సమీక్ష
- "ఏటా మహానాడును పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నాం
- పార్టీ కష్టకాలంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మహానాడును నిర్వహించాం
- గత ప్రభుత్వంలో మహానాడుకు అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు
- అయినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారు.



**మంగళగిరి**

తెలుగుదేశం పార్టీ మహానాడుకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మహానాడును మే 27 నుంచి 29 వరకు కడపలో పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు మంత్రి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తెలిపారు. మహానాడు ఏర్పాట్లపై పొలిట్ బ్యూరో సమావేశానికి ముందు ఆయన మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మహానాడు కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లతో సమావేశమయ్యారు. మహానాడు ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలువురు మంత్రులు, సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. పొలిట్ బ్యూరో సమావేశంలో మహానాడు ఏర్పాట్లపై మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల కమిటీ నివేదిక ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "ఏటా మహానాడును పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నాం. పార్టీ కష్టకాలంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మహానాడును నిర్వహించాం. గత ప్రభుత్వంలో మహానాడుకు అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు. అయినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తిరుగులేని మెజార్టీ సాధించాం. మహానాడుకు వచ్చే కార్యకర్తలకు వసతి, - మిగతా 3లో

# ట్రెండింగ్‌లో బాయ్ కాట్ టర్కీ



**న్యూఢిల్లీ :** టర్కీపై భారతీయులు రగిలిపోతున్నారు. పాకిస్తాన్ కు డ్రోన్లు వంటి ఆయుధాలు సరఫరా చేయడమే కాదు..భారత్ కు వ్యతిరేకంగా కుట్రలు చేస్తోంది. పాకిస్తాన్ కు బహిరంగంగా మద్దతు తెలుపుతోంది. దీంతో భారత్ టర్కీతో కఠినంగా ఉండాలని నిర్ణయించుకుంది. టర్కీకి చెందిన న్యూస్ చానల్స్ ను నిషేధించాలని ఇప్పటికే కేంద్రం నిర్ణయించుకుంది. వాణిజ్యాన్ని కూడా తగ్గించుకోవాలని డిసైడయింది. వ్యాపారులు ఇప్పటికే టర్కీ దిగుమతులకు దూరంగా ఉంటున్నారు. 2024లో టర్కీ నుండి భారతదేశం దిగుమతులు సుమారు 3 బిలియన్ డాలర్లు ఉన్నాయి. భారతదేశం నుంచి టర్కీకి 7 బిలియన్ డాలర్లు ఎగుమతులు ఉన్నాయి. మొత్తం ద్వైపాక్షిక వాణిజ్యం 10 బిలియన్ డాలర్లు. టర్కీ నుండి యంత్రాలు, యాపిల్స్ వంటి వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతి చేస్తుంది. భారత్ టర్కీకి పెట్రోలియం, ఆటో భాగాలు, వస్త్రాలు ఎగుమతి చేస్తుంది. భారత్-పాకిస్తాన్ ఉద్రిక్తతల సమయంలో పాకిస్తాన్‌కు టర్కీ డ్రోన్లు, సైనిక సాయం) కారణంగా భారతదేశంలో "బాయ్‌కాట్ టర్కీ" నినాదం సోషల్ మీడియాలో ట్రెండ్ అయింది. ఈ బాయ్‌కాట్ ప్రభావం ప్రధానంగా టర్కీ యాపిళ్లపై కనిపించింది. టర్కీ యాపిళ్ల టర్నోవర్ ఒక సీజన్‌లో సుమారు 1000 నుంచి 1200 కోట్ల వరకు ఉంటుంది. బాయ్‌కాట్ కారణంగా దిగుమతులు తగ్గాయి. వ్యాపారులు ఇరాన్, న్యూజిలాండ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ నుండి యాపిల్స్‌ను దిగుమతి చేసుకుంటున్నారు. భారత్ బాయ్ కాట్ టర్కీ నినాదం టర్కీ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపనుంది. టర్కీ కరెన్సీ లిరాను స్థిరీకరించడానికి అధిక వడ్డీ ప్రభుత్వ బాండ్లపై ఆధారపడిన టర్కీ ఆర్థిక నమూనా అస్థిరంగా ఉంది. టర్కీ స్థూల విదేశీ మారక నిల్వలు దాదాపు 85 బిలియన్ల మాత్రే. అప్పులు , స్వాప్ ఒప్పందాలను లెక్కించిన తర్వాత, నికర నిల్వలు సున్నాకి దగ్గరగా లేదా ప్రతికూలంగా ఉంటాయని చెబుతున్నారు. అంటే చాలా స్వల్పమే వాస్తవ నిల్వలు ఉంటాయి. లిరాను డాలర్లుగా మార్చడం: 30 మిలియన్ల పౌరులు ఒక్కొక్కరు సగటున వి500 మార్పిడి చేసుకుంటే, సెంట్రల్ బ్యాంక్ దాదాపు తక్షణమే వి15 బిలియన్ల నిల్వలను కోల్పోతుంది. లిరా అపూర్వమైన పతనాన్ని ఎదుర్కొంటుంది. టర్కిష్ బ్యాంకింగ్ వ్యవస్థ మొత్తం డిపాజిట్లలో దాదాపు వి450 బిలియన్లను కలిగి ఉంది. కేవలం 5% మంది డిపాజిటర్లు భయాందోళనకు గురై తమ డబ్బును ఉపసంహరించుకుంటే, అది రోజుల్లోనే వి22.5 బిలియన్లు పోతుంది, అందుబాటులో ఉన్న నిల్వలలో సగానికి పైగా తగ్గిపోతుంది.టర్కీ టూరిజంకు భారతీయుల కాంట్రిబ్యూషన్ ఎక్కువే. అక్కడ హెయిర్ ట్రాన్స్ ప్లాంటేషన్ కు వెళ్తుంటారు. ఇప్పుడు చాలా మంది మానేసే అవకాశాలు ఉన్నాయి. ఉగ్రవాద దేశానికి మద్దతు విషయంలో ప్రపంచదేశాలు..టర్కీని దూరం పెడితే సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంది.

# అమెరికాకు ఇజ్రాయిల్ వార్నింగ్

# భారత్, పాకిస్తాన్ మధ్యజోక్యం వద్దు

**న్యూఢిల్లీ :** మొన్నటిదాకా భారత్-పాక్ గొడవతో తమకేమీ సంబంధం లేదన్న అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, కాల్పుల విరమణ కాగానే, మాటమార్చారు. ఇదంతా తనవల్లే అంటున్నారు. ట్రంప్ వ్యాఖ్యలను భారత్ ఖండించినా, ఆయన వైఖరిలో మాత్రం మార్పు రాలేదు. క్రెడిట్ కోసం తెగ ఆరాటపడుతున్నారు. ఇటీవల సౌదీలోని రియాద్‌లో జరిగిన ఇన్వెస్ట్‌మెంట్ ఫోరమ్‌లోనూ ట్రంప్ ఇలాగే మాట్లాడారు. భారత్-పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ తర్వాత, ట్రంప్ ప్రతిచోటా దాని క్రెడిట్ తీసుకుంటున్నారు. తన సౌదీ పర్యటన సమయంలో తన ప్రసంగంలో తనను తాను ప్రశంసించుకున్నాడు. భారత్-పాకిస్తాన్ శాంతికి ఘనతను తీసుకున్నాడు. అంతే కాదు, కాశ్మీర్ సమస్యను పరిష్కరిస్తానని కూడా ట్రంప్ అన్నారు. ఆ తరువాత అతనికి భారత ప్రభుత్వం నుండి తగిన సమాధానం వచ్చింది. అయితే తాజాగా ట్రంప్ తీరుపై అమెరికాకు అత్యంత సన్నిహిత మిత్రుడు ఇజ్రాయెల్ తిరస్కరిస్తోంది.ట్రంప్ శాంతికర్తగా ఉండటానికి ఆసక్తిగా ఉన్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం, హౌతీలు-సిరియా, భారత్-పాకిస్తాన్‌లో శాంతి కోసం అనేక ఒప్పందాలు, చర్చలు జరుగుతున్నాయి. హమాస్- ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ తీసుకురావడానికి ఆయన హమాస్‌తో ప్రత్యక్ష చర్చలు కూడా ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే ట్రంప్ తీరుపై ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాకు స్పష్టమైన సందేశం ఇచ్చారు.కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించడానికి అమెరికా నిరంతర ప్రయత్నాల తర్వాత, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు గాజాలో ఇజ్రాయెల్ తన యుద్ధాన్ని ఆపడానికి "ఎటువంటి మార్గం" లేదని అన్నారు.




బందీలను విడుదల చేయడానికి ఒప్పందం కుదిరినప్పటికీ, హమాస్ అంతమయ్యే వరకు తన ప్రచారం కొనసాగుతుందని ఆయన అన్నారు.
ట్రంప్ మధ్యప్రాచ్యానికి వచ్చిన రోజున గాజాలోని రెండు ఆసుపత్రులపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. ఇందులో కనీసం ఎనిమిది మంది మరణించారు. డజన్ల కొద్దీ గాయపడ్డారునెతన్యాహు వ్యాఖ్యలు కాల్పుల విరమణ చర్చలను క్లిష్టతరం చేసే అవకాశం ఉంది. సోమవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు హమాస్ చేసిన సంజ్ఞ ద్వారా ఈ చర్చలు పునరుద్ధరించారు. హమాస్ అమెరికన్ బందీలను విడుదల చేసినప్పుడు మాత్రమే ముందడుగు పడనుంది. ట్రంప్ ప్రస్తుతం మధ్యప్రాచ్య పర్యటనలో ఉన్నారు. తన పేరుకు మరో కాల్పుల విరమణను క్రెడిట్ తీసుకోవాలని ఆశిస్తున్నారు.అదే సమయంలో, నెతన్యాహు వైఖరి ఆయనకు, ట్రంప్ కు మధ్య పెరుగుతున్న అంతరాన్ని సూచిస్తుంది. ఈ పరిణామాలను చూస్తుంటే, అమెరికా-ఇజ్రాయెల్‌కు ఈ విధంగా సహాయం చేస్తూనే ఉంటుందా లేదా దానిలో కోత విధిస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది.

# యూపీలో సెమీ కండక్టర్ యూనిట్‌కు ఆమోదం

**ఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఉత్తర ప్రదేశ్‌లో సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉన్న సెమీకండక్టర్ పరిశ్రమ ఇప్పుడు భారత్‌లోనూ రూపుదిద్దుకుంటోంది. ఇప్పటికే దేశంలో ఐదు సెమీకండక్టర్ యూనిట్లు నిర్మాణ దశలో ఉండగా ఆరో యూనిట్‌గా ఇది ఏర్పాటవుతోంది.

**రూ.3706 కోట్ల వ్యయంతో..**


హెచ్‌సీఎల్, ఫాక్స్‌కాన్ సంయుక్త భాగస్వామ్యంతో యూపీలోని జెవార్ ఎయిర్‌పోర్టు సమీపంలో ఈ కొత్త సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటు కానుంది.రూ.3706 కోట్ల వ్యయంతో దీన్ని ఏర్పాటు చేస్తున్నారు. 2027 నాటికి ఈ యూనిట్ నిర్మాణం పూర్తయి ఉత్పత్తిని మొదలుపెట్టనుంది.



ఇక్కడ మొబైల్ ఫోన్లు, లాప్‌టాప్‌లు, ఆటోమొబైల్స్, పర్సనల్ కంప్యూటర్స్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాల్లో వినియోగించే చిప్‌లను ఇక్కడ ఉత్పత్తి చేయనున్నారు. ప్రతి నెలా 3.6 కోట్ల యూనిట్లను తయారు చేసే సామర్థ్యంతో ఈ భారీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే గుజరాత్, అస్సాం రాష్ట్రాల్లో ఐదు సెమీకండక్టర్ యూనిట్లు నిర్మాణ దశలో ఉన్నాయి. ఇక కేంద్ర కేబినెట్ ప్రకటించిన నిర్ణయాల్లో బెంగళూరు, నోయిడా ప్రాంతాల?లో డిస్‌ప్లే చిప్స్ హబ్‌ల ఏర్పాటు ఉంది. అలాగే తిరుపతి ఐఐటీ విస్తరణకు కూడా కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.

# నౌకలో 21 మంది పాక్ సిబ్బంది.. ఆ పోర్టులో హైఅలర్ట్!

ఇంటర్నెట్ డెస్క్: భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో దేశవ్యాప్తంగా అన్ని ఓడరేవుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఒడిశాలోని పరదీప్ పోర్టుకు వచ్చిన ఓ షిప్ కలకలం రేపింది. అందులో 21 మంది పాకిస్థాన్ సిబ్బంది ఉన్నట్లు అధికారులు గుర్తించడమే అందుకు కారణం. దీంతో ఆ పోర్టులో భద్రతను పెంచారు. ఆ ప్రాంతంలో హైఅలర్ట్ ప్రకటించారు. బుధవారం ఉదయం దక్షిణ కొరియా నుంచి సింగపూర్ మీదుగా ఓ నౌక పరదీప్ పోర్టుకు చేరింది. 'ఎమ్‌టీ సైరెన్ %××%' పేరుతో ఉన్న ఈ షిప్‌లో మొత్తం 25 మంది సిబ్బంది ఉన్నారు. ఇది ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ కోసం ముడి చమురును తీసుకొచ్చింది. తనిఖీలు చేపట్టగా సిబ్బందిలో 21 మందిని పాకిస్థానీయులుగా గుర్తించారు. ఉద్రిక్తతలు తగ్గాలంటే భారత్-పాకిస్థాన్ కలిసి డిన్నర్ చేయాలి.. ట్రంప్ నోట మళ్లీ అదే పాట ఇమిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ నుంచి దీనిగురించి సమాచారం అందడంతో వెంటనే ఒడిశా మెరైన్ పోలీసులు, సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. పోర్టులో భద్రతను మరింత పెంచినట్లు మెరైన్ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బబితా దుహేరి తెలిపారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఓడరేవు ప్రాంతంలో హైఅలర్ట్ ప్రకటించి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ప్రస్తుతం ఈ నౌక పోర్టుకు 20 కి.మీ. దూరంలోని 'పీఎం బెర్త్' వద్ద లంగర్ వేసి ఉంది. ఇందులో 11,350 మెట్రిక్ టన్నుల ముడి చమురు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ముడి చమురు అన్‌లోడింగ్ పూర్తయ్యే వరకూ 25 మంది సిబ్బంది నౌకను వీడకుండా భద్రతా ఏర్పాట్లుచేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు.



## సింధూ జలాలపై పునఃసమీక్షించండి



**ఢిల్లీ:** సింధూ జలాల ఒప్పందం నిలిపివేత వల్ల జరిగే నష్టం ఏంటో పాకిస్థాన్‌కు తెలుసొచ్చింది. మొన్నటి వరకు ఈ అంశంలో తీవ్ర స్వరంతో మాట్లాడిన దాయాది ఇప్పుడు ఆత్మరక్షణలో పడినట్లు తెలుస్తోంది. కాల్పుల విరమణకు అంగీకరించిన భారత్.. సింధూ జలాల విషయంలో వెనక్కి 'తగ్గేదే లే' అని ప్రకటించడంతో ఇప్పుడు కాళ్ల బేరానికి వచ్చింది. నిర్ణయాన్ని పునః సమీక్షించుకోవాలంటూ కోరింది. ఈ మేరకు భారత ప్రభుత్వానికి లేఖ రాసింది. సింధూ జలాలు నిలిపివేస్తే పాక్‌లో తీవ్ర దుర్భిక్షం నెలకొంటుందంటూ భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు పాక్ జలవనరుల శాఖ లేఖ రాసినట్లు సమాచారం. ఈ విషయంలో చర్చించేందుకు పాక్ సిద్ధంగా ఉందని పేర్కొంది. ప్రోటోకాల్‌లో భాగంగా ఈ అంశాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపినట్లు తెలుస్తోంది. అయితే, రక్తం, నీరు రెండూ కలిసి ప్రవహించలేవంటూ ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని ప్రధాని మోదీ ఇప్పటికే స్పష్టంచేశారు. పాక్‌తో చర్చలంటూ జరిగితే ఉగ్రవాదం, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పైనే అని పేర్కొన్నారు.

**ఏమిటీ ఒప్పందం..?**

పహల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడి అనంతరం సింధూ జలాల ఒప్పందం నుంచి వైదొలుగుతున్నట్లు భారత్ ప్రకటించిన సంగతి తెలిసిందే. సింధూ, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి వరల్డ్ బ్యాంకు మధ్యవర్తిత్వంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఒప్పందం 1960లో కుదిరింది. ఈ ఒప్పందంపై అప్పటి భారత ప్రధాని నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ సంతకాలు చేశారు. ఈ డీల్ ప్రకారం సింధు ఉప నదుల్లో తూర్పున పారే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారత్ కు హక్కులు లభించాయి. సింధూ నదితోపాటు దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి. ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పేందుకు సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది.

## ఫడ్నవిస్‌ను కలిసిన రోహిత్

**ముంబై :** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మహారాష్ట్ర ముఖ్యమంత్రిని కలిశాడు. ఆ ఫొటోలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత రోహిత్ ఇలా మహారాష్ట్ర సీఎంను కలవడంపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కొంపదీసి హిట్‌మ్యాన్ బీజేపీలో చేరి పొలిటికల్ ఎంట్రీ ఇవ్వడం లేదు కదా అంటూ నెటిజన్లు పోస్టులు చేస్తున్నారు.ముంబైలోని ముఖ్యమంత్రి నివాసంలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌ను రోహిత్ శర్మ బుధవారం కలుసుకున్నాడు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, రోహిత్ శర్మ కాసేపు భేటీ అయ్యారు. దీనికి సంబంధించిన ఫొటోలను సీఎం ఫడ్నవీస్ నేరుగా సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దాంతో పాటు రోహిత్ శర్మ నూతన అధ్యాయంలో విజయం సాధించాలని కోరుకుంటున్నా అంటూ పేర్కొన్నారు"నా అధికారిక నివాసమైన వర్షలో రోహిత్ శర్మను కలుసుకోవడం, మాట్లాడటం చాలా సంతోషాన్ని ఇచ్చింది. టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ పలికిన సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపాను. తన నూతన అధ్యాయంలో సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నాను" అని సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.రిటైర్మెంట్ తర్వాత రోహిత్ శర్మ ఇలా మహారాష్ట్ర సీఎంను కలవడం పలు ఊహాగానాలకు దారి తీస్తోంది. కెరీర్‌కు గుడ్ బై చెప్పిన తర్వాత ఎంతోమంది క్రికెటర్లు రాజకీయాల్లో చేరారు. ప్రస్తుత టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా బీజేపీలో చేరి ఎంపీగా గెలిచాడు. ఆ బాటలోనే ఇప్పుడు రోహిత్ శర్మ వెళ్తున్నాడని అనుకుంటున్నారు. కానీ రోహిత్ శర్మ టీ20, టెస్టులకు మాత్రమే రిటైర్మెంట్ ఇవ్వగా.. వన్డే క్రికెట్‌లో ఇంకా కొనసాగుతున్నాడు.2013లో టెస్టు క్రికెట్‌లో అడుగుపెట్టిన రోహిత్ శర్మ 2025 వరకూ కొనసాగాడు. ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు కొద్ది రోజుల ముందే తన రిటైర్మెంట్‌ను ప్రకటించాడు. ఓవరాల్‌గా టీమిండియా తరఫున 67 టెస్టు మ్యాచ్‌లు ఆడిన హిట్ మ్యాన్ 4301 పరుగులు చేశాడు. 40.57 యావరేజ్‌తో 12 సెంచరీలు, 18 హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు.

## అణ్వస్త్ర బెదిరింపులకు వ్యతిరేకం



**ఇంటర్నెట్‌డెస్క్:** ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందుకు పాక్‌పై భారత్ ఇప్పటికే దౌత్య చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు దాయాదిపై ద్వైపాక్షికంగా ఒత్తిడి తెచ్చేందుకు భారత్ సిద్ధమైంది. ఈ క్రమంలోనే కేంద్రం పలు దేశాల రాయబారులు, విదేశాంగమంత్రులకు ప్రత్యేక బ్రీఫింగ్ ఇస్తోంది. ఇందులో భాగంగా కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఆపరేషన్ సిందూర్‌పై ఆస్ట్రియా విదేశాంగశాఖ మంత్రి బీట్ మెయిన్ల్-రైసింగర్‌తో ఫోన్‌లో చర్చలు జరిపారు. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడుల గురించి మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని భారత్ ఏమాత్రం సహించబోదని స్పష్టం చేశారు. ఉగ్రవాదానికి, అణ్వస్త్ర బెదిరింపులకు వ్యతిరేకమనే అంశాలపై ఇరువురు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు జైశంకర్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. రష్యా- ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధం గురించీ తాము చర్చలు జరిపినట్లు వెల్లడించారు. ఇందులో భాగంగానే మంగళవారం జైశంకర్ ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్‌తోనూ ఫోన్‌లో మాట్లాడారు. భారత్ ఉగ్రవాదాన్ని ఏ మాత్రం సహించదని వారికి తెలియజేశారు. ఇతర ప్రపంచ దేశాల ప్రతినిధులతో చర్చించారు. పాక్‌పై మిలిటరీ చర్యకు కారణాలు చెప్పి.. మద్దతు కొనసాగించాలని కోరారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం పాక్‌పై భారత్ చేపట్టిన చర్యల గురించి చైనా, అమెరికా, జపాన్, జర్మనీ, యూకే, రష్యా వంటి 70 దేశాల దౌత్యాధికారులకు భారత్ వివరించింది. ఉగ్రవాద నిర్మూలనలో భారత్ వేసిన ముందడుగు, అనంతరం చోటుచేసుకున్న పరిణామాల వివరాలను వారికి తెలియజేసింది.

## గూగుల్ క్రోమ్ యూజర్లకు కేంద్రం వార్నింగ్..

గూగుల్ క్రోమ్ బ్రౌజర్ వాడుతున్న విండోస్, మాక్ యూజర్లను కేంద్రం హెచ్చరించింది. గూగుల్ క్రోమ్‌లో పలు లోపాలు ఉన్నాయని.. వాటిని హ్యాకర్స్‌కు అవకాశంగా మారే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వంలో నడిచే కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ పేర్కొంది. విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్, మ్యాక్ యూజర్స్‌తో పాటు మ్యాక్ యూజర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. గూగుల్ క్రోమ్‌లోని లోపాలతో ఆయా కంప్యూటర్స్ హ్యాకర్ల బారినపడే ప్రమాదం ఉంటుందని చెప్పింది. సమాచారాన్ని తస్కరించే అవకాశాలుంటాయని పేర్కొంది. హ్యాకర్స్ నుంచి తప్పించుకునేందుకు యూజర్లు తప్పనిసరిగా క్రోమ్‌ని అప్‌డేట్ చేయాలని సూచించింది. క్రోమ్ సెక్యూరిటీ ప్యాచ్‌లు వస్తే.. వెంటనే అప్‌డేట్ చేయాలని చెప్పింది. ముఖ్యంగా.. 136.0.7103.48/49కి ముందు వెర్షన్ గూగుల్ క్రోమ్‌ని వాడుతున్నట్లయితే తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని చెప్పింది. విండోస్, మ్యాక్ ఓఎస్‌లోయూజర్లు తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని తెలిపింది. హెచ్‌టీఎంఎల్‌లో హీప్ బఫర్ ఓవర్‌ఫ్లో, అవుట్ ఆఫ్ బౌండ్స్ మెమరీ యాక్సెస్, DevToolsలో లోపాల కారణంగా హ్యాకర్లు వాటిని సద్వినియోగం చేసుకోవచ్చని పేర్కొంది. దాంతో సున్నితమైన డేటాను యాక్సెస్ చేయడంతో పాటు సిస్టమ్‌ని వారి నియంత్రణలోకు తీసుకునే అందుకు అవకాశం ఉందని హెచ్చరించింది. అలాగే, లినక్స్ ఓఎస్‌లో గూగుల్ క్రోమ్ 136.0.7103.59 వర్షెన్లకు ముందు వాడే వారంతా లేటెస్ట్ బ్రౌజర్‌కు మారాలని లేకపోతే.. అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. ఈ విషయంలో గూగుల్‌కు సమాచారం అందడంతో సెక్యూరిటీ ప్యాచ్‌లు విడుదల చేసిందని తెలిపింది.

# నేనెప్పుడూ నిత్య విద్యార్థినే!

-మొదటిపేజీ తరువాయి

సంవర్ధక శాఖ -టెక్ ఏఐ 2.0 కాన్‌క్లేవ్‌లో సీఎం పాల్గొన్నారు. లైవ్ స్టాక్ రంగాన్ని అభివద్ధి చేయడం ద్వారా పేదరికాన్ని తగ్గించాలనే లక్ష్యంతో జీఎఫ్ఎస్‌టీ(గ్లోబల్ ఫోరమ్ ఫర్ సస్టయినబుల్ ట్రాన్స్ ఫర్మేషన్) సంస్థ ఈ వర్క్ షాపు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని, ఇటువంటి సమావేశాలకు హాజరవుతూ కొత్త విషయాలను అందరూ నేర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ వత్తుల వారితో ముచ్చటించారు. వారి ఆదాయ, వ్యయాలపై చర్చించారు. సుమారు మూడు గంటలకు పైగా సీఎం సమావేశంలో పాల్గొన్నారు. భారతదేశం ప్రపంచంలోనే పాల ఉత్పత్తిలో అగ్రగామి కాగా మన రాష్ట్రం అందులో వేగంగా పురోగతి సాధిస్తుండటం శు భ పరిణామం. గుడ్ల ఉత్పత్తిలో మొదటి స్థానం, మాంసం ఉత్పత్తిలో 5వ స్థానం, పాల ఉత్పత్తిలో 7వ స్థానంలో మన రాష్ట్రం ఉంది. లైవ్ స్టాక్‌లో 2014%-%15లో ఎ ఈక్ల రూ.43,127 కోట్లు ఉండగా....2018%-%2019 నాటికి దానిని రూ.91,633 కోట్లకు పెంచాం. 2014%-%19 మధ్య ఇఅఎఖ21 శాతం ఉండగాం2019%-%24 మధ్య ఈ వద్ధి 11 శాతానికి తగ్గింది. 2024%-%25లో రూ.1.69 లక్షల కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. రాష్ట్ర ఎ ఈక్లో ఇది 11.23 శాతం. 2025%-%26 సంవత్సరానికి ఈ రంగంలో జీఎస్డీపీ వద్ధి లక్ష్యం రూ.1,95,460 కోట్లుగా పెట్టుకున్నాం. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయంలో నెంబర్ వన్ రాష్ట్రంగా ఉంది. కానీ సేవల రంగం కూడా మెరుగవ్వాలి. ఇండస్ట్రీలు కూడా పెరగాలి. తెలంగాణ ఆదాయంలో 67 శాతం సేవల రంగం నుండే వస్తోంది. అదే మన రాష్ట్రంలో 46 శాతం మాత్రమే ఉంది. రాష్ట్రంలో సేవల రంగంతో పాటు ఇండస్ట్రీని పెంచుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రజల ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. మంచి అరోగ్యం కోసం ప్రోటీన్ ఫుడ్ వైపు ప్రజలు మళు తున్నారు. మిల్లెట్స్ వంటి వాటిపై ఆసక్తి చూపతున్నారు. వీటితోపాటు పండ్లు, కూరగాయలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకోసమే మనం ఉద్యానవన పంటలను అధికంగా పండించాలి. ఉద్యావన పంటల సంరక్షణ కోసం మైక్రో ఇరిగేషన్ చాలా అవసరం. మైక్రో ఇరిగేషన్‌పై అప్పటి వాజ్ పేయి ప్రభుత్వానికి నేనొక నివేదిక ఇచ్చాను. ఆ నివేదికనే ఇప్పటికీ మైక్రో ఇరిగేషన్‌కు ఒక బైబిల్‌గా వాడుతున్నారు. మైక్రో ఇరిగేషన్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిరునామాగా ఉంది.

**నేను నిత్య విద్యార్థిని..**

నేనెప్పుడూ నిత్య విద్యార్థిగా నేర్చుకుంటూనే ఉంటాను. టెక్నాలజీలో చాలా మార్పులు వస్తున్నాయి. దాన్ని అందిపుచ్చు కున్నవారు మాత్రమే ముందుకు సాగగలరు. హైదరాబాద్‌లో ఐటీని అభివద్ధి చేసిన కారణంగా ప్రపంచంలోనే అత్యధిక తలసరి ఆదాయం పొందుతున్న వారు భారతీయులు కాగా అందులో 35 శాతం మంది తెలుగు వారు ఉన్నారు. ప్రస్తుతం నాలెడ్జ్, టెక్నాలజీ అందుబాటులో ఉన్నాయి. వీటిని ఉపయోగించుకొని ఎంట్రప్రెన్యూర్లను తయారు చేయాలి. అందుకోసం ఏర్పడిన సంస్థనే జీఎఫ్ఎస్టీ. ఈ సంస్థ ముందుకు సాగేందుకు కొంతమేరకు మేం సహాయపడతాం... దీన్ని జాతీయ స్థాయిలో గొప్ప సంస్థగా రూపు దిద్దవలసింది నిర్వాహకులే. నాంది ఫౌండేషన్ నా సహాయంతో రెడ్డి ల్యాబ్స్ అధినేత అప్పట్లో ప్రారంభించారు. ఆ తర్వాత దాని నిర్వహణ ఆనంద్ మహీంద్రా చేతికి వెళ్లింది. ఇప్పుడు నాంది ఫౌండేషన్ ఎంత సేవ చేస్తుందో మనం చూస్తూనే ఉన్నాం. అలాగే బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ ఒక ట్రస్టు గా ఆ రంగంలో సేవలందిస్తున్న సంస్థల్లో దేశంలోనే మేటైన ట్రస్టుగా ఉంది. అలాగే ఎన్. టి.ఆర్ మెమోరియల్ ట్రస్టును కూడా ఏర్పాటు చేసి సేవలందిస్తున్నాం అని సీఎం చంద్రబాబు అన్నారు.

# కోట్ల ఇంటి పేరు కనుమరుగునా

**కర్నూలు :** మాజీ ముఖ్యమంత్రి కుమారుడు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి రాజకీయాల్లో ఉన్నారా? లేదా? అని అనిపించేలా ఉంది. గతంలో ఏ పదవీ లేనప్పుడే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి యాక్టివ్ గా తిరిగే వారు. అంతేకాదు నిరంతరం ప్రజల్లో తిరుగుతూ ఇంటిపేరు తెరమరుగు కాకుండా సూర్యప్రకాశ్ రెడ్డి ప్రయత్నించేవారు. కానీ 2024 ఎన్నికల నాటి నుంచి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ఎందుకో మౌనంగా ఉండటంతో పాటు ఒక శాసనసభ నియోజకవర్గానికే పరిమితయ్యారు. ఒకప్పుడు కర్నూలు జిల్లాను శాసించిన కోట్ల కుటుంబం ఇప్పుడు కేవలం ఒక నియోజకవర్గానికే పరిమితమయింది. ఇక పార్టీలోనూ ఆయనకు పెద్దగా ప్రయారిటీ కనిపించకపోవడంతో తాను పార్టీ మారి తప్పు చేశానా? అన్న ఆలోచనలో పడిపోయారం టారు. కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి కుమారుడు. ఇప్పటికీ కోట్ల ఫ్యామిలీకి కర్నూలు జిల్లాలో మంచి పేరుంది. కర్నూలు పార్లమెంటు నియోజకవర్గం అంటే ఆయనకు ఎనలేని ప్రేమ. అక్కడి నుంచి గెలిచి కాంగ్రెస్ హయాంలో కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి కేంద్ర మంత్రి పదవి కూడా దక్కించుకోగలిగారు. మాజీ ముఖ్యమంత్రి కుమారుడిగానే కాకుండా తనకంటూ ఒక ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అయితే 2024 ఎన్నికలకు ముందు ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచి టీడీపీలో చేరిపోయారు. ఎన్నో ఆశలు పెట్టుకుని పార్టీలో చేరిన కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి తర్వాత జరుగుతున్న పరిణామాలు రాజకీయంగా నీరసం తెప్పించాయని చెప్పాలిడోన్ నియోజకవర్గం నుంచి కూటమి హవాలో గెలుపొందిన కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి తనకు మంత్రి పదవి దక్కుతుందని భావించినా అది జరగలేదు.దీంతో ఆయన సాధారణ ఎమ్మెల్యేగానే మిగిలిపోయారు. కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి చాలా రోజుల తర్వాత శాసనసభకు పోటీ చేశారు. నిజానికి ఆయన కర్నూలు పార్లమెంటుకు పోటీ



చేయాలని ఉన్నా చంద్రబాబు డోన్ టిక్కెట్ ఇవ్వడంతో తప్పని సరి పరిస్థితుల్లో ఆయన శాసనసభకు పోటీ చేయాల్సి వచ్చింది. ఆయన ఎన్నికల వేళ నేరుగా కూడా ప్రజలతో చెప్పారు. తాను కర్నూలు పార్లమెంటుకు పోటీ చేయాల్సి ఉందని, అయితే అనివార్య కారణాలతో పోటీ చేయలేకపోయానని కన్నీటి పర్యతంతమయ్యారు. నిజానికి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ఎప్పుడూ శాసనసభ వైపు చూడలేదు. ఢిల్లీ వైపు ఆయన చూపు ఉంటుంది. పార్లమెంటు సభ్యుడిగా ఉంటే ఆ గౌరవం వేరు అని ఆయన భావిస్తారు. కుటుంబానికి ఉన్న ప్రతిష్టతో పాటు గౌరవం కూడా నిలబడుతుందని ఆయన అనుకుంటారు.కర్నూలు జిల్లా నుంచి టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డిలు మంత్రులుగా ఎంపిక చే?సుకోవడంతో కోట్ల సాధారణ ఎమ్మెల్యేగానే మిగిలిపోయారు. కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి కి మంత్రి పదవి ఇస్తే కేఈ కుటుంబానికి కూడా ఇవ్వాల్సి ఉంటుంది. ఎందుకంటే రెండు కుటుంబాలకు రాజకీయ వైరం ఈ నాటిది కాదు. అందుకే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డిని చంద్రబాబు పక్కన పెట్టారన్న వాదనల్లో కూడా నిజముంది. పార్టీ కార్యక్రమాలకు కూడా ఆయన పెద్దగా హాజరు కావడం లేదు అని చెబుతున్నారు. డోన్ లో అప్పుడప్పుడు పర్యటిస్తూ తాను ఎమ్మెల్యే అనేకంటే మాజీ ఎంపీగానే ఆయన చెలామణి అవుతూ తిరుగుతున్నారని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. మొత్తం మీద కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి మాత్రం ఏం చేయలేని పరిస్థితుల్లో మౌనంగానే ఉంటూ ఈ నాలుగేళ్లు గడిస్తే చాలు అని అనుకుంటున్నారట.

# తెలంగాణ బాటలో ఆంధ్రా...


**విజయవాడ :** నాన్‌లోకల్ కోటా రిజర్వేషన్లపై తెలంగాణ బాటలో ఏపీ పయనిస్తోంది. ఇప్పటికే తెలంగాణలో 15శాతం నాన్ లోకల్ కోటాను తెలంగాణ స్థానికత కలిగిన వారికి పరిమితం చేయగా తాజాగా ఏపీలో కూడా అదే విధానాన్ని అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. స్థానికేతర కోటాకు కొత్త నిర్వచనాలపై స్పష్టత ఇచ్చింది.ఏపీలో 15శాతం నాన్ లోకల్ కోటా రిజర్వేషన్లను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తాజా నిర్ణయంతో ప్రొఫెషనల్ కోర్సులు, డిగ్రీ, ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్య కోర్సుల్లో ప్రస్తుతం అమలవుతున్న 15% నాన్ లోకల్, జనరల్ కోటా సీట్లను ఇకపై పూర్తిగా ఏపీ వారికే కేటాయిస్తారు.2025-26 విద్యా సంవత్సరంలో నాన్ లోకల్ కోటా 15% సీట్లు ఆంధ్రప్రదేశ్ స్థానికత కలిగిన విద్యార్థులకే దక్కుతాయి. నాన్ లోకల్ సీట్లలో తెలంగాణకు చెందిన వారికి కూడా అవకాశం ఉండేది. ప్రభుత్వ ఉత్తర్వులతో తెలంగాణ సహా ఇతర రాష్ట్రాల వారికి ఈ అవకాశం ఉండదు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఉన్నత విద్యలో ప్రొఫెషనల్ కోర్సుల్లో అడ్మిషన్లు, ఉమ్మడి ప్రవేశ పరీక్షల నిబంధనల్లో స్థానిక, స్థానికేతర నిర్వచనాలను స్పష్టం చేస్తూ ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ జీవో-20, 21, 22లను జారీ చేశారు. తెలంగాణలో స్థానికతపై ఆ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ స్థానికులకే వర్తింప చేయాలని స్పష్టం చేసింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో కన్వీనర్ కోటా సీట్లు 10%లో 85% సీట్లను స్థానికులకు కేటాయిస్తారు.

**రెండు రీజియన్ల పరిధిలో ప్రవేశాలు..**

ఏపీలో స్థానికత రెండు రీజి యన్లుగా అమలు చేస్తారు. ఆంధ్ర యూనివర్శిటీ, శ్రీవేంకటేశ్వర వర్సిటీ రీజియన్లుగా స్థానికతను నిర్ణయి స్తారు. విభజన తర్వాత 10 ఏళ్లుగా ఏపీలో ఆంధ్ర, శ్రీవేంకటేశ్వర, ఉస్మానియా రీజియన్లుగా సీట్ల భర్తీ చేసేవారు. తాజాగా ఉస్మానియా రీజియన్ ఏపీలో తొలగించారు. ఇకపై ఆంధ్ర, శ్రీవేంకటేశ్వర రీజియన్ల వారీగా సీట్లను భర్తీ చేస్తారు.

**ఆంధ్ర రీజియన్‌లో ఈ జిల్లాలు..**

ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాపట్నం,



తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలు ఏయూ పరిధిలో ఉంటాయి. ఈ జిల్లాల్లో చదివే విద్యార్థులను ఏయూ రీజియన్ స్థానికులుగా పరిగణిస్తారు.

**శ్రీ వేంకటేశ్వర పరిధిలో జిల్లాలు...**

ఉమ్మడి అనంతపురం, కర్నూలు, చిత్తూరు, కడప, నెల్లూరు జిల్లాలు ఎస్వీయూ పరిధిలో ఉంటాయి. ఈ జిల్లాల వారిని ఎస్వీ లోకల్‌గా పరిగణిస్తారు.స్థానికేతర, జనరల్ కోటా 15% సీట్ల కేటాయింపునకు కొన్ని నిబంధనలు విధించారు. ఆంధ్ర వర్సిటీ రీజియన్ అభ్యర్థులు.. శ్రీవేంకటే శ్వర రీజియన్‌లో 15% సీట్లకు పోటీ పడొచ్చు. శ్రీవేంకటేశ్వర రీజియన్ విద్యార్థులు.. ఆంధ్రా ప్రాంతంలో 15% స్థానికేతర సీట్లకు అర్హులవుతారు.

ఉద్యోగ ఉపాధి కారణాల రీత్యా తల్లిదండ్రులు ఇతర రాష్ట్రాల్లో ఉంటున్నా.. ఇద్దరిలో ఎవరైనా ఒకరు గతంలో పదేళ్ల పాటు ఏపీలో నివసించిన వారై ఉంటే వారి పిల్లలు ఈ కోటాలో పోటీ పడొచ్చు.

అభ్యర్థి ఏపీలో కనీసం 10 ఏళ్లు నివసించి ఉండాలి. రాష్ట్రం బయట చదువుకున్న కాలాన్ని మినహాయించిన తర్వాత పదేళు ఏపీలో నివాసం ఉండాలి.

అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులకు గతంలో మాదిరిగానే రీజియన్ల వారీగా ఆరు నుంచి ఇంటర్మీడి యట్ చదువును ప్రామాణికంగా తీసుకుంటారు. బీటెక్, బీఫార్మసీ, బీఎస్సీ తదితర కోర్సులకు మొదట తొమ్మిదో తరగతి నుంచి ఇంట ర్మీడియట్ వరకు వరసగా నాలుగేళ్ల చదువును పరిగణలోకి తీసుకుంటారు.9 నుంచి ఇంటర్మీడియట్ వరకు వరసగా నాలుగేళ్లు ఆయా రీజియన్లలో చదవకపోయినా.. ఏడేళ్లలో నాలుగేళ్లు చదివి ఉండాలి. ఏడేళ్ల కాలంలో ఎక్కువ కాలం చదివిన ప్రాంతాన్ని వారి స్థానికతకు ప్రామాణికంగా తీసుకుంటారు.

స్థానిక ప్రాంతంలో ఏ విద్యా సంస్థల్లోనూ నాలుగేళ్లు చదవకపోయినా.. అభ్యర్థి హాజరయ్యే అర్హత పరీక్షకు ముందు నాలుగేళ్లు ఏ ప్రాంతంలో నివాసం ఉంటే దాన్ని స్థానికతగా పరిగణిస్తారు.

రెండు లేదా అంత కంటే ఎక్కువ ప్రాంతాల్లో చదివిన కాలం సమానంగా ఉంటే చివరిగా చదివిన ప్రాంతాన్ని స్థానికతగా తీసుకుంటారు.

రాష్ట్రంలో ఏడేళ్లు ఏ విద్యాసంస్థల్లో చదవకపోయినా.. అర్హత పరీక్ష రాయక ముందు నుంచి ఏడేళ్ల పాటు ఏపీలో నివసించి ఉంటే స్థానిక అభ్యర్థులుగా లెక్కిస్తారు. ఏపీలో ఉన్న ఏడేళ్లలో ఎక్కడ ఎక్కువ కాలం నివసించి ఉంటారో అక్కడ స్థానికులుగా పరిగణనలోకి వస్తారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు, విశ్వవిద్యాల యాలు, ఇతర అనుబంధ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యో గుల పిల్లలు ఏ రాష్ట్రానికి చెందిన వారైనా నాన్ లోకల్ సీట్లకు పోటీ పడొచ్చు.

రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగుల జీవిత భాగస్వాములు కూడా నాన్‌లోకల్ కోటాకు అర్హులు అవుతారు. ఇతర రాష్ట్రాల వారు ఇక్కడ పనిచేస్తుంటే వారి భాగస్వామి భార్య లేదా భర్త స్థానికేతర కోటాకు దరఖాస్తు చేసుకోవచ్చు.

## పండుగ వాతావరణంలో తెదేపా మహానాడు..

-మొదటిపేజీ తరువాయి

రవాణాకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి” అని నేతలకు దిశానిర్దేశం చేశారు.

**మే 29న బహిరంగ సభ**

మూడు రోజుల పాటు జరిగే ఈ మహానాడులో.. మొదటి రోజు తెదేపా విధి విధానాలు, సిద్ధాంతాలు, కార్యాచరణపై చర్చించనున్నారు. రెండో రోజు రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన తీర్మానాలు చేయనున్నారు. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. పార్లమెంట్ మహానాడు, నియోజకవర్గ మహానాడు నిర్వహణపైనా ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, సవిత, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామితో పాటు సీనియర్ నేతలు బీద రవిచంద్ర యాదవ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దామచర్ల సత్య, రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, వీరంకి వెంకట గురుమూర్తి, మంతెన రామరాజు, సి.భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, ఆర్.మాధవి రెడ్డి, జీవీ ఆంజనేయులు, మంతెన సత్యనారాయణ రాజు, చింతకాయల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల్లో మునిగి 8 మంది మృతి

-మొదటిపేజీ తరువాయి

చెరువు వద్ద ఆగారు. ఈ క్రమంలో ప్రమాద వశాత్తూ చెరువులో పడి ముగ్గురు మృతి చెందారు. మృతులు పెదవేగి మండలం వేగివాడ గ్రామానికి చెందిన అజయ్ (28), అభిలాష్ (16), సాగర్ (16)గా గుర్తించారు.

## ‘ప్రభుత్వం ఆదుకోకపోతే రైతులు ఎలా బతకాలి? ’




**తాడేపల్లి :** రైతులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాలికొదిలేశారని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. కౌలుదారు రైతులనైతే చంద్రబాబు అస్సలు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఈరోజు(బుధవారం) తాడేపల్లిలోని వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన కారుమూరి.. జగన్ హయాంలో కౌలు రైతులకు పెద్ద పీట వేస్తే, చంద్రబాబు ప్రభుత్వం మాత్రం వారిని పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ‘జగన్ హయాంలో కౌలు రైతులకు పెద్ద పీట వేశారు. పంట నష్టం వచ్చినా అందుకున్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించారు. చంద్రబాబు వచ్చాక కౌలుదారీ కార్డులు తొలగించారు. ఖరీఫ్ సీజన్ కి మరో 15 రోజులే సమయం ఉంది. ఈలోపు కౌలుదారులకు కూడా న్యాయం చేయాలి. 80% మంది ఉన్న కౌలు రైతుల మేలు గురించి పట్టించుకోకపోవడం దారుణం. జగన హయాంలో తడిసిన ధాన్యం కూడా చివరి గింజ వరకు కొనుగోలు చేశారు. కౌలు రైతుకు కూడా కార్డులు ఇస్తే ఎక్కడ ప్రభుత్వ మేలు చేయాల్సి వస్తుందోనని చంద్రబాబు ఇవ్వటం లేదు. 32 లక్షల మంది కౌలు రైతులు చంద్రబాబు వలన ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఆదుకోకపోతే రైతులు ఎలా బతకాలి?, వ్యవసాయ శాఖ మంత్రి ఏం చేస్తున్నారో అర్థం కావటం లేదు. వ్యవసాయం దండగ అనే ఆలోచనలోనే ఇంకా చంద్రబాబు ఉన్నారు. అమరావతి మీద చూపే ప్రేమ రైతుల మీద కూడా చూపించండి. పొగాకుకు ధరల్లేక రైతులు కన్నీళ్ళు పెడుతుంటే చంద్రబాబు ఎందుకు పట్టించుకోవడం లేదు?, పొగాకు రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి వచ్చారు. జగన్ హయాంలో రూ.18 వేలు ఉన్న ధర ఇప్పుడు రూ.10వేలు కూడా లేదు రైతులను వదిలేసి అమరావతి, భ్రమరావతి అంటూ చంద్రబాబు తిరుగుతున్నారు. పొగాకు రైతులకు వైఎస్సార్ సీపీ అండగా ఉంటుంది. వారి తరపున పోరాటం చేస్తాం. పవన్ కళ్యాణ్ పొగాకు రైతులను ఆదుకునేందుకు కేంద్రంతో మాట్లాడాలి. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్.. అందరూ స్పెషల్ ఫ్లైట్లలో తిరుగుతున్నారు. ప్రభుత్వ సొమ్మును ఇష్టానుసారం వాడుకుంటున్నారు’ అని మండిపడ్డారు.

## ఎయిమ్స్‌లో రోబోటిక్ సర్జరీలు



-మొదటిపేజీ తరువాయి


తెలుసా. అవును నగరంలో విమ్స్ ఆస్పత్రిలో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. విమ్స్‌లోని ఎముకల విభాగానికి ఎక్కువ మంది వస్తుండగా.. మోకాళ్ల నొప్పులకు అత్యాధునిక ప్లాస్మా చికిత్స ఉచితంగా అందుబాటులో ఉంది. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వేలల్లో ఖర్చయ్యే ఈ చికిత్సను విమ్స్‌లో ఉచితంగా అందిస్తున్నారు. దీని ద్వారా చాలా మంది నొప్పుల నుంచి ఉపశమనం పొందుతున్నారు. విమ్స్ ఆసుపత్రి ఇప్పుడు కేజీహెచ్‌కి మరో ఆసుపత్రిలా ఉపయోగపడుతుంది. కేజీహెచ్ దూరంగా ఉన్నవాళ్లు, శివారు ప్రాంతాల వాళ్లు ఇక్కడికి వస్తున్నారు. ప్రతిరోజు 500 నుంచి 700 మంది ఓపీకి వస్తుంటారు. అందులో 180 నుంచి 225 మంది వరకు ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకుంటారు. అన్ని విభాగాలకన్నా ఎముకల సమస్యలతో వచ్చేవాళ్లే ఎక్కువ.విమ్స్‌లో మోకాళ్ల నొప్పులకు సరికొత్త ప్లాస్మా ట్రీట్‌మెంట్ ఉంది. బయట ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ ట్రీట్‌మెంట్ చేయించుకుంటే చాలా డబ్బులు అవుతాయి. కానీ విమ్స్‌లో మాత్రం ఉచితంగా చేస్తున్నారు. దీని ద్వారా ఏటా వేల మంది నొప్పులు తగ్గిపోతున్నాయి. 50 ఏళ్లు దాటకుండానే చాలామంది మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నారని.. కొంతమందికి మోకాళ్ల చిప్పలు అరిగిపోయి నడవలేని పరిస్థితి వస్తుంది. దీనికి ప్లాస్మా థెరపీ అనే కొత్త వైద్యం అందుబాటులో ఉంది.బయట ఆసుపత్రుల్లో ఈ ట్రీట్మెంట్ ఖరీదైనది కావడంతో పేదలు, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి వారికి విమ్స్‌లో ఉచితంగా ప్లాస్మా చికిత్స అందిస్తున్నాము అన్నారు. ఈ ట్రీట్‌మెంట్‌లో మోకాళ్లలోని రక్తాన్ని తీసి, దాని బదులు ప్లాస్మాను ఎక్కిస్తారు. ఇలా రెండు మూడు సార్లు చేస్తే రోగులు నార్మల్‌గా నడవగలుగుతారు. ఈ విభాగంలో 5 మంది డాక్టర్లు, 10 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. తీవ్రమైన మోకాళ్ల నొప్పులతో బాధపడేవాళ్లకు పీఆర్‌పీ విధానంలో ట్రీట్‌మెంట్ చేస్తున్నారు అక్కడి డాక్టర్లు. దీనివల్ల రోగులు నొప్పి లేకుండా నడవగలుగుతారని.. ఈ తరహా చికిత్స రాష్ట్రంలో మరే ఇతర ప్రభుత్వాసుపత్రిలో లేదని.. ఆ ఘనత విమ్స్‌కే దక్కుతుందంటున్నారు. ఎముకల విభాగం ఓపీకి ఎక్కువ మంది వస్తుండగా.. ఫిజియోథెరపీతోనే చాలామందికి నొప్పులు తగ్గుతున్నాయట.. అవసరమైన వాళ్లకు ఆపరేషన్లు కూడా చేస్తున్నారు డాక్టర్లు. విమ్స్‌లో ఏడాదిలో మోకాళ్ల చిప్పల మార్పిడి - 38, తుంటి ఎముక - 22, ప్లేట్లెట్ రిచ్ ప్లాస్మా థెరపి(పీఆర్‌పీ) (మోకాళ్ల నొప్పులు ఉన్న వారికి) - 1800, ఫిజియో థెరపి - 18,000 పూర్తిచేశామంటున్నారు. విశాఖవాసులు ఈ చక్కటి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరుతున్నారు విమ్స్ డాక్టర్లు.

## సంపాదకీయం

# ఫ్రీ ట్రేడ్ భారత్‌కు నష్టదాయకం

అమెరికా ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కోరుతున్నది, మోడీ ప్రభుత్వం అందుకు సిద్ధపడింది. అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి వాన్స్ ఇప్పటికే చర్చలు జరిపి వెళ్లారు. అమెరికా వాణిజ్య కార్యదర్శి హెూవార్డ్ ద్వైపాక్షిక ఒప్పందంలో వ్యవసాయాన్ని మినహాయించేందుకు వీలు లేదని స్పష్టం చేశారు. ఫ్రీ ట్రేడ్ ఒప్పందం జరిగితే, అమెరికా వ్యవసాయ ఉత్పత్తులన్నీ సుంకాలు లేకుండా దిగుమతి చేసుకోవలసి ఉంటుంది. పాలు, పాల పొడి, సోయా బీన్స్, కాఫీ, మొక్కజొన్న, గోధుమలు, బియ్యం, పప్పులు, నూనె గింజలు, పత్తి, ఎథనాల్ దిగుమతులలో ఉంటాయి. జన్యు మార్పిడి విత్తనాలు, పండ్లు, కూరగాయలు, ప్రాసెసింగ్ చేసిన ఆహార పదార్థాలు దిగుమతులు అవుతాయి. ఎరువులు, డీజిల్‌పై ఇస్తున్న సబ్సిడీలు తగ్గించాలని కూడా అమెరికా కోరుతున్నది. అమెరికాలో బ్లూ బాక్స్, అంబర్ బాక్స్, గ్రీన్ బాక్స్‌ల పేరుతో రైతులకు వ్యవసాయ పెట్టుబడులలో 50 శాతం వరకు సబ్సిడీలు ఇస్తారు. మన ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు అన్నీ కలిపి 3 శాతం మించి లేవు. అందువల్ల మన పంటల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువ. ఎరువులు, డీజిల్‌పై సబ్సిడీలు తగ్గిస్తే మన పంటల ఉత్పత్తి ఖర్చులు మరింత పెరుగుతాయి. 50 శాతం సబ్సిడీలు పొందుతున్న అమెరికా రైతులతో హీనమైన సబ్సిడీలు పొందుతూ పంటలు పండిస్తున్న మన రైతులు పోటీ పడాల్సి వస్తుంది. అది సాధ్యం అయ్యేది కాదు, ఈ పోటీలో మన పంటలు ధరలు పడిపోయి మన రైతులు దివాళా తీయడం తప్ప వేరే మార్గం ఉండదు. విదేశీ, స్వదేశీ కంపెనీలు, ఎగుమతి, దిగుమతి వ్యాపారులు కుమ్మక్కై ధరలు తెగ కోసి లాభాలు గడించడానికి ఉపయోగపడుతుంది. మన ప్రజా పంపిణీ వ్యవస్థను ఎత్తివేయాలన్నది అమెరికా విధిస్తున్న మరొక షరతు. ప్రజా పంపిణీ వ్యవస్థ అవసరాల నిమిత్తం ప్రభుత్వం కొనుగోలు చేసి నిల్వ ఉంచుతుంది. ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా కొనుగోలు ఉండడానికి, కొంతవరకు వ్యాపారులు మార్కెట్ రేట్లు తెగ్గోయడానికి వీలు లేకుండా ఉంది. ప్రభుత్వ సంస్థలు కొనుగోలు బాధ్యత నుండి తప్పుకుంటే వ్యాపారుల ఇష్టారాజ్యం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధి రద్దు చేసింది. ప్రభుత్వ సంస్థలు కొనుగోళ్ళు చేయడం లేదు. ఫలితంగా ఈ ఏడాది రైతులు పండిస్తున్న మన పంటల ధరలన్నీ పడిపోయాయి. మిర్చి, పొగాకు, ధాన్యం, మినుములు, పత్తి, జీడి పిక్కలు, కోకో గింజల ధరలు గత ఏడాదికన్నా సగానికి సగం తగ్గించుకోవడం, లేదా అసలు కొనకపోవడం చూస్తున్నాము. అగ్రిమెంట్ రాకముందే ఇలా ఉంటే అగ్రిమెంట్ వస్తే ఎలా ఉంటుందో ఊహించాలంటేనే పరిస్థితి భయానకంగా ఉంది. అమెరికా కంపెనీలపై వ్యాజ్యాలు వేసే విధానం రద్దు చేయాలన్నది అగ్రిమెంట్‌లో అమెరికా కోరుతున్న మరొక షరతు. ఇప్పటికే బహుళజాతి కంపెనీలకు లొంగిన భారత ప్రభుత్వం విత్తన చట్టాన్ని పక్కన పెట్టింది. ప్రత్తి పంటకు మాత్రమే ఉన్నది. నాసిరకం విత్తనాల వల్ల రైతులు నష్టపోతే కోర్టుకు వెళ్లే అవకాశం ఉంది. ఈ అవకాశం ఉండగానే కంపెనీలు కోర్టు తీర్పులకు సైతం లెక్కచేయకుండా రైతులను ముప్పతిప్పలు పెడుతున్నాయి. కోర్టుకు వెళ్లే అవకాశం లేకుండా చేస్తే కంపెనీల ఇష్టారాజ్యం అవుతుంది. నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారకాలు రైతులను తీవ్రంగా నష్టపరుస్తాయి. కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన పత్రం విడుదల చేసింది. పత్రం విడుదల చేసిన 15 రోజుల లోపల అభ్యంతరాలు ఉంటే తెలియజేయమని చెప్పింది. ఈ పత్రాన్ని పరిశీలిస్తే రెండు అంశాలు స్పష్టం అవుతున్నాయి. 2020లో అప్రజాస్వామికంగా తెచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాల స్థానంలో కార్పొరేట్ల దోపిడీకి అనుకూలమైన విధానాలను దొడ్డి దారిన అమలుకు పూనుకోవడం. విదేశీ, స్వదేశీ కార్పొరేట్ కంపెనీలు మన వ్యవసాయ మార్కెట్లలో స్వేచ్ఛగా ప్రవేశించి అయిన కాడికి మన రైతాంగాన్ని దోపిడీ చేయడం. ఇప్పుడున్న మార్కెట్ చట్టానికి 12 సవరణలు చేసింది. సవరణలు అన్నీ విదేశీ, స్వదేశీ, కార్పొరేట్ శక్తులు, ఎగుమతి దిగుమతి వ్యాపారులు మన వ్యవసాయ మార్కెట్లలో స్వేచ్ఛగా జొరబడి మన రైతులను దోపిడీ చేయడానికి వీలు కల్పించేవే. ఎగుమతి దిగుమతి దారులు, ప్రాసెసింగ్ కంపెనీలు మనకున్న సంస్థగత మార్కెట్ యార్డులు, ఎఫ్‌సిఐ, సిడబ్ల్యూసి, వేర్‌హౌసింగ్ గోడౌన్లను స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి వీలు కల్పించేవే. ఇప్పటికే 2 లక్షల టన్నులు నిల్వ సామర్థ్యం కలిగిన గోడౌన్లు అదానికి అప్పగించారు. ఈ విధానం ప్రకారం పంటలకు మద్దతు ధరల విధానం ఉండదు. రైతులు తమ పంటలను కంపెనీల, వ్యాపార వర్గాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి అమ్ముకోవాల్సి రావడం తప్ప గత్యంతరం ఉండదు. ప్రభుత్వ ఏజెన్సీలేవీ మార్కెట్లో కొనుగోలు చేయవు. ఈ విధానాలు రద్దు చేసిన చట్టాల కన్నా మరింత ప్రమాదకరమైనవి. సరళీకరణ విధానాల పుణ్యమా అని వ్యవసాయ రంగం సంక్షోభానికి గురైంది. రైతు పండించిన పంటలకు మద్దతు ధరలు లేకుండా పోయాయి. ఫలితంగా రైతాంగం రుణగ్రస్తులయ్యారు. మద్దతు ధరల కన్నా తక్కువకు అమ్మడం, కొనడం వలన రైతాంగం ఏటా రూ.2 లక్షల కోట్లు కోల్పోతున్నారని అంచనా. దేశంలో రైతు సంఘాలు చేసిన పోరాట ఫలితంగా డాఎం స్వామినాథన్ కమిషన్ ఏర్పడింది. స్వామినాథన్ కమిషన్ వ్యవసాయ సంక్షోభం పరిష్కారానికి అనేక విలువైన సూచనలు చేసింది. ఆ సూచనలలో అత్యంత కీలకమైనది రైతు పండించిన పంటలకు మద్దతు ధరలు కల్పించడం. స్వామినాథన్ సమగ్ర ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి పంటల ధరలు నిర్ణయించాలని, ఆ ధరల అమలుకు పటిష్టమైన చట్టం చేయాలని సూచించారు. దానిని సి2 ప్లస్ 50 శాతం ఫార్ములాగా పేర్కొన్నారు. దేశంలోని రైతు సంఘాలు సి2 ప్లస్ 50 శాతం ఫార్ములా అమలు కోసం, రైతు రుణ విముక్తి కోసం పోరాటం సాగించిన క్రమంలో బిజెపి ఎన్నికలలో అమలుకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చాక మోసగించింది. రైతులు కోరుతున్న చట్టాలకు మారుగా కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు మూడు నల్ల చట్టాలను తెచ్చింది. 13 మాసాల రైతాంగ పోరాట ఫలితంగా అవి రద్దయ్యాయి. ఆ సందర్భంగా రైతు సంఘాలకు రాత పూర్వకంగా ఇచ్చిన హామీని తుంగలో తొక్కి కార్పొరేట్ అనుకూలమైన విధానాలతో వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం రూపొందించింది. బిజెపి ప్రభుత్వం భారత రైతాంగానికి ద్రోహం చేసింది. వ్యవసాయ రంగాన్ని విదేశీ, స్వదేశీ, కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన పత్రం. దానితో పాటు మొత్తం మన వ్యవసాయ రంగాన్ని అదాని, అంబానీలకు, సింజెంటా, పైనీర్, కార్గిల్, బేయర్, డూపాంట్ తదితర కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి సిద్ధం అవుతుంది. 'ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్, వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం' అమలైతే మన వ్యవసాయ రంగాన్ని బహుళజాతి కంపెనీల కబంధ హస్తాలకు అప్పగించడమే. నల్లచట్టాలను విధానం రద్దు చేయడం కోసం గతంలో 13 నెలలు పోరాడి ఎలా రద్దు చేయించుకున్నామో సి2 ప్లస్ 50 ధరల కోసం, రుణ విమోచన చట్టం కోసం అంతకన్నా మిన్నగా పోరాడాల్సిన అవసరం ఉంది. అందుకుగాను రైతాంగం, కౌలురైతులు, వ్యవసాయ కార్మికులు సన్నాహం కావాల్సి ఉంది.

# అమర వీరుడు సుఖ్‌దేవ్



భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ముగ్గురు అమర వీరుల త్యాగం మరువ లేనిది. పంజాబ్ కేసరి బిరుదాంకితులైన, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు లాలా లజపత్ రాయ్ సైమన్ కమీషన్ కు వ్యతిరేకంగా లాహెూర్ లో జరిగిన నిరసన ఊరేగింపులలో ఇంగ్లీషు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్ చేతిలో ఘోరంగా లాఠీ దెబ్బలు తిని, 1928 నవంబరు 17న మరణించారు. ఈ క్రమంలో లజపత్ రాయ్ హత్యకు ప్రతీకారంగా, స్కాట్ ను హతమార్చే వ్యూహం అమలులో పొరపాటున స్కాట్ అనుకుని జె.పి.సాండర్స్ ను హత మార్చినందుకు గాను ముగ్గురికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్, రాజ్‌గురుతో పాటు సుఖ్ దేవ్ థాపర్ ను 1931 మార్చి 23న లాహెూరు సెంట్రల్ జైలులో సాయంకాలం ఉరి తీశారు. అలా ఆ ముగ్గురు త్యాగ మూర్తులు అమరులైనారు. సుఖ్ దేవ్ థాపర్ (15 మే 1907 – మార్చి 23, 1931) భారత స్వాతంత్ర్య సమర, ఉద్యమ కారుడు. ఆయన భగత్ సింగ్, రాజ్‌గురుల సహచరుడు. సుఖ్ దేవ్ హిందూస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అనే సంస్థలో ముఖ్యమైన నాయకుడు. లాహెూర్ నేషనల్ కాలేజీలో భారత పురాతన ఔన్నత్యాన్ని అధ్యయనం చేయడానికి, ప్రపంచ విప్లవ పరిణామాలు పరిశీలించడానికి ఒక అధ్యయన కేంద్రాన్ని (స్టడీ సర్కిల్) ప్రాంభించాడంటారు. తన సహచరులైన భగత్ సింగ్ , కామ్రేడ్ రామచంద్ర, భగవతీ చరణ్ వోహ్రా లతో కలిసి లాహెూరులో "నవ జవాన్ భారత సభ" ప్రారంభించాడు. దేశ స్వాంతంత్ర్యానికి యువతను ఉత్తేజితులను చేయడం, ప్రజలలో హేతు వాదాన్ని పెంపొందించడం, మత వైషమ్యాలను నిరోధించడం, అంటరాని తనాన్ని అరికట్టడం ఆ సంస్థ ఆశయాలు. పండిట్ రామప్రసాద్ బిస్మిల్, చంద్రశేఖర ఆజాద్‌ల ప్రభావం సుఖదేవ్‌పై బలంగా ఉండేది. ఖైదీల పట్ల చూపుతున్న అమానుష విధానాలకు వ్యతిరేకంగా 1929లో జరిగిన నిరాహార దీక్షలో సుఖదేవ్ పాల్గొన్నాడు. 1927లో భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్ లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాలా లజపత్ రాయ్ కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపించారు. ఇది ప్రభుత్వానికి కంటగింపుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహెూర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనంగా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమిస్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీతో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చనిపోయాడు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవ కారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్ లతో భగత్ సింగ్ చేతులు కలిపాడు. డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొరపాటుగా స్కాట్ అనుకుని, జైగోపాల్ ఆయనను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు. ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చినందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను ప్రచురించారు. ఝొతీతీఖత్ శీట జుఞవఎబ్అశీఅ ూఅ ూవత్వఅఎవ ూట ణమఖ్త్ర అనే విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి. జైలు సూపరింటెండెంట్ సంతకం చేసిన పేపర్‌ను టైమ్స్ ఫ్యాక్ట్ చెక్ గుర్తించి బహిర్గతం చేసి, లాహెూర్ లోని పంజాబ్ శాఖలో ఈ పత్రాలను ఇటీవల ప్రదర్శనకు ఉంచారు. 1930 అక్టోబర్ 7 న న్యాయ స్థానము తీర్పును వెలువరించింది. తీర్పు 281 పేజీల్లో ఇవ్వబడింది. విచారణ ఎదుర్కొన్న వారందరికీ వివిధ శిక్షలు ఇవ్వబడ్డాయి. ఉరిశిక్ష: 1.భగత్ సింగ్ 2. సుఖ్ దేవ్ 3. రాజగురులకుబీ అలాగే ఆజన్మాంతర జీవిత ఖైదు: 1.కిశోరీ లాల్ 2. మహావీర్ సింహ్ (అండమాన్లో 9 రోజులు నిరాహార దీక్ష చేసి అమరుడయ్యాడు. 3. విజయ్ కుమార్ సింహ్ 4. శివవర్మ 5. గయా ప్రసాద్ 6. జయ దేవ్ కపూర్ 7. కమల్ నాథ్ తివారి లకుబీ అలాగే జీవిత ఖైదు: 1.కుందాన్లాల్ ( 7 సంవత్సరాలు) 2. ప్రేమదత్ ( 5 సంవత్సరాలు)లకుబీ అలాగే అజయ్ ఘోష్, సురేంద్రనాథ్ పాండియ ఇంకా జితేంద్రనాథ్ సన్యాల్ లను విడిచి పెట్టారు. విచారణలో ఉన్న వారందరూ కోర్టులను బహిష్కరించడం వలన తీర్పును లాహెూర్ లోని సెంట్రల్ జైలులో వినిపించారు. తమను యుద్ధ ఖైదీలుగా గుర్తించడం ద్వారా ఉరి తీయ కుండా కాల్పుల బృందం చేత హత మార్చాలని జైలులో ఉన్నప్పుడు భగత్ సింగ్ , మరో ఇద్దరు వైస్రాయికి లేఖ రాశారు. క్షమాభిక్ష ముసాయిదా లేఖపై సంతకం కోసం భగత్ సింగ్ మిత్రుడు ప్రన్నత్ మెహతా ఆయనను ఉరి తీయడానికి నాలుగు రోజుల ముందు మార్చి 20న జైలులో కలిశాడు. అయితే సంతకం చేయడానికి సింగ్ నిరాకరించాడు. మార్చి 23న ఉరి తీసినట్లు జైలు అధికారులు మరణ ధ్రువీకరణ పత్రాన్ని విడుదల చేశారు. అప్పటి సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ వి.ఎన్. స్మిత్ ప్రకారం, భగత్ సింగ్‌ను ముందుగానే ఉరితీశారు. సాధారణంగా ఉదయం 8 గంటలకు ఉరి తీసేవారు. అయితే ఏమి జరిగిందో ప్రజలు తెలుసుకునే లోగానే ఆయన్ను ఉరితీయాలని నిర్ణయించుకుని…సుమారు రాత్రి 7 గంటల ప్రాంతంలో ఉరి తీశారు. తాపర్ సుఖ్ దేవ్, శివరామ్ రాజ్‌గురు లను లాహెూర్ సెంట్రల్ జైలులో తర్వాత ఉరి తీశారు. వారి మృత దేహాలను సట్లెజ్ నది ఒడ్డున రహస్యంగా దహనం చేశారు.సుఖ్ దేవ్ ను ఉరి తీయడానికి ముందు, ఆయన మహాత్మా గాంధీకి ఒక లేఖ వ్రాశాడు. విప్లవ మార్గంలో ఉద్యమిస్తున్న వారిపట్ల మహాత్మా గాంధీ అనుసరిస్తున్న ప్రతికూల ధోరణిని ఈ లేఖలో సుఖ్ దేవ్ విమర్శించాడు. సుఖ్ దేవ్‌కు ఉరి శిక్ష వేయడానికి ఆధారమైన ప్రధాన సాక్ష్యం హంసరాజ్ వోహ్రా ఇచ్చాడు. అయితే సుఖ్ దేవ్ స్వయంగా తన నేరాన్ని అంగీకరించాడని వోహ్రా వివరించాడు. ముగ్గురు త్యాగధనుల వీర మరణాలు వృథా కాలేదు, ఎందరో యువకు లను భారత స్వాతంత్ర్యో ద్యమము వైపుకు మరల్చింది.

# ముక్తిదాయకం.. పుష్కర స్నానం



మేషే గంగా వృషే రేవా మిథునేతు సరస్వతీ కర్కటే యమునా ప్రోక్తా సింహే గోదావరీ స్మృతా కన్యాయాం కృష్ణవేణీచ కావేరీ ధటకే స్మృతా వృశ్చికే తామ్రపర్ణీచ చాపే పుష్కర వాహినీ మకరే తుంగభద్రాచ కుంభే సింధునదీ స్మృతా మీనే ప్రణీతా నదీచ గురోస్సంక్రమణే స్మృతా పుష్కరాఖ్యౌ మునీనాంహి బుధై స్మృతా.." దేవగురువగు బృహస్పతి మేష రాశిలో ఉన్నప్పుడు గంగానదికి, వృషభరాశిలో ఉన్నప్పుడు నర్మదా నదికి, మిథున రాశిలో ఉన్నప్పుడు సరస్వతీ నదికి, కర్కాటక రాశిలో ఉన్నప్పుడు యమునా నదికి, సింహరాశిలో ఉన్నప్పుడు గోదావరి నదికి, కన్యారాశిలో ఉన్నప్పుడు కృష్ణా నదికి, తులారాశిలో ఉన్నప్పుడు కావేరి నదికి, వృశ్చిక రాశిలో ఉన్నప్పుడు తామ్రపర్ణి నదికి, ధనూరాశిలో ఉన్నప్పుడు బ్రహ్మపుత్రకు, మకర రాశిలో ఉన్నప్పుడు తుంగభద్రా నదికి, కుంభ రాశిలో ఉన్నప్పుడు సింధు నదికి, మీన రాశిలో ఉన్నప్పుడు ప్రణీతా నదికి, పుష్కరాలు చెప్పబడ్డాయి. పుష్కరం అనగా జల స్వరూపం జలాది దేవతగా సమస్త తీర్థములకు నెలవై ఉండి తీర్థరాజు అను పేరుతో లోక కళ్యాణ కారకు డైనట్లు శాస్త్రములు తెలుపు తున్నాయి. పూర్వము తుందిలుడనే బ్రహ్మణోత్తముడు మహేశ్వరుని గూర్చి తపస్సు చేసి తన అష్ట–మూర్తులతో ఒకటైన జల స్వరూపముతో పుష్కరుడు అను నామముతో పరమ శివుని ఐక్యమై ఉండుటకు వరము పొంది, పరమే శ్వరుని సాయుజ్యము పొంది ఉండగా బ్రహ్మదేవుడు సృష్టిని శక్తివంతము చేయుటకై శివుని వరముతో ఆ పుష్కరుని స్వీకరించి, తన కమండలము నందు ఉంచుకొని సృష్టి కార్యం నిర్వహిస్తుండగా, బృహస్పతి బ్రహ్మను వేడుకొని ఆ పుష్కరుని తన వెంట ఉండుటకై వరమును కోరెను. గ్రహాధి పత్యమును, ముక్కోటి దేవతలకు గురువుగాను ఆపుష్కరుని సన్నిదిని శక్తి వంతుడై యుండునట్లు కొరుకొనగా పుష్కరుడు బ్రహ్మను వీడి రాకకు సమ్మతించక పోగా బ్రహ్మదేవుడు, ఆ పుష్కరుని కోరికపై ముక్కోటి దేవతలతో మూడున్నర కోట్ల తీర్థములతో, మహర్షులతో, ఆ పుష్కరుని వెంట ఉండి, బృహస్పతి, ఆయా రాసులలో (మేషాది రాసులలో) చరించు చున్నప్పుడు ఆయా నదులకు (మేషేచ – గంగా) అను సూత్రాను సారం పుష్కరాలు నిర్వహిస్తారు. ప్రతి నదికి ప్రతి పన్నెండు సంవత్సరాలకు ఒకసారి పన్నెండు రోజులపాటు పుష్కరా లను ఎంతో వైభవంగా నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా 2025 మే 15 నుంచి మే 26 వరకు సరస్వతీ నది పుష్కరాలు నిర్వహిస్తారు. సరస్వతీ నది హిందూ పురాణాలలో ఒక ముఖ్యమైన నది. ఋగ్వేదంలో ఈ నదిని ఎంతో పవిత్రంగా కీర్తించారు. తూర్పున యమునా నది, పశ్చిమాన శతద్రూ నది దీనికి సరిహద్దులుగా ఉండేవి. అయితే, మహాభారత కాలానికి ఈ నది ఎండిపోయినట్లు చెబుతారు. ప్రస్తుతం సరస్వతి పేరుతో ఒక చిన్న నది ఘగ్గర్ నదికి ఉపనదిగా ప్రవహిస్తోంది. చాలా మంది పండితులు ప్రాచీన సరస్వతీ నది ఇదే అయి ఉండవచ్చని భావిస్తున్నారు. సరస్వతీ దేవి తొలుత నదీ దేవతగా ఆరాధింపబడి, తరువాత విద్యా, జ్ఞాన, సంగీత, కళల అధిదేవతగా గుర్తింపు పొందింది. హిందువులు సరస్వతీ నదిని అంతర్వాహినిగా భావిస్తారు. గంగా, యమునా నదుల సంగమమైన త్రివేణి సంగమంలో సరస్వతి కూడా కలిసి ఉంటుందని విశ్వసిస్తారు. సరస్వతీ పుష్కరాల సమయంలో భక్తులు అనేక పవిత్ర కార్యకలాపాలలో పాల్గొంటారు. ధ్యానం చేయడం, సాంప్రదాయ ఆచారాలను పాటించడం, ప్రార్థనలు చేయడం, పవిత్ర స్నానాలు ఆచరించడం వంటివి ముఖ్యమైనవి. ఈ సమయంలో నదిలో స్నానం చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, పాపాలు తొలగిపోతాయని భక్తులు నమ్ముతారు. 2025లో జరగబోయే సరస్వతీ పుష్కరాలు బద్రీనాథ్ సమీపంలోని మానా గ్రామంలో ముఖ్యంగా జరగనున్నాయి. ఇక్కడ ఈ నది అలకనంద నదిలో కలుస్తుంది. అలాగే ప్రయాగరాజ్ లో కూడా త్రివేణీ సంగమంలో పుష్కరాలు నిర్వహిస్తారు. అయితే, తెలంగాణ రాష్ట్రంలో కూడా సరస్వతీ పుష్కరాలను నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారు. కరీంనగర్ జిల్లాలోని కాళేశ్వరంలో ఈ పుష్కరాలు జరగనున్నాయి. కాళేశ్వర క్షేత్రానికి ఎంతో విశిష్టత ఉంది. ఇక్కడ గోదావరి, ప్రాణహిత నదులు సంగమిస్తాయి. ఈ సంగమ స్థానంలోనే అంతర్వాహినిగా సరస్వతీ నది కూడా కలుస్తుందని నమ్ముతారు. అందుకే కాళేశ్వరాన్ని దక్షిణ కాశిగా పిలుస్తారు. ఇక్కడ శివలింగంతో పాటు యమలింగం కూడా ఉండటం విశేషం. పూర్వం యముడు మనుషుల పాపాలను తొలగించి వారికి ముక్తిని ప్రసాదించమని శివుడిని ప్రార్థించగా, శివుడు ఆ కోరికను మన్నించాడు. అందువల్ల ఇక్కడ ఒకే ప్రాణమట్టంపై రెండు లింగాలు కొలువై ఉన్నాయి. కాళేశ్వరంలో సరస్వతీ నది గుప్త కామినిగా ప్రవహిస్తుందని చెబుతారు. ఆలయంలో శివలింగంపై పోసిన నీరు, ఆ లింగంలోని నాసికా రంధ్రాల ద్వారా భూమార్గంలో ప్రవహించి గోదావరి, ప్రాణహిత నదులతో కలుస్తుంది. అందుకే ఇక్కడ సరస్వతీ పుష్కరాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. కాళేశ్వరం పెద్దల పిండ ప్రదానానికి కూడా ముఖ్యమైన క్షేత్రం. కాశీకి వెళ్లలేని వారు ఇక్కడ గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమంలో వైదిక కార్యక్రమాలు నిర్వహించుకుంటారు. ఇది కాశీలో జరిపినంత పుణ్యప్రదమని విశ్వసిస్తారు. అలాగే, కాళేశ్వరంలో దక్షిణ భారతదేశం లోనే అరుదైన సరస్వతీ దేవి ఆలయాలలో ఒకటి ఉంది. మరొక అరుదైన సూర్య దేవాలయం కూడా ఇక్కడే కొలువై ఉండటం విశేషం. పచ్చని ప్రకృతి మధ్య నెలకొని ఉన్న ఈ క్షేత్రం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది. మొత్తం మీద, సరస్వతీ నదీ పుష్కరాలు ఒక పవిత్రమైన సందర్భం. ఇది నదీమాతకు కృతజ్ఞతలు తెలుపుకునే సమయం, ఆధ్యాత్మిక చింతనకు, పవిత్ర స్నానాలకు ప్రాధాన్యతనిచ్చే సమయం. కాళేశ్వరం వంటి క్షేత్రాలలో ఈ పుష్కరాలను నిర్వహించడం ఆ ప్రాంతానికి మరింత పవిత్రతను చేకూరుస్తుంది. భక్తులు ఈ సమయంలో పాల్గొని పుణ్యం పొందాలని ఆశిస్తారు. సరస్వతీ నది కేవలం ఒక నీటి ప్రవాహం కాదు, అది జ్ఞానానికి, వివేకానికి, పవిత్రతకు చిహ్నం. ఈ పుష్కరాల సమయంలో ఆ నదిలో స్నానం చేయడం ద్వారా భక్తులు తమ అంతరంగిక శు ద్ధిని పొందుతారని విశ్వసిస్తారు. ఈ పవిత్రమైన కార్యక్రమంలో పాల్గొనడానికి భక్తులు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివస్తారు. సరస్వతీ నదీ పుష్కరాలు ముక్తిని ప్రసాదించే ఒక గొప్ప అవకాశం.

………………………

# కుప్పం గంగమ్మ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు





**మే 14,తిరుపతి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి)** ప్రతి సంవత్సరం కుప్పం నందు అంగరంగ వైభవంగా జరుగుతున్న గంగమ్మ జాతరకు సంబంధించిన ప్రాంతాలను జిల్లా ఎస్పీ ఆలయ అధికారులు, కుప్పం డి.ఎస్పీ పార్థసారధితో కలిసి దేవాలయం, అగ్నిగుండం, బలిపీటం ట్రాఫిక్ మళ్లింపు చేస్తున్న ప్రాంతాలన్నీ పరిశీలించారు. ఈ సందర్భముగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ప్రతి ఏటా కుప్పం నందు గంగమ్మ జాతర ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సం. కూడా జాతరకు తగిన పోలీస్ సిబ్బంది తో పాటు, అదనపు బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని మరియు ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నియంత్రణ లో బాగంగా జాతర నిర్వహించే ప్రదేశాలలో ట్రాఫిక్ మళ్లింపు చేస్తామని తెలిపారు. పిక్ పాకెటింగ్, ఆకతాయిల వెకిలి చేష్టల నివారణకు నిష్ణాతులైన క్రైమ్ సిబ్బందితో ప్రత్యేక క్రైమ్ బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచుతామని, అలాగే జాతర సందర్భంగా వచ్చే భక్తులకు మంచినీరు, వైద్యం సహాయ కేంద్రాలు, శౌచాలయాలు వంటి మౌలిక సదుపాయాలను స్థానిక అధికారుల సమన్వయంతో కల్పిస్తామని తెలిపారు. ఎవరైనా బాలల్ని కోల్పోతే లేదా ఏవైనా అత్యవసర పరిస్థితుల్లో సహాయం పొందేందుకు ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు.జాతర ప్రాంతమంతటా సీసీ కెమెరాలు అమర్చి మానిటరింగ్ కోసం కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేస్తామని, డ్రోన్ కెమెరాలతో గగనతల నుండి కూడా నిఘా కొనసాగుతుందని అన్నారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది 24 గంటల పాటు విధుల్లో నిబద్ధంగా పనిచేస్తారని తెలిపారు.జాతర సమయంలో ఎటువంటి చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడకుండా శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా జాతర సజావుగా జరిగేల సహకరించాలని పట్టణ ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో కుప్పం అర్బన్ ఇన్స్పెక్టర్ శంకరయ్య, రూరల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్, ఆలయ చైర్మన్ రవిచంద్ర తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# తాండ గ్రామాలలో వీర జవాన్ మురళి నాయక్‌కు సిపిఐ నాయకులు ఘన నివాళులు

**గుంతకల్లు మే 14 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని నక్కన దొడ్డి తాండలో, తండా గ్రామాలలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సహాయ కార్యదర్శి రామాంజనేయులు ఆధ్వర్యంలో ఇటీవల యుద్ధభూమిలో వీర మరణం పొందిన జవాన్ స్వర్గీయ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించడానికి ఆటో జాత కార్యక్రమాని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. గోవిందు జండా ఊపి ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండ నందు నివసించు జ్యోతిబాయ్, శ్రీరామ్ నాయక్ దంపతులు వీరి కుటుంబ ఆర్థిక పరిస్థితు లు ఇబ్బంది వల్ల ముంబై నగరం కు వలస పోయి జీవించేవారు.వీరికి ఏకైక సంతానం మురళి నాయక్ అని తల్లిదండ్రులు వలసకు పోయిన తరువాత,సోమందే పల్లి లో అవ్వ వుండడంతో అవ్వ దగ్గర ఉండి,విజ్ఞాన స్కూలు నందు పదవ తరగతి వరకు చదివి,అనంతపూర్ నగరంలో సాయి జూనియర్ కాలేజీ నందు విద్యను అభ్యసించడం జరిగింది. విద్యను అభ్యసిస్తూ దేశ రక్షణ కోసం నేను మిల్ట్రీ లో చేరుతాను దేశాన్ని కాపాడే విధంగా ఎదుగుతానని,ఒక వేళ్ళ మరనిచాల్సివస్తే మిల్ట్రీ డ్రెస్ తోనే చనిపోతానని, ఆనాడు అతని స్నేహితులకు తన ఇష్టాన్ని చెప్పడం జరిగింది.చదువుకున్నసమయంలో ఎక్సైజ్ చేయడంలో నెంబర్ వన్ స్థానంలో నిలిచేవాడు.రైల్వే నందు ఉద్యోగం వచ్చిన పోలేదు. నేను మిలట్రీ లోనే చేరుతాన ని తల్లిదండ్రులతో, బంధువు లతో,మిత్రులతో చెప్పేనాడు. 2022 నవంబర్ 8వ తేదీన అగ్ని వీర్ రిక్రూట్మెంట్ నందు సెలెక్ట్ అయి,మొట్టమొదటిగా అస్సాంలో విధులు నిర్వహించారు.అనంతరం జమ్ము కాశ్మీర్ బార్డర్ కు ట్రాన్స్ఫర్ కావడం ఆ సమయంలోనే పాకిస్తాన్,ఇండియాకు యుద్ధం మొదలు కావడం ఆ యుద్ధంలో సాంబ జిల్లా నుండి పాకిస్తాన్ సైన్యము, కాశ్మీర్ బార్డర్ నుండి ఇండియా సైన్యము యుద్ధం జరుగుతూ ఉంది.ఈ యుద్ధ కాలాల్లో 14 మంది పాకిస్తాన్ సైనికులను మురళి నాయక్ కాల్చి చంపడం జరిగింది. మరి



శుక్రవారం తెల్లవారు జామున పాకిస్తాన్ తుపాకీ బుల్లెట్ కు గాయం కావడం, ఆయన కాపాడ్డానికి తోటి సైనికులు విమానంలో ఢిల్లీకి తీసుకొనిపోతున్న సందర్భం లో ఆయన తుది శ్వాస వదిలినారని,ఈ విషయం మురళి నాయక్ తండ్రికి ఉదయం 9 గంటలకు సమాచారం ఇవ్వడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్,సత్య సాయి, అనంతపురం జిల్లా కార్యదర్శిలు వేమయ యాదవ్,జాఫర్ మొదలగు సీపీఐ నాయకులు మురళి నాయక్ భౌతిక గాయాన్ని పూలమాలవేసి, శ్రద్ధాంజలి ఘటించడం అనంతరం వారి తల్లిదండ్రుల దగ్గర విషయా లు తెలుసుకుని వారికి మనోధైర్యం నింపడం ,మురళీ నాయక్ తల్లిదండ్రులతో పాటు గ్రామ పెద్దలు అందరూ కూడా కల్లి తండా గ్రామాన్ని కల్లి మురళి నాయక్ తండా గా పేరు మార్చాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కి విన్నవించుకోవడం జరిగింది. అందుకు రామకృష్ణ కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి మీ న్యాయమైన కోర్కెను తీరుస్తామని సిపిఐ నాయకులు హామీ ఇవ్వడం జరిగింది.మరి ఇలాంటి మురళి నాయక్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మన అందరి మధ్య ఉందని మన తాండా యావత్ ప్రపంచ దేశాలు అరిసిచ్చే స్థాయికి తీసుకొని వచ్చి మరణించిన జీవంతో ఉన్నట్టుగా చేశాడు మన మురళి నాయక్ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర,పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, ఎన్ కొట్టాల శాఖ కార్యదర్శి ఉమర్ భాష,ప్రజానాట్య మండలి పట్టణ అధ్యక్షులు గాజుల ప్రసాద్,ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వర య్య,ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడు సూర్యనారా యణ,సీనియర్ కామ్రేడ్ చల్లా నాగేంద్ర,కాసిం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష నిర్వహించిన ఎంపీ.డీ.వో.ఏ.పీ.వో.

**మే.14 ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్.శంకర్.** ప్రజాభివృద్ధి ధ్యేయంగా భావించి ప్రజల నుండి అభివృద్ధి మనలను పొందిన నాడే ఉద్యోగులకు శ్రేయస్కరమైన మనశ్శాంతి కలుగుతుందని అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.వి కుమార్. మండల్ ఉపాధి హామీ అధికారి సన్యాసినాయుడు( ఏ.పీ.వో.) అన్నారు. మండల కేంద్రమైన ఉపాధి హామీ కార్యాలయంలో బుధవారం నాడు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బందితో ఒకరోజు సమీక్ష కార్యక్రమం నిర్వహించి తగిన సూచనలు సూచించారు. 24 గ్రామపంచాయతీ ల పరిధి గిరిజన గ్రామాలలో ఉన్న ఆవాస్ శ్రామికులకు పని దినాలు కల్పించాలని. మార్కింగ్ ప్రకారం పనులు చేపట్టాలని. అదేవిధంగా పంచాయితీకి 25.చొప్పున ఫార్మా ఫండ్స్. కంపోస్ట్ ఫిట్స్. పంచాయతీకి 100.చొప్పున. స్ప్రింగ్ షెడ్లు ఐదు చొప్పున ఏర్పాటు చేసి. ఈ నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలని ఎంపీ.డీ.వో . కుమార్. ఏ.పీ.వో సన్యాసినాయుడు సిబ్బందికి సూచించారు. పండ్ల తోటలు పెంచే లబ్ధిదారులను గుర్తించి.లబ్ధిదారుల నివేదిక కార్యాలయానికి అందజేయాలని. ప్రతి శ్రామికునికి మరియు పీ.ఎం. జె.బి.వై. పి.ఎం.




ఎస్.బి.వై. ఇన్సూరెన్స్ తప్పక తప్పక చేయించాలని సిబ్బందికి అధికారులు తెలియజేశారు ఈ కార్యక్రమానికి మండల్ ఈ.సీ ఎస్.శోభన్ బాబు ఉపాధి హామీ సిబ్బంది హాజరయ్యారు.

## తిరుపతి తాతయ్య గుంట గంగమ్మను దర్శించుకున్న ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డా. శ్రీహరి రావు..




**మే 14,(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన తిరుపతికి చెందిన డాక్టర్ శ్రీహరి రావు బుధవారం ఉదయం తిరుపతి తాతయ్యగుంట గంగమ్మను దర్శించుకున్నారు. ఆయనకు బిజెపి జిల్లా సాంస్కృతి విభాగం గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్గా బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా కార్యాలయానికి వెళుతున్న డాక్టర్ శ్రీహరి రావు కి గంగమ్మ తీర్థప్రసాదాలను అందజేశారు. గంగమ్మ ఆశీస్సులతో డాక్టర్ శ్రీహరి రావు మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్,బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి మల్లారపు రవి ప్రసాద్, బిజెపి నార్త్ మండల అధ్యక్షుడు లోక ప్రభాకర్ నాయుడు, బిజెపి తూర్పు మండల ప్రధాన కార్యదర్శి తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, తెలుగుదేశం నాయకులు సింగంశెట్టి సుబ్బరామయ్య, చిత్తరపు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంను వరించిన అవార్డు...

**మే 14,తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ కౌన్సిల్ వివిధ విభాగాల కోసం ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డులను ప్రవేశపెట్టింది. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గంగా భవాని, తుమ్మలపల్లి కళాక్షేత్రం, విజయవాడలో జరిగిన అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకల్లో ఉత్తమ నర్సింగ్ పరిశోధకురాలు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి నుండి అవార్డును అందుకున్నారు. వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజని మరియు డిప్యూటీ రిజిస్ట్రార్లకు ఆమె తన కృతజ్ఞతలు తెలిపారు.



## శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి నూతన డిప్యూటీ ఈవో నియామకం



**మే 14,తిరుపతి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి)** శ్రీ పద్మావతి అమ్మవారు ఆలయానికి నూతన డిప్యూటీవో బాధ్యతలు స్వీకరించారు టిటిడి లో భారీగా డిప్యూటీ ఈ.ఓ లను బదిలీలు చేసిన విషయం విదితమే.ఈ క్రమంలో తిరుచానూరు శ్రీ పద్మావతి నూతన డిప్యూటీ ఈవోగా పి హరిన్ద్రనాథ్ బుధవారం బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా హరిన్ద్రనాథ్ మాట్లాడుతూ శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి డిప్యూటీ ఈఓ గా బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషకరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. శ్రీ పద్మావతి అమ్మవారి దయ వల్లే బాధ్యతలు చేపట్టగలిగానని అన్నారు. భక్తులు సంతృప్తికరమైన దర్శనం చేసుకోవడానికి తగిన విధంగా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఆగమ శాస్త్రనుసారం అమ్మవారికి కైంకర్యాలు జరిగే విధంగా చర్యలు చేపడతానని అన్నారు. కాగా నూతన డిప్యూటీ ఈవో గతంలో తిరుమల ఆర్ -2 లో తమ సేవలను అందించారు. ప్రస్తుతం ఉన్న డిప్యూటీ ఈఓ గోవిందరాజన్ తన మాతృ శాఖ అయిన హెచ్ఆర్ సర్వీస్ లకు వెళ్ళారు

## పద్మావతి మహిళా వర్సిటీలో రోడ్ విస్తరణ పనులు వేగవంతం.

**మే 14, తిరుపతి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి)** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో తుడా ద్వారా 21 అడుగుల రోడ్డు నిర్మాణం పనులను శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ వి ఉమ , రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్ రజినీ పూజ చేసి ప్రారంభించారు. సుమారు 38 లక్షల వ్యయంతో 21 అడుగుల పొడవుతో అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ నుండి హ్యుమానిటీస్ బ్లాక్ 2 వరకు నిర్మించబడుతున్నదని చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడా అధికారులు యూనివర్సిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# బ్యాడ్మింటన్ పుస్తకం ఆవిష్కరణ

**శృంగవరపుకోట ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర** శృంగవరపుకోట కేం బ్రిడ్జ్ నారాయణ పాఠశాలలో గత 13 రోజులుగా నిర్వహిస్తున్న వేసవి బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరంలో బుధవారం ఉదయం ఎమ్మెల్సీ మరియు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ ఇందుకూరి రఘురాజు గారి చేతుల మీదుగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ బ్యాడ్మింటన్ కోచ్ మరియు బి ఏ ఐ జాతీయ గ్రేడ్ వన్ కోచ్ గుండ్రోతు శ్రీనివాసరావు రాసిన బ్యాడ్మింటన్ స్ట్రోక్ ఎనలైజేషన్ అండ్ లెర్నింగ్ అనే బ్యాడ్మింటన్ పుస్తకాన్ని 100 మంది క్రీడాకారులు,మరియు అతిధుల సమక్షంలో ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ పుస్తకం రచయిత శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒక క్రీడాకారుడిగా ఎస్ కోట కేంబ్రిడ్జ్ నారాయణ పాఠశాల లోనే నా క్రీడా ప్రస్థానం మొదలైంది అంతటితో ఆక్కున్న క్రీడాకారుడిగా జిల్లా రాష్ట్ర స్థాయిలో కూడా మా గురువుగారు శ్రీరాములు గారి ఆశీస్సులతో క్రీడాకారుడిగా ఎదిగి ఆయన అడుగుజాడల్లోనే కోచ్ గా అదే పాఠశాలలో ఆరంగేట్రం చేశాను అనంతరం విజయనగరం జిల్లా క్రీడా ప్రాదికార సంస్థలో పే అండ్ ప్లే కోచ్ గా అనేకమంది రాష్ట్ర జాతి స్థాయి క్రీడాకాలని తయారు చేశాను, ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ టీం కి జాతీయస్థాయి పోటీలకి కోచ్ గా వ్యవహరించాను, బ్యాడ్మింటన్ లో నాకంటూ ఒక సుస్థిర స్థానం సంపాదించుకోవాలని దృఢ సంకల్పంతో మా కోచ్ గారు శ్రీరాములు మురళీకృష్ణ వారి సహాయ సహకారంతో ఈ పుస్తక రచన ప్రారంభించాను. దీని యొక్క ముఖ్య ఉద్దేశం ఒక క్రీడాకారుడు యొక్క మూడు నెలల్లో ఏ విధంగా బ్యాడ్మింటన్ లో అభివృద్ధి చెందుతున్నాడు మరియు ఫిజికల్ గా వాడి అభివృద్ధి ఈ పుస్తకం ద్వారా అనాలసిస్ చేయవచ్చుననే ఒక ఆలోచనతో ముందడుగు వేయడం జరిగిందిఅని శ్రీనివాసరావు వివరించారు. ఈ సందర్భంగా




రఘు రాజు మాట్లాడుతూ శ్రీనివాసరావు చిన్నతనం నుంచి తెలుసని ఇలాంటి అద్భుతమైన బ్యాడ్మింటన్ బుక్కు వ్రాయగలరని నేను ఎప్పుడూ ఊహించలేదని పుస్తకం తెరిచి చూడగానే ప్రతి వ్యక్తిలో ఒక కల దాగి ఉంటుందని నిరూపించాడు.ఇది విజయనగరం కె పరిమితం కాకుండా రాష్ట్ర స్థాయిలో దీనికి గుర్తింపు వచ్చేలా ఆంధ్ర ప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ లో దీని గురించి ప్రస్తావిస్తానని తేలిపారు.ఈ బాడ్మింటన్ పుస్తకం వ్యయ ప్రయాసలతో కూడుకున్నదని, తరువాత ఎడిషన్ కు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. డాక్టర్ సత్యశేఖర్ మాట్లాడుతూ ఈ పుస్తకంలో ఫిజికల్ గా మెంటల్ గా అవసరమయ్యే విషయాలను సహకరించి శ్రీనివాసరావుకి అందజేస్తానని అన్నారు. ఈ సందర్భంగా చీఫ్ కోచ్ డాక్టర్ పొట్లూరు శ్రీరాములు మాట్లాడుతూ శ్రీనివాస్ రావు చిన్నతనం నుంచి ఏదో సాధించాలనే పట్టుదల గల వ్యక్తిఅని, అనతి కాలంలోనే బ్యాడ్మింటన్ లో ఒక క్రీడాకారుడిగా, కోచ్ గా, ఒక బ్యాడ్మింటన్ పుస్తక రచయితగా, గురువును మించిన శిష్యుడిగా రాణించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లా వేణు, డాక్టర్ రంది కిషోర్, ఆనల మోహన్, కోచ్ లు మహమ్మద్ ఖలీలుల్లా, బర్నికాన హారిక, పి. మౌనిక శేఖర్, పొలిమేర దేవుడు, తల్లిదండ్రులు, 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

# శివారు ప్రాంతాలపై నిఘాతో అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించాలి

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.**

**విజయనగరం జిల్లా, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** దర్యాప్తులో ఉన్న గంజాయి, మిస్సింగు, ఎస్సీ ఎస్టీ, పోక్సో, ఎన్డీపిఎస్, క్రైం ఎగినిస్ట్ వుమన్, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులను సమీక్షించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.

ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రముఖల విగ్రహాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ. విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేసిన జిల్లా ఎస్పీ. విజయనగరం జిల్లాలో వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న పోలీసు అధికారులతో మే 14న జిల్లా పోలీసు కార్యాలయంలో మాసాంతర నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ నిర్వహించి, దర్యాప్తులో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎన్.డి.పి.ఎస్., పోక్సో, అట్రాసిటీ, లాంగ్ పెండింగు కేసులను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - శివారు ప్రాంతాల్లో నిఘా ఏర్పరిచి, నిర్మానుష్య ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. 112/శక్తి యాప్ కు వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి, సకాలంలో సంఘటనా స్థలంకు చేరుకొని, సమస్యలను పరిష్కరించాలన్నారు. పోలీసు స్టేషనుకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, వారి ఫిర్యాదులపట్ల సానుకూలంగా రిసెప్షన్ సిబ్బంది స్పందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రాత్రి 11గంటల తరువాత సహేతుకరమైన కారణం లేకుండా సంచరించే వారిపై టౌన్ న్యూసెన్సు కేసులు నమోదు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణ నియంత్రణపై దృష్టి పెట్టాలని, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నాలుగు చెక్ పోస్టులు వద్ద నిరంతరం వాహన తనిఖీలు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రౌడీలు, సస్పెక్ట్స్, ఇతర హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులు మళ్ళీ నేరంకు పాల్పడకుండా కౌన్సిలింగు చేయాలని, వారి కదలికలపై నిఘా పెట్టాలన్నారు. క్రొత్తగా ప్రారంభించిన హిస్టరీ షీట్లు వివరాలను సి.సి.టి.ఎన్.ఎస్.పోర్టల్లో నిక్షిప్తం చేయాలన్నారు. సైబరు మోసాలకు గురైనట్లు ఫిర్యాదులు వస్తే, సంబంధిత పోలీసు స్టేషనుల్లో కేసులు నమోదు చేయాలన్నారు. వేసవిలో దొంగతనాలు ఎక్కువగా జరిగేందుకు అవకాశం ఉన్నందున, నియంత్రణ చర్యలు చేపట్టాలని, ప్రజలు తీసుకోవాల్సిన






జాగ్రత్తలు, ఎల్.హెచ్.ఎం.ఎస్. యాప్ గురించి అవగాహన కల్పించాలన్నారు. నేర నియంత్రణలో భాగంగా పోలీసు స్టేషనుకు పరిధి ప్రారంభం, ముగింపు ప్రాంతాల వద్ద స్టాపర్లును, బ్యారికేడ్లు, సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ-బీట్స్, ఈ-సాక్ష్య యాప్లను ప్రతీ ఒక్కరూ వినియోగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వివిధ పోలీసు స్టేషను పరిధిలో భూతగాదాలు కారణంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉన్న అంశాలను గుర్తించి, ఎటువంటి వివాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ పోలీసు స్టేషను పరిధిలోను నివసించే ఏక్టివ్ హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులను గుర్తించి, వారి కదలికలపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఆలయాలు, చర్చిలు, మసీదుల వద్ద, దేశ ప్రముఖుల విగ్రహాలు వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. లేడిస్ హాస్టల్స్ వద్ద కాంపౌండ్, వాచ్మెన్, సిసి కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని, ఇన్ అండ్ అవుట్ రిజిస్టర్లును ఆయా హాస్టల్స్ యజమాన్యం మెయింటెయిన్ చేసే విధంగా చూడాలన్నారు. నాన్ బెయిలబుల్ వారంట్లను ఎగ్జిక్యూట్ చేయాలని, రోడ్డు ప్రమాదాల్లోని హిట్ అండ్ రన్ కేసుల్లో బాధితులకు పరిహారం అందించేందుకు రెవెన్యూ అధికారులకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ఐటి కేసుల్లో ఫ్రీజ్ చేసిన నగదును కోర్టు అనుమతితో బాధితులకు అందే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

వివిధ పోలీసు స్టేషన్లలో నమోదై, దర్యాప్తులో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసులు, పోక్సో కేసులు, ఎన్డీపిఎస్, మిస్సింగు, 194 బి.ఎన్.ఎస్. కేసులు, మహిళలపై జరుగుతున్న దాడుల కేసులను, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులను జిల్లా ఎస్పీ సమీక్షించి, దర్యాప్తు పెండింగులో ఉండుటకుగల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని, దర్యాప్తు పూర్తి చేయుటకు అధికారులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ దిశా నిర్దేశం చేసి, గ్రేవ్ కేసుల్లో 60 రోజుల్లోగా అభియోగ పత్రాలు దాఖలు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. వివిధ పోలీసు విధులను సమర్ధవంతంగా నిర్వహించి, గంజాయి, చోరీలు నియంత్రించుటలోను, లోక్అదాలత్ లో ఎక్కువ కేసులను డిస్పోజ్ చేయుటలోను, దర్యాప్తు కేసులను తగ్గించుటలోను, సిసిటిఎన్ఎస్ కేసుల వివరాలను సకాలంలో అప్లోడ్ చేయుటలో ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రదానం చేసారు.

ఈ నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి జి.భవ్యరెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు, మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవిందరావు, డిటిసి డిఎస్పీ ఎం.వీరకుమార్, న్యాయ సలహాదారులు వై.పరశురాం, పలువురు సిఐలు, వివిధ పోలీసు స్టేషనుల్లో ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పుష్కర యాత్రకు కొవ్వూరు నుండి బస్సులు

**తాళ్లపూడి మండలం ,మే14, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు డిపో నుండి ప్రప్రథమంగా సరస్వతి ధామం పుష్కర యాత్రకు స్పెషల్ బస్సు 14.05.2025 సాయంత్రం 04.00 గంటలకు (సూపర్ లగ్జరీ) బయలుదేరి భాసర - జ్ఞాన సరస్వతి దేవి, దక్షిణ త్రివేణి సంగమం (గోదావరి, ప్రాణహిత మరియు సరస్వతీ నదులు) లో పుణ్య స్నానం ధర్మపురి %-% శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కాళేశ్వరం మహా కాళేశ్వరుడు సరస్వతి పుష్కర స్నానం కొండగట్టు - ఆంజనేయ స్వామి వేములవాడ రాజ రాజేశ్వర స్వామి వరంగల్ %-% భద్రకాళీ మాత రామప్ప రామప్ప దేవాలయ దర్శనం అనంతరం 17.05.2025 న ఉదయం కొవ్వూరు చేరునని డిపో మేనేజర్ వైవివి. ఎన్ కుమార్ తెలిపారు. కొవ్వూరు పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు, భక్తులు విశేషంగా ఆధరిస్తున్నందున మరియు సరస్వతి పుష్కరాలకు విశేష స్పందన కారణం గా ది 19.05.2025 న సాయంత్రం 04.00 గంటలకు




ఇంద్ర (ఎ సి ) బస్సు బయలుదేరునని పూర్తి వివరాలు తెలుసుకోవాలంటే డిపోలో సంప్రదించాలని, యాత్రికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ తెలియజేశారు

## ముంటిమడుగు కేశవరెడ్డిని కలిసిన బిజెపి మండల అధ్యక్షురాలు పూజారి లక్ష్మీదేవి



**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డిని కలిసి నూతనంగా ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ గా ఎన్నికైనందున మర్యాదపూర్వకంగా శు భాకాంక్షలు తెలియజేసిన బిజెపి మండల అధ్యక్షురాలు కం పామిడి ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ నెంబర్ పూజారి లక్ష్మీదేవి.

## 16.వ తేదీన మండల పరిషత్ సర్వసభ సమావేశం



ంమండల కేంద్రమైన అనంతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 16.వతేదీ శుక్రవారం రోజు సర్వ సభ సమావేశం జరుగుతుందని అందగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి. వి.కుమార్. తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు ఎంపీ.టీ.సీ సభ్యులు సర్పంచులు. ప్రజా ప్రతినిధులు తప్పక హాజరు కావాలని ఎంపీ.డీ.వో కోరారు.

## ఉత్తమ రైతు పుప్పాల సత్యనారాయణ ను సన్మానించిన యశోద హాస్పిటల్ యాజమాన్యం.

**తాళ్లపూడిమండలం ,మే14, ప్రజాజ్యోతి న్యూస్** కాపు, ఒంటరి, తూర్పు కాపు,బలిజ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం హైదరాబాద్ లోని హైటెక్ సిటీ యశోద హాస్పటల్లో హాస్పటల్ ఉపాధ్యక్షుడు డాక్టర్ సారిక వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వ కాపు జాగృతి జాతీయ అధ్యక్షులు అల్లంనాగేశ్వరరావు పాల్గొన్నారు తాళ్లపూడి మండలం రావూరుపాడు గ్రామానికి చెందిన ఉత్తమ రైతు మరియు కొవ్వూరు నియోజకవర్గ కాపు కన్వీనర్ గా సేవలందిస్తున్న పుప్పాల సత్యనారాయణ నసన్మానించి జ్ఞాపికను అందించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సేవలను గుర్తించి సన్మానించిన హాస్పటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 600 మంది కాపు, ఒంటరి, బలిజ పేదలను గుర్తించి వారికి హాస్పిటల్ తరఫు నుండి కార్డులు జారీ చేయడం జరుగుతుందని ఆ కార్డు ద్వారా 50% రాయితీ పొంది వైద్య సేవలు పొందే విధంగా అతి త్వరలో ఏర్పాటుకు కృషి చేస్తున్న యశోద హాస్పిటల్ యాజమాన్యానికి పుప్పాల సత్యనారాయణ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కాపు రాజకీయ నాయకులు ఎంపీ లక్ష్మణ్, వృద్ధి రాజు రవిచంద్ర, రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి. హనుమంతు రావు, మరియు జస్టిస్ గ్రంధి భవానీ ప్రసాద్ మరియురిటైర్డ్ ఐఏఎస్ లు, ఐ ఆర్ ఎస్, ఐ ఎఫ్ ఎస్ అధికారులు మరియు సినీనటుడు పృథ్వి రాజ్ ప్రముఖ వ్యాపారవేత్తలు పాల్గొన్నారు

## వేగేశ్వరపురం గ్రామానికి ఉచితంగా మంచినీరు అందిస్తున్న అంబటి కృష్ణ



**తాళ్లపూడి మండలం, మే 14, ప్రజాజ్యోతి న్యూస్** వేగేశ్వరపురం గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు కైకాల రాంబాబు, కైకాల శ్రీను ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉచితంగా గోదావరి త్రాగు నీటిని అందిస్తున్న అంబటి కృష్ణ. ఈ సందర్భంగా అంబటి కృష్ణ మాట్లాడుతూ తన తండ్రి అంబటి సూర్యారావు జ్ఞాపకార్థం గ్రామ ప్రజలకు ఉచిత మంచినీరు అందించాలని ఉద్దేశంతో వాటర్ ట్యాంకర్ కొత్తది తయారు చేయించి ప్రజలకు త్రాగునీరు ఉచితంగా అందించడం జరుగుతుందని అన్నారు. గ్రామ ప్రజలకు తన వంతు చేయగలిగిన సేవ చేయడానికి ఎల్లప్పుడూ తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. వేసవికాలం కారణంగా గ్రామ ప్రజలు ఇబ్బంది పడకూడదని ప్రజలకు మంచినీరు అందిస్తున్నామని అన్నారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా త్రాగునీరు నీరు అందిస్తున్న అంబటి కృష్ణను గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు

## సత్తారు రామును సన్మానించిన సువ్వారి



**ఆమదాలవలస ,జ్యోతి న్యూస్ :** ఆమదాలవలస మండలం అక్కులపేట గ్రామానికి చెందిన క్రీడాకారుడు జోరు కనబర్చారు. ఈ నెల 4 నుంచి 8 వరకు బీహార్ లోని రాజ్ గిర్ వేదికగా 7వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలు జరిగాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్ బాలురు కబడ్డీ జట్టు తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన శ్రీకాకుళం జిల్లా క్రీడాకారుడు సత్తారు రామ్మోహన్ ను ఆమదాలవలస నియోజకవర్గ ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి సువ్వారి పుష్పగుచ్ఛం ఇచ్చి దుస్సాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులులో బాగా కష్టపడి మరిన్ని విజయాలు సాధించి మంచిపేరు ప్రత్యేకతలు తీసుకొని రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈయన తో పాటు సువ్వారి అనిల్, పేడాడ వైకుంఠరావు, సువ్వారి రాధ, కోరుకొండ సాయికుమార్,పైడి విజయ్,బగాది నేతాజీ, తవిటిరెడ్డి, సూర కిరణ్, ధర్మ రాజశేఖర్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో వృద్ధుడికి 3 సం లు జైలు శిక్ష, జరిమాన

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపిఎస్.**

**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** విజయనగరం మహిళా పోలీసు స్టేషన్లో 2023 సంవత్సరంలో నమోదైన పోక్సో కేసులో నిందితుడు విజయనగరం పట్టణానికి చెందిన కింతాడ అంజిబాబు (72సం.లు)కు పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి శ్రీమతి కే.నాగమణి గారు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.1,000/-లు జరిమానా విధిస్తూ మే 14న తీర్పు వెల్లడించి నట్లుగా విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, ఐపిఎస్ మే 14న తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. విజయనగరం పట్టణానికి చెందిన నిందితుడు కింతాడ అంజిబాబు (72 సం.లు) అనే వ్యక్తి
ఇంటి మేడపై ఆడుకుంటున్న ఆరు సం.ల మైనరు బాలికను లైంగికంగా వేధించినట్లు బాలిక తల్లి విజయనగరం
మహిళా పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి మహిళా పోలీసు స్టేషన్ ఎస్ఐ కె.టి.ఆర్ లక్ష్మి పోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టుచేసి రిమాండుకు తరలించి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం



దాఖలు చేసారన్నారు.
ఈ కేసులో ప్రాసిక్యూషను పూర్తి అయ్యే విధంగా మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవిందరావు చర్యలు చేపట్టగా, నిందితుడు కింతాడ అంజిబాబు (72సం.లు) మైనరు బాలికను లైంగికంగా వేధించినట్లుగా నేరం రుజువు కావడంతో
విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె.నాగమణి గారు నిందితుడికి 3సం.లు కఠిన కారాగారం మరియు రూ.1000/-ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ తెలిపారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసువారి తరుపున ఫోక్సో కోర్టు ఇన్చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటరు మెట్టా ఖజానారావు వాదనలు వినిపించగా, మహిళా పోలీసు స్టేషన్ డిఎస్పీ ఆర్.గోవిందరావు పర్యవేక్షణలో కోర్టు కానిస్టేబుల్ జి.ఎస్.నాయుడు, సి.ఎం.ఎస్. హెడ్ కానిస్టేబులు సిహెచ్. రామకృష్ణ సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపర్చా రన్నారు. కేసులో త్వరితగతిన నిందితుడికి శిక్షపడే విధంగా వ్యవహరించిన దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ అధికారు లను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపిఎస్ అభినందించారు.

# హంద్రీ - నీవాపై బహిరంగ చర్చకు మేము సిద్ధం.

**టైమ్ డేట్ సేట్ చేయండి అంటు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కు సవాల్ విసిరిన ఎమ్మెల్సీ శివరామిరెడ్డి**

గుంతకల్లు మే 14 (ప్రజా జ్యోతి): బుధవారం గుంతకల్లు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై.వెంకట రామిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పై వెంకటరామిరెడ్డి విలేకరుల సమావేశం జరిగింది. ముందుగా భారత్ - పాక్ యుద్ధంలో మరణించిన విర జవాన్ మురళి నాయక్ మరియు యుద్ధంలో మరణించిన భారత దేశ సైనికుల అత్మ శాంతి కలగాలని వారు మౌనం పాటించారు.అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసన మండలి ఫ్రీ విలేజ్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ శివరామిరెడ్డి మాట్లాడుతూ హంద్రీ - నీవా అభివృద్ధికి టిడిపి ఏంత మేరకు చర్యలు తిసుకుందో అనే అంశంపై రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విసిరిన సవాల్ కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మేము స్వీకరిస్తున్న ము అని,బహిరంగ చర్చను ఉరవకొండ ఉన్న హంద్రీనివా వద్ద నైన లేక పోతే ఉరవకొండ పట్టణంలో పేట్టిన తాను సిద్దంగా ఉన్నాము అని టైమ్ డేట్ చెప్పితే వస్తామని ప్రతి సవాల్ ను శాసన మండలి కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ శివరామిరెడ్డి విసారు.హంద్రీ - నీవా ప్రాజెక్టు ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు ఎవరి హయాంలో ఎంత మేర అభివృద్ధి పనులు జరిగాయో ప్రజలకు తేలొయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నా రు.ఈ విషయంలో కాలవ శ్రీనివాసులు ఎప్పుడూ వస్తారో స్పష్టం చేయాలన్నా రు.ఈ



పనుల పైన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కూడా అబద్ధాలు మాట్లాడ టం సిగ్గుచేటున్నారు. హంద్రీ- నీవా అంశం పైన చర్చకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తో పాటు ఏవరు వచ్చిన తాను చర్చకు సిద్దంగా ఉంటామని,చర్చకు రాకుండా తిరుపతిలో జరిగిన విధంగా పోలీసులతో ముందస్తుగా అరెస్టు చేయించి మేము చర్చకు వచ్చాము వారు రాలేదు అని కాకుండా చిత్తశుద్ధితో చర్చలు జరపాలని తేలిప్యారు.ఈ సమావేశంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ భిమలింగప్ప, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి,నూర్ నిజామి, నగేహేశ్వర రావు, పట్టణ అధ్యక్షుడు ఎండిఆర్ ఖలిల్, ఉపాధ్యక్షులు తిమ్మప్ప, మండల అధ్యక్షుడు బి.రాము,బిసి సేల్ నియోజకవర్గ అధ్యక్షుడు రంగనాయకులు,యూత్ వింగ్ నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ భాసిద్, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బాబు రావ్, మైనారిటీ వింగ్ నియోజకవర్గ అధ్యక్షుడు జెసిబి చంద్, సర్పంచ్ బోజ్జన్న,నాయకులు సురేంద్ర, ప్రతాప్,కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో దళిత ప్రాంతాల అభివృద్ధి





**పాలకొల్లు. మే 14.ప్రజాజ్యోతి (కొట్టి రామం)** వైసీపీ ప్రభుత్వం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుని వదిలేసిందని దళితులకు దళిత ప్రాంతాలకు వైసీపీ చేసిన అభివృద్ధి శూన్యమని దళిత ప్రాంతాలను కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి తో అభివృద్ధి చేస్తున్నదని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. మన రైతు %-% మన రామానాయుడు కార్యక్రమంలో భాగంగా బుధ వారం సాయంత్రం పోడూరు మండలం అప్పల చెరువు పెనుమదం గ్రామాలలో రూ. 182.27 లక్షల వ్యయం తో చేపట్టనున్న ఆరు పనులకుమంత్రి రామానాయుడుకూటమి నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు.
శంకుస్థాపనలు చేసిన అనంతరం పెనుమదం లంకవారి పేట వద్ద మంత్రి రామానాయుడు మాట్లాడుతూ తాను దళిత పక్షపాతినని ఎన్నికల ప్రచారంలో దళితులకు ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి పనులలో దళిత ప్రాంతాలలో ని పనులకు ప్రాతినిధ్యం ఇస్తూ అభివృద్ధి చేస్తున్నామన్నారు బండారు చెరువు ఆనభకాయల దిబ్బ, చిలకరత్న చెర్వు ప్రాంతాలకు ఎంతో అత్యవసరమైన వంతెన నిర్మాణానికి గత ఐదేళ్లలో వైసీపీ నాయకులు కొబ్బరికాయలు కొట్టారు కానీ పని ముందుకు జరగలేదు అన్నారు. ఈ మూడు ప్రాంతాల వాసులుకు ఇది దగ్గర దారి కాగా వాహనాలు వెళ్లే వీలులేక అయిదు కిలోమీటర్లు దూరం అదనముగా తిరిగి వెళు న్నారన్నారు. తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దళితులు పట్ల ఉన్న చిత్తశుద్ధితో ఇక్కడ వంతెన నిర్మాణానికి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.
అదేవిధంగా జగన్ ఐదేళ్ల పాలనలో రైతులకు మేలు జరిగే పనులు జరగకపోగా కాలువల నిర్వహణను గాలికి వదిలేసారని మంత్రి రామానాయుడు తెలిపారు. రైతు పక్షపాతిగా రైతాంగానికి మేలు చేకూరే అభివృద్ధి పనులను చేస్తూ చంద్రబాబు నాయుడు మంచి పాలన అందిస్తున్నారని అందుకు మీరంతా భవిష్యత్తులోనూ కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. అప్పనచెరువు గ్రామం పరిధిలో చర్చి దగ్గరలో 15 లక్షలతో గగ్గిపర్రు మైనర్ డ్రైన్ పై సి.సి. వాల్ నిర్మాణ పనులకు, పెనుమదం గ్రామం పరిధిలో ఎస్. ఆర్. ఆర్. పేట దగ్గరలో కాజ మేజర్ డ్రైన్ పై 11.36 లక్షలతో గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు, పశువుల ఆసుపత్రి దగ్గరలో 13.27 లక్షలతో పెనుమదం నెం.2 చానెల్ త్రవ్వ పనులు, లంక వారి పేట దగ్గరలో చించినాడ చానెల్ పై 82.70 లక్షలతో సి.సి. వాల్ నిర్మాణ పనులకు, మరో 19.94 లక్షలతో చించినాడ చానెల్ త్రవ్వ పనులకు లంకవారి పేట వద్ద రూ 40 లక్షలతో వంతెన నిర్మాణానికి మంత్రి రామానాయుడు శంకుస్థాపనలు చేశారు. గ్రామ సర్పంచ్ తానేటి బాబురావు, ఎంపీపీ సబ్బితి సుమంగళి, ఎంపీటీసీ మానేపల్లి శ్రీధర్, తహసీల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్, ఎంపీడీఓ జి మంగాదేవి మండల టిడిపి అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, పాలకొల్లు వాటర్ డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు పెనుమత్స రామభద్రరాజు, పెనుమదం నీటి సంఘం అధ్యక్షులు దేవరపు దొరబాబు, టిడిపి నాయకులు కడలి ఆంజనేయులు, బి శ్యాంబాబు నామవరపు రవికుమార్ బొంతు శ్రీను దొంగ రాంబాబు గుమ్మపు జగజ్జీవన్ రావు కోడి విజయభాస్కర్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మురళి నాయక్ కుటుంబానికి భారత దేశ ప్రజలు రుణపడి ఉంటారు

**ఎమ్మార్పీఎస్ నాయకులు స్వామి దాస్ మాదిగ**

**ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అగ్ని వీర్ మురళి నాయక్ కి ఘన నివాళులు**



**గుంతకల్లు మే 14 (ప్రజా జ్యోతి):** భారతదేశ కోసం అశువులు బాసిన అమరవీరుడు అగ్ని వీర్ మురళి నాయక్ ఆత్మకు శాంతి కలగాలని హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులు బుధవారం స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్లో క్యాండిల్స్ వెలిగించి మురళి నాయక్ నివాళులర్పించడం జరిగింది.భారతదేశ రక్షణ కోసం పాకిస్తాన్ పై జరిగిన యుద్ధంలో అసువులు బాసిన అమరుడు అగ్ని వీర్ మురళి నాయక్ భారతదేశం గర్వించే విధంగా ధైర్య సాహసాలు చూపి, ఉగ్రవాదుల గుండెల్లో సింహస్వప్నమై యుద్ధం చేసిన అగ్ని వీరుడు మురళి నాయక్ అమర హై మురళి నాయక్ జోహార్ మురళి నాయక్ కి జోహార్లు అర్పించా రు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవల్ స్వామిదాస్ మాదిగ, ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్,పౌర ప్రగతిశీల సంఘం నాయకులు తారకేష్, హరిత దివ్యంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు మోహన్ నాయక్ మాట్లాడుతూ దేశ రక్షణ కోస%శీ% ప్రాణాలు అర్పించిన యుద్ధ వీరుడు అగ్ని వీర్ మురళి నాయక్ భారతదేశం కోసం,భారత దేశాన్ని కాపాడడం కోసం పాకిస్తాన్ ఉగ్రవాదులకు, భారతదేశానికి మధ్య జరిగిన యుద్ధంలో అశు వులు బాసిన అమరుడు అగ్నివేర్ మురళి నాయక్ అంటూ ఆయనను కన్న తల్లిదండ్రులకు భారత దేశం యావత్తు రుణపడి ఉంటుందని,ఆ కుటుంబానికి భారతదేశం ఎల్లవేళలా అండగా ఉంటుందని భారత ప్రజలు ఆ కుటుంబానికి తోడుగా ఉంటారని ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగభగవంతుని ప్రార్థిస్తున్నా మన్నారుఈ కార్యక్రమంలో శంకరనంద గిరి స్వామి డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు కృష్ణయ్య,జూనియర్ కాలేజ్ లెక్చరర్,ఎమ్మార్పీఎస్ పట్టణ కార్యదర్శి,యునైటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ ఫోరం జాయింట్ సెక్రెటరీ డేనియల్, నాగన్న,ఎమ్మార్పీఎస్ మండల సహాయ కార్యదర్శి బడిశం నాగప్ప,ఆదినారాయ ణ,దంచర్ల ధనుంజయ, కెవిపిఎస్ నాయకులు వీరన్న, కసాపురం చిన్న ,జీవయ్య, సురేష్ పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపాధి సిబ్బందికి వేటు తప్పదు ఏపీ.వో. హెచ్చరిక.

**మే.14 ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ :** శంకర్ వలస కూలీల నివారణలో భాగంగా . కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం శ్రామికులకు ఒక వరమ. నీ ఆ వరాన్ని శ్రామికులకు అందజేయాలని.శ్రామికులు మూడు పూటలా తిండితిని ననాడే మనిషి మనశ్శాంతిగా ఉంటాడని ఏపీ వాస్తవాలను గుర్తు చేశారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని. అనంతగిరి మండలంలో ఉపాధి హామీ పథకం శాఖలో పనిచేస్తున్న సిబ్బంది క్రమశిక్షణతో వారి.వారి బాధ్యతలు నిర్వర్తించాలని.బుధవారం నాడు సిబ్బంది సమావేశం ఏర్పాటుచేసి తగుజాగ్రత్తలు సూచించారు. కొంతమంది సిబ్బంది పనితీరుపై అనేక ఫిర్యాదులు తో పాటు పత్రికలలో వార్తలు వస్తున్న సందర్భంలో.ఉన్నత అధికారుల నుండి కఠినమైన నిర్ణయాలు వెలువడే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఇకపై నుండి అవినీతి అక్రమాలపై ప్రజలు. ప్రజా ప్రతినిధులు తదితర వర్గాల నుండి ఫిర్యాదులు అందితే శాఖా పరంగా వేటు తప్పదని అధికారి హెచ్చరించారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని సిబ్బంది బాధ్యతతో ఉండాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ మే 14** ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులు తిరిగి రోగుల యోగక్షేమాలు అలాగే వైద్య సేవలు అందే తీరును నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్య సిబ్బంది పనితీరును పరిశీలించి ఏజెన్సీకి కేంద్రంగా ఉన్న బుట్టాయిగూడెం ఆసుపత్రిలో ప్రజానీకానికి మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఆస్పత్రి పై వచ్చిన పలు ఫిర్యాదులను నేరుగా పరిశీలించి మరోసారి పునరావృతం కాకుండా చూడాలని ఎమ్మెల్యే కోరారు. ఆసుపత్రిలోని పలు రికార్డులను పరిశీలించి రికార్డు వర్క్ లో నిర్లక్ష్యం వహించొద్దండి కోరారు. ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించిన నిధుల వివరాలపై ఆరా తీసి ఖర్చులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో ఆర్వో వాటర్ ప్లాంట్ మరమ్మతులు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య కార్మికులతో కాసేపు ముచ్చటించి వారికి అందాల్సిన జీతాల విషయాన్ని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి భారీ మోసం

**శృంగవరపుకోట ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర** 12-5-2025నా ఒక అమ్మాయికి ఆన్లైన్లో జాబ్ ఆఫర్లు ఉన్నాయి అని ఒక గుర్తు తెలియని వ్యక్తి ఆమెకు వాట్సాప్ ద్వారా షేర్ చాట్ లింక్ పంపి ఆమె నుండి, టాస్క్ చేయించి, డబ్బులు పడినట్లు మోసపూరితముగా చూపించి నారు. 4,17,000/-రూపాయలను మోసపురితం గా ఆమె ఖాతా నుండి కాజేసినట్లు వచ్చిన ఫిర్యాదు పై కేసు నామోదు చూసి దర్యాప్తు చేస్తున్నాము. ఇలాంటి మోసపూరిత లింక్ లు వచ్చినప్పుడు జాగ్రతగా ఉండాలనీ, వెంటనే స్పందించి డబ్బులు పోగొట్టుకోవద్దని పోలీసు వారు ప్రజాలను హెచ్చరిస్తున్నారు. ఆన్లైన్ ద్వారా జాబ్ చేసుకుంటూ డబ్బులు సంపాదించవచ్చు అని చెప్పే మాయమాటలను చూసి మోసపోవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు

## కర్నూలు సుశీల నేత్రాలయ వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం

## డాక్టర్.తోట చంద్రశేఖర్..

**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో పత్తికొండ శాసనసభ్యులు కె.యి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు టీడీపీ మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు ఆద్వర్యంలో స్థానిక గ్రామ టీడీపీ నాయకులు గ్రామ సర్పంచ్ ఓబులేసు,మాజీ ఎంపీపీ గురు స్వామి సమక్షంలో బుధవారం కర్నూలు సుశీల నేత్రాలయ వారి సౌజన్యంతో గ్రామ ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఉదయం 9 నుంచి 5 గంటల వరకు కొనసాగిన కంటి వైద్య శిబిరంలో 20 మంది శాస్త్ర చికిత్సకు ఎంపికైనట్లు డాక్టర్.తోట చంద్రశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు కంటి సమస్యలతో బాధ పడే వారికి పత్తికొండ ఎమ్మెల్యే కె.యి శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం సంతోషాకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ బి.చంద్రశేఖర్ బాలన్న,సంఘాల కృష్ణ,లక్ష్మణ్ స్వామి,ఏ.రంగస్వామి,మైరాముడు, సురేష్,చంద్ర,అంజి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెండేకల్ ఆర్ఎస్ గ్రామంలో దస్తగిరిస్వామి ఉరుసు మహొత్సవం




**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్ మెహబూబ్ సుభాహాని( దస్తగిరిస్వామి)(ర.జి )వారి 2వ ఉరుసు మహొత్సవము వేడుకలు గురువారం జరుగుతున్నట్లు గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు బుధవారం విలేకరులకు తెలిపారు.కావున భక్తదాలందరూ పూజా కార్యక్రమములో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులగుదురని వారు కోరారు.

## తలారి పరుశురాముడు తనయుడు గృహప్రవేశంకు హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు





**గుంతకల్లు మే 13 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని కసాపురం గ్రామంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవాలయం ధర్మకర్త తలారి పరుశురాముడు తనయుడు తలారి రామ్ చరణ్ తేజ గృహప్రవేశమునకు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 8వ తరం మునిమనుమడు నొస్సం బోట్లయ్య స్వామి,గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వారి సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు సతీమణి, కాల్వబుగ్గ శివ సాయి బాబా కావడి స్వామి, టిడిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు, ఏపీ రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివ యాదవ్, టిడిపి డాక్టర్ సెల్ అనంతపురం జిల్లా అధ్యక్షులు డాక్టర్ హిమబిందు,తెలుగుదేశం పార్టీ నాయకులు,బిజెపి నాయకులు, వైయస్సార్ సిపి గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి, వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రామలింగప్ప,పామిడి వీర వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు ఆర్డిఓ వన్ టౌన్ సిఐ,సబ్ రిజిస్టర్, ఆర్టీసీ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు, పట్టణ పత్రిక సోదరులు,పట్టణ పుర ప్రముఖులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## రైతు బజార్ లో అదనపు షెడ్ల నిర్మాణం కొరకు పరిశీలన







**నందిగామ, మే14 - ప్రజాజ్యోతి** నందిగామ పట్టణ రైతు బజార్లో ఆకుకూరలు అమ్మేవారికి షెడ్ల నిర్మాణం లేక వర్షాకాలం ఇబ్బందులు గురవుతున్న విషయం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య దృష్టికి తీసుకెళ్లిన రైతులు అనంతరం ఎమ్మెల్యే సౌమ్య ఆదేశాల మేరకు అధికారులు ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ డిఇ శేషగిరిరావు, ఏ ఈ ప్రసాద్ బుధవారం ఉదయం రైతు బజార్లో స్థల పరిశీలన చేశారు. వెన్ని షెడ్ల నిర్మాణం చేస్తే ఆకుకూరలు అమ్మే రైతులకు సరిపోతుందో ఆకుకూరల అమ్మే రైతులతో డి ఈ శేషగిరిరావు మాట్లాడారు. షెడ్ల నిర్మాణం అతి త్వరలో చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఈవో రవికుమార్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లను రద్దు చేయాలి.



**పోడూరు /ఆచంట.మే 14,ప్రజాజ్యోతి న్యూస్.** లేబర్ కోడ్ లు వల్ల కార్మికులు ఉద్యోగస్తులు అనేక రకాల ఇబ్బందులు ఎదురుకోబోతున్నారని కౌలు రైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేతా గోపాలన్ అన్నారు. బుధవారం సాయంత్రం ఆచంటలో ఈనెల 20వ తేదీన జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సమ్మె వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గోపాలన్ మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా సాధించుకున్న హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బడా కార్పొరేట్లకు బహుళ కంపెనీలకు అమ్ముడుపోయి కార్మికులకు అండగా ఉన్న అనేక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను నాశనానికి కేంద్ర ప్రభుత్వం పూనుకోవడం అతి దారుణమని మండిపడ్డారు. ప్రజాస్వామ్య దేశంలో కార్మికులు కర్షకులు ఉద్యోగస్తులు లేకుండా సమాజం ముందుకు పోదని, కేంద్ర ప్రభుత్వం ఇది గమనించకుండా కొద్దిమంది కోటీశ్వరుల కోసం లేబర్ కోడ్లను తీసుకురావడం హేతురహితమన్నారు. గతంలో కార్మికులు అనేక పోరాటాలు చేసిన తరువాత వ్యవసాయ నల్ల చట్టాలను వెనుకకు తీసుకున్నారని, కార్మికులు కూడా అదే ఉత్సాహంతో ఈనెల 20న జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కోట్లాదిమంది కార్మికులు కర్షకులు ఉద్యోగస్తులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బండి రంగారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసిరెడ్డి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కేతనాగాంజనేయులు, సిర్రా నరసింహమూర్తి, చొప్పల మోహన్, మన్నే బ్రహ్మయ్య, ఇళ్ల సత్యనారాయణ, కె వంశీ, మంగతాయారు, సత్యవతి, బేబీ కుమారి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 19 న తుగ్గలి శ్రీ చెన్నకేశవ ఆంజనేయ స్వామి భూములకు కౌలు వేలం

**ఈవో ఆర్ వీరయ్య**



**ప్రజా జ్యోతి తుగ్గలి :** మండల కేంద్రమైన తుగ్గలి శ్రీ చెన్నకేశవ ఆంజనేయ స్వామి వారి భూముల కౌలు సాగుకు ఈనెల 19న బహిరంగ వేలంలో కౌలుకు వేలం నిర్వహిస్తున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆర్ వీరయ్య బుధవారము విలేకరులకు తెలిపారు. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం శ్రీ చెన్నకేశవ ఆంజనేయస్వామి దేవాలయమునకు చెందిన ఈ క్రింది తెలిపిన షెడ్యూల్లో దాఖల భూములకు 19 న సోమవారము ఉదయం 11గంటలకు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ఆవరణం నందు బహిరంగ వేలంలో కౌలుకు వేలం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.767/1 సర్వే నెంబరులో 6.42 ఎకరాలు,767/2 సర్వేనెంబర్ లో 1. 54 ఎకరాలు,801 సర్వే నెంబర్లు 8.57 ఎకరాలు,13 సర్వే నెంబర్లు 20.72 ఎకరాలు,578/2 సర్వే నెంబర్లు లో 27.02 ఎకరాలను కౌలుకు వేలం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ వేళము హిందూ దేవాదాయ ధర్మాదాయ చట్టం 30/87 మేరకు నిర్వహించబడుతున్నట్లు వారి తెలిపారు. ప్రతి పాఠధా రుడు 5000 డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలన్నారు. డిపాజిట్ మొత్తము మూడవ సంవత్సరం కౌలు లో జమ చేసుకొనబడునన్నారు. దేవస్థానమునకు పాత బకాయి ఉన్నవారు గాని దేవస్థానం పై దావాలు వేసిన వారు కానీ పాటలో పాల్గొనకూడదన్నారు. కౌలు కాలము మూడు సంవత్సరములు 2025 నుండి 2028 సంవత్సరం వరకు ఉంటుందన్నారు. పైసరతులు అంగీకరించి సమ్మతించిన వారే వేలంపాటలో పాల్గొనాలని తక్కిన షరతులు వేలం పాట కాలమందు తెలపబడునున్నారు ఇతర వివరముల కొరకు దేవస్థానం కార్యాలయం నందు సంప్రదించాలని కార్యనిర్వాకధికారి వీరయ్య తెలిపారు.

# టార్గెట్ తో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి



**పోడూరు /ఆచంట.మే 14,ప్రజాజ్యోతి న్యూస్.** ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో టార్గెట్ విధానాన్ని పెట్టడంతో జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో మిల్లర్లు, కొన్ని చోట్ల రైతుసేవా కేంద్రాలు టార్గెట్ అయిపోయిందని చెప్పడంతో రైతులు ధాన్యం అమ్మే పరిస్థితి లేక తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు సమస్యలపై పాలకొల్లు, పోడూరు, ఆచంట మండలాల్లో బుధవారం పర్యటించి రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇంకా లక్షా యాభై వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం ఉందన్నారు. అనేక చోట్ల మిల్లర్లు టార్గెట్ అయిపోయిందని ధాన్యం దింపుకోవడం లేదని, కొన్ని చోట్ల రైతుసేవా కేంద్రాల్లో టార్గెట్ అయిపొయిందని రైతులు చెబుతున్నారన్నారు. ఒకప్రక్క వాతావరణం బాగోలేక పోవడంతో ఆరుగాలం కష్టం అయినకాడకి అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 1153 రకం ముక్కైపోతుందని మిల్లర్లు దింపుకోమని లేదంటే బస్తాకి 5 కేజీల ధాన్యం ఇవ్వాలని రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వాతావరణం బాగోలేని పరిస్థితుల్లో టార్గెట్ తో సంబంధం లేకుండా వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని సమస్యపై జిల్లా సివిల్ సప్లయ్ డి.యం టి.శివరామ ప్రసాద్ తో మాట్లాడామన్నారు. వారు మాట్లాడుతూ జిల్లాలో ఇంకా అరవై వేల టన్నులకు టార్గెట్ ఉందన్నారు. రైతులెవరూ ఆందోళన పడొద్దని,ప్రభుత్వం వెంటనే తగుచర్యలు తీసుకుని పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు. కౌలురైతులు కొండేటి సత్యనారాయణ, కొండేటి సురేష్,గుబ్బల నాగరాజు, కడలి శేకర్,కొండేటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ లాభాలకోసమే నాలుగు లేబర్ కోడ్లు మోడీ తెచ్చారు




**బద్వేల్ మే 14 (ప్రజా జ్యోతి న్యూస్)** కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లు రద్దుచేయాలని కనీస వేతనం 26 వేలు చెల్లించాలని కోరుతూ మే 20 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ బద్వేల్ పట్టణంలోని సిపిఐ కార్యాలయం జేవి భవనం నందు ఏఐటియుసి సిఐటియు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగసుబ్బారెడ్డి, మాట్లాడుతూ బ్రిటిష్ వాడితో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సైతం మోడీ మతోన్మాద ప్రభుత్వం భారతీయ కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోడ్లు తెచ్చిందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్ వల్ల కార్పొరేట్ల లాభాలు పెరిగి, కార్మికులు ఏ హక్కులు లేని బానిసలుగా మారిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్రానికి ముందుగాని, తర్వాత గాని వచ్చిన కార్మిక చట్టాలు ఏవి కూడా ఒకరి దయతో వచ్చినవి కాదని, వేలాదిమంది కార్మికులు తమ ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న హక్కులని గుర్తు చేశారు. 3 నల్ల చట్టలతో రైతులను, 4 లేబర్ కోడ్లతో కార్మికులను కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు కరోనా సంక్షోభాన్ని, ఉగ్రవాద సంక్షోభ పరిస్థితులను మోడీ మతోన్మాద ఎజెండాను అమలుపరిచేందుకు, కార్పొరేట్ శక్తులను సంతృప్తి పరిచేందుకు వాడుకుంటుందని విమర్శించారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలకు సమ్మెల ద్వారా కట్టడి చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకింగ్, ఎల్ఐసి, పోస్టల్, బిఎస్ఎన్ఎల్ పాల్గొంటున్నారని, ప్రభుత్వ పథకాలలో పనిచేసే ఉద్యోగులు, అసంఘటిత కార్మికులు అందరూ కూడా సమ్మెను బలపరచడం ద్వారా మోడీ కార్పొరేట్ మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే నాగేంద్రబాబు, షరీఫ్ ఏఐటియుసి ఏరియా ప్రధాన కార్యదర్శి పివి రమణ. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఇర్ల నాగేష్, సిఐటియు మున్సిపల్ యూనియన్ నాయకులు శివకుమార్. శ్యామ్. హరి .సత్య. రాజు తదితరులు పాల్గొన్నారు

## ఆణిముత్యాలుగా ఎదిగిన ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులు...

### ప్రశంసించిన జిల్లా కలెక్టర్...



**బాపట్ల మే 14 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ఉన్నత లక్ష్యాలతో భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ జె వెంకట మురళి సూచించారు. ప్రభుత్వ వసతి గృహాలలోని విద్యార్థులు ఆణిముత్యాలుగా ఎదిగారని జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన ఎస్సీ సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. ప్రభుత్వ వసతి గృహాలలోని విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం పరీక్షల్లో ప్రతిభ కనబరచడంతో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం వారికి జిల్లా కలెక్టర్ అవార్డులు, పతకాలను ప్రదానం చేశారు.రేపల్లె ప్రభుత్వ కళాశాల వసతి గృహంలో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థి సిహెచ్ బసవయ్య 973 మార్కులు సాధించినందుకు జిల్లా కలెక్టర్ బసవయ్యను బుధవారం సత్కరించారు. కళాశాల వసతి గృహాల కేటగిరిలో రాష్ట్రంలోనే ద్వితీయ స్థానం సాధించడంపై కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని మీ బంగారు జీవితానికి బాటలు వేసుకోవాలని తెలిపారు. విద్యార్థి బసవయ్యకు ప్రభుత్వం ప్రకటించిన 15 వేల రూపాయల బహుమతిని కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. 90 శాతానికి పైగా మార్కులు సాధించిన మొత్తం ఐదుగురు విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. జూనియర్ ఇంటర్మీడియట్ లో 90 శాతం పైగా మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో ద్వితీయ సంవత్సరంలో మరింత అధికంగా మార్కులు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు ప్రభుత్వ వసతి గృహాలలో ఉంటూ పదో తరగతి పరీక్షలు రాసి 85 శాతానికి మించి మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. చీరాల ఏ ఎస్ డబ్ల్యూ ఓ పరిధిలోని ఆరు వసతి గృహాలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన సహాయ ఎస్సీ సంక్షేమ అధికారి చిన్న సైదారెడ్డిని కలెక్టర్ అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి జె రాజదెబోరా, పర్యవేక్షకులు ఆంధ్ర శ్రీనివాసులు, ఏ ఎస్ డబ్ల్యూ లు తదితరులు పాల్గొన్నారు

## ధర్మవరం గ్రామంలో మురళీరాజు పర్యటన



**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గం జువ్వల అప్పారావు ని పలకరించిన మురళీరాజు ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో జువ్వల అప్పారావు ఇటీవల కాలంలో హార్ట్ స్టంట్ వేయించుకున్న కారణంగా వారిని పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు %ఆ% నరసాపురం పార్లమెంటు పరిశీలకులు%ఆ% ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో బొల్లు నాగేశ్వరరావు ,జువ్వల దొరబాబు ,పోకనాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# మైనారిటీల సంతుష్టీకరణ కోసం హిందూ దేవాలయాలపై వివక్ష

కాంగ్రెస్ ప్రభుత్వానికి భాగ్యలక్ష్మి అమ్మవారు కనబడలేదు!"

ఒవైసీ, మజ్లిస్ కు భయపడే సుందరీమణులను అమ్మవారి దేవాలయానికి తీసుకెళ్లలేదు.

బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్ : మిస్ వరల్డ్ పోటీ సందర్భంగా 109 దేశాల నుంచి హైదరాబాద్ కు వచ్చిన సుందరీమణులను చార్మినార్, లాడ్ బజార్, ఫలక్‌నుమా ప్యాలెస్‌లకు తీసుకెళ్లిన ప్రభుత్వం, అదే చార్మినార్ ప్రాంగణంలో ఉన్న భాగ్యలక్ష్మి దేవాలయాన్ని మాత్రం చూపించకపోవడం పట్ల బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం భారతీయ జనతా పార్టీ ? తెలంగాణ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ,ఒవైసీ, మజ్లిస్ పార్టీకి భయపడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విదేశీ అతిథులను, సుందరీమణులను భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి తీసుకెళ్లేందుకు ధైర్యం చేయలేకపోయారని ఎస్. కుమార్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హిందూ సంస్కృతి, ఆలయాల పట్ల ఉన్న చులకనభావం మరోసారి స్పష్టమైందన్నారు. గతంలో భాగ్యలక్ష్మి అమ్మవారిని స్వయంగా దర్శించుకుని ఆలయ విశిష్టతను కొనియాడిన రేవంత్ రెడ్డి, అంతేకాదు.. ఇతర పార్టీల నాయకులకు చాలెంజ్ విసిరిన ముఖ్యమంత్రి.. ఇప్పుడు మాత్రం ఆ ఆలయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడమే అందుకు నిదర్శనమన్నారు. అందమైన చారిత్రక కట్టడాలుగా చెబుతూ నిజాం పాలనపై ప్రశంసలు గుప్పించిన ప్రభుత్వం, నిజమైన చారిత్రక ప్రాధాన్యత కలిగిన భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని ఎందుకు దర్శించుకోలేదని ప్రశ్నించారు. కేవలం ఒక వర్గం ఓట్ల కోసం 80 శాతం హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందని ఎస్.కుమార్ మండిపడ్డారు. కాంగ్రెస్‌కు మజ్లిస్ పార్టీతో ఉన్న మైత్రితో, ఒవైసీ పట్ల ప్రేమను చూపిస్తూ తీసుకుంటున్న నిర్ణయాలే దీనికి కారణమన్నారు. మరోవైపు అమ్మవారికి ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం వస్తుందనే కారణంతో కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ పార్టీ నాయకులు ఇలా వ్యవహరించారని ఆరోపించారు.హిందూ దేవాలయాల పట్ల అసలు చిత్తశుద్ధి ఉంటే, మిస్ వరల్డ్ సుందరీమణులకు భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని చూపించి ఉండాల్సిందన్నారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం మిస్ వరల్డ్ పోటీల ద్వారా తెలంగాణకు ఆదాయం వస్తుందని చెప్పడం కూడా గతంలో పెట్టుబడుల పేరుతో చెప్పిన తప్పుడు హామీలాంటి గజిబిజి మాటలేనన్నారు. గతంలో అదే కాంగ్రెస్ నేతలు ఇతర ఈవెంట్లపై విమర్శలు చేసిన విషయం మరిచి, ఇప్పుడు అందాల పోటీలను మెచ్చుకుంటూ రాష్ట్ర ఖజానాకు డబ్బులు వస్తాయంటూ సమర్థించడం ద్వంద్వ వైఖరిని సూచిస్తున్నదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మైనారిటీ ఓట్ల కోసం, హిందూ దేవాలయాలను నిర్లక్ష్యం చేయడం వంటి కుట్రలతో నిర్ణయాలు తీసుకుంటూ కాంగ్రెస్ పార్టీ హిందువులను మరింత విభజించే ప్రయత్నం చేస్తోందని కుమార్ విమర్శించారు.

# పారదర్శకంగా కానిస్టేబుళ్ల బదిలీ

జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

పనిచేసే చోట ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలి.

ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సాధారణమే

29 మంది కానిస్టేబుళ్లకు కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ ఉత్తర్వులు జారీచేసిన ఎస్పీ



వనపర్తి : సాధారణ బదిలీలలో భాగంగా వనపర్తి జిల్లాలో వివిధ పోలీస్టేషన్ల నందు పనిచేస్తూ 5 సంవత్సరాల సర్వీసును పూర్తి చేసుకున్న 29 మందికానిస్టేబుళ్లకు సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్. కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మీరు కోరుకున్న చోటుకు పోస్టింగ్ ఇచ్చాం అధికారుల అంచనాలకు అనుగుణంగా పనిచేయాలని అనుభవాన్ని ఉపయోగించి పోలీసు సేవలు ప్రజలకు అందించాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో వివిధ పోలీస్టేషన్ల నందు పని చేస్తూ సుదీర్ఘకాలం ప్రజలకు సేవలు అందించిన అనుభవం ఉన్నదని, కష్టమైన పరిస్థితుల్లో కూడా ఉద్యోగం నిర్వహించి కానిస్టేబుళ్ళ మీ యొక్క పూర్తిస్థాయి అనుభవాన్ని ఉపయోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌజ్ అధికారి గారికి, జూనియర్స్ కు, తోటి సిబ్బందికి పనిలో సలహాలు ఇస్తూ ఆదర్శంగా ఉండాలని తెలిపారు. స్టేషన్ పరిధిలో జరిగే అసాంఘిక ,సంఘ వ్యతిరేక కార్యకలాపాలు గుర్తించి నిరోధించడంలో కృషి చేయడంలో ముందుండాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సాధారణం అని అన్నారు. మంచి ఆహార అలవాట్లు కలిగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, సమయం దొరికినప్పుడు వ్యాయామం చేయడం, యోగ చేయడం లాంటి అలవాట్లను అలవర్చు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు,, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, సూపరింటెంట్, ఇంతియాజ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# త్వరలో కేసీఆర్ సీఎం



హైదరాబాద్ : త్వరలో మా పార్టీ వారు ముఖ్యమంత్రి అవుతారని అవుతారని ఎవరైనా చెప్పుకుంటారు. కానీ పక్క పార్టీ వాళ్లు కేసీఆర్ సీఎం అవుతారని చెప్పడం కష్టం. తెలంగాణ బీజేపీ నేతలు మాత్రం అలాంటి ప్రకటనలు చేస్తూంటారు. త్వరలో కేసీఆర్ సీఎం అవుతారని మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పార్టీ ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టి ప్రకటించారు. త్వరలో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ లో విలీనం అవుతుందని.. రేవంత్ ను తప్పించి.. సీఎంగా కేసీఆర్ ను నియమిస్తారని ఆయన జోస్యం చెప్పారు. ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తనకు ఉన్న సమాచారం ఏమిటో కూడా చెప్పారు. మంగళవారం బీఆర్ఎస్ ముఖ్య నేత హరీష్ రావు ప్రెస్ మీట్ లో కొన్ని విషయాలపై ప్రత్యేకంగా మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత విబేధాలు లేవన్నారు. కేసీఆర్ మాటే తన బాట అని స్పష్టం చేశారు. కేటీఆర్ కు పార్టీ నాయకత్వ పగ్గాలు అప్పగించినా తాను స్వాగతిస్తానని చెప్పారు. హరీష్ రావు సొంత పార్టీ పెట్టబోతున్నారని లేకపోతే పార్టీ మారుతారని ఇటీవల ప్రచారం జరుగుతూండటంతో ఆయన ఈ వివరణ ఇచ్చారు. ఇలా వివరణ ఇవ్వడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య డీల్ కుదిరిందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ కు అనిపించింది. అందుకే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్ లో బీఆర్ఎస్ విలీనం ముహూర్తం ఖరారు అయిందని స్టేట్ మెంట్ ఇచ్చారు. జూన్ రెండో తేదీన లేదా డిసెంబర్ లో విలీనం ఉంటుందని తర్వాత కేసీఆర్ సీఎంగా ప్రమాణం చేస్తారన్నారు. రేవంత్ రెడ్డి మార్పు ఖాయమని చెప్పుకొచ్చారు బీజేపీ నేతల మాటల్లో లాజిక్ ఉన్నా లేకపోయినా ఈ విలీనం అనే మాట కాస్త నమ్మశక్యంగా లేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ విలీనం చేసే ఆలోచన ఉన్నట్లయితే .. ఇటీవల భారీగా ఖర్చు పెట్టుకుని రజతోత్సవ వేడుకలు నిర్వహించాల్సిన అవసరం ఉండేది కాదని అంటున్నారు. ఇప్పటికిప్పుడు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ ఉందని కూడా అనుకోలేరని.. ఇలాంటి సమయంలో పార్టీని విలీనం చేస్తారని బీజేపీ నేతలు ఎలా అనుకుంటారన్న ప్రశ్నలు వస్తున్నాయి.మరో వైపు కాంగ్రెస్ పార్టీ నేతలు ఏమైనా బీఆర్ఎస్ విలీనం అంటూ జరిగితే అది బీజేపీలోనేనని అంటున్నారు. అందుకే ఇప్పుడు వారు బీజేపీపై ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని చెబుతున్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీ నేతలు మాత్రం రెండు జాతీయ పార్టీలకు కాలం చెల్లిందని.. తెలంగాణలో తెలంగాణ పార్టీ తప్ప మరో దానికి చోటు లేదని అంటున్నారు. అయితే మైండ్ గేమ్‌లను మాత్రం జోరుగా చేసుకుంటున్నారు.

# పేదల గుడిసెలు కూల్చేస్తారా



హైదరాబాద్ : మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ వరంగల్, ములుగు జిల్లాల పర్యటనకు రానున్నారని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రజాగ్రహానికి గురిచేస్తున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుల్డోజర్ కంపెనీల తో రహస్య ఒప్పందం ఉందా? అని రాహుల్ గాంధీని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.రోజువారీ కూలి పనులు చేసుకుని జీవించే నిరుపేద ప్రజల ఇండ్లతో పాటు వారి జీవనోపాధిని నాశనం చేయడానికి నిరంతర ప్రయత్నం చేయడానికి కారణం ఏంటి ? వరంగల్‌లో కూల్చివేతలు ఎందుకు జరుగుతున్నాయని రాహుల్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. ఈరోజు మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించే మార్గాన్ని 'అందం'గా చేయడానికి అని ప్రజలు చెబుతున్నారు. అలాంటి చర్యలు చేస్తున్న మీ కాంగ్రెస్ నేతలు మీరు ప్రజా పాలన అని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడానికి సిగ్గుపడాలంటూ ఘాటుగా స్పందించారు. రాజభవనాలలో విలాసవంతమైన విందులు, మరోవైపు 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు చేశారు. బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు. పేదల జీవితాలను బుల్డోజర్ల కింద ఎందుకు నలిపేయాల్సి వచ్చింది?. మీ సిగ్గులేని కాంగ్రెస్ ప్రభుత్వం మేం అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేటీఆర్ షేర్ చేసిన వీడియోలో ఏముందంటే.. రోడ్డు పక్కన ఉన్న పేదల గుడిసెలు, వారి చిన్న చిన్న షాపులను సిబ్బంది తొలగిస్తున్నారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ లో పాల్గొనే అందగత్తెలు నేడు వరంగల్ జిల్లాకు రానున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వెయ్యి స్తంభాల గుడి, రామప్ప టెంపుల్ లాంటి ప్రముఖ కట్టడాలను వారు సందర్శించనున్నారు. దాంతో తమ లాంటి పేదలకు నష్టం కలిగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. వారెవరో విదేశాల నుంచి అందగత్తెలు వస్తే మాకు అన్యాయం ఎందుకు చేస్తారు. మా పొట్ట ఎందుకు కొడుతున్నారు. కాంగ్రెస్ కు ఓట్లు వేసింది మేమూ, లేక మిస్ వరల్డ్ అందగత్తెలు వచ్చి ఓట్లు వేశారా అని కొందరు పేదలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

నల్గొండ : ధాన్యం సేకరణలో జాప్యం జరగకుండా రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ లు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు కొండమల్లేపల్లి మండలం చిన్నఅడిశేర్లపల్లి లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ లారీల సమస్య ఉందని తెలుసుకొని ప్రతిరోజు ఆరు లారీలు ఏర్పాటు చేసి వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లే మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె ధాన్యం తేమ శాతాన్ని, సౌకర్యాలను, తాలు, తరుగును పరిశీలించారు. అంతేకాక రికార్డుల నిర్వహణ సైతం పరిశీలించారు. శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ లారీ కాంట్రాక్టర్ సరైన సమయంలో లారీలు పంపే విధంగా ఆదేశించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.

## నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



జగిత్యాల : జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని స్పీడ్ అప్ వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం జగిత్యాల, జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ ఏఎంసీ , మోరపల్లి,బాలపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చశారు.కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. వడగళ్ల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అందుబాటులో టార్పులిన్ కవర్లు ఉండాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం ను వెంటనే మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలిస్తున్నామని, ప్రతిరోజు మిల్లులకు , రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని తెలిపారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హమాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు ఆదేశించారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్,డిఎస్ఒ డిఎం,తహసిల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20 న జరుగబోయే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

సమ్మె పోస్టర్ ను ఆవిష్కరించిన హమాలి వర్కర్స్ ఏఐటియూసి నేతలు



కోరుట్ల : స్వాతంత్రం నాకు పూర్వం బ్రిటిష్ పాలకులతో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోదీ ప్రభుత్వం నాలుగు కోడలుగా విభజించి కార్పొరేట్ సంస్థల యజమానులకు అనుకూలంగా మార్చటాన్ని వ్యతిరేకిస్తూ భారతదేశంలోని జాతీయ రాష్ట్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 20 తారీకు లో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా అసంఘటిత రంగంలోని సివిల్ సప్లై హమాలీ, గోదం హమాలి, వ్యవసాయ మార్కెట్ హమాలి, బజార్ హమాలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు పిలుపు నిచ్చారు. ఈ మేరకు బుధవారం రోజున కోరుట్ల, మెట్ పల్లి డివిజన్ కేంద్రంలోని సివిల్ సప్లై బియ్యం గోదాముల వద్ద హమాలీ కార్మికులచే దేశ వ్యాప్త సమ్మె పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుతారి రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రెండుసార్లు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని అంబానీ, ఆదాని లాంటి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్పే విధానాన్ని పార్లమెంట్లో అమలు చేయకుండా కార్మిక సంఘాలు నిరోధిస్తున్నాయి. ఈ చట్టాలు అమల్లోకి వస్తే 8 గంటలకు బదులు 12 గంటలు పని చేయాలని సామాజిక భద్రత లేకుండా పోతుందని వేతనాలు పెంచకుండా సమ్మెలు నివారించడానికి యజమానులకు ఉపయోగపడుతుందని అన్నారు.. దేశంలోని ఉద్యోగ కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నందున వెంటనే ఈ నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని దేశవ్యాప్త సమ్మెను జయప్రద చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు రమేష్, నరసయ్య, ఇస్తారు రాజు, హమాలి కార్మికులు పాల్గొన్నారు

## వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి

వనపర్తి : పెద్ద మందడి మండలం, అమ్మపల్లి బండకాడిపల్లి తండా కి చెందిన జరిగిన పాత్లవత్ గోవింద నాయక్ కుమారుడు శ్రీను నాయక్ ఉ లావణ్య వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి . నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు. పెద్ద మందడి గ్రామానికి చెందిన కదుకుంట్ల అంజనేయులు కుమారుడు వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# డయాబెటిస్‌ను కంట్రోల్‌లో ఉంచే ఈజీ ఎక్సర్‌సైజెస్!



మధుమేహం, డయాబెటిక్, షుగర్.. పేరు ఏదైనా సరే ఇప్పుడు ఇది ఒక సాధారణ అనారోగ్య సమస్యగా మారిపోయింది. ప్రతి పది మందిలో సుమారు 8 మంది రక్తంలో చక్కెర వ్యాధితో ఇబ్బందిపడుతున్నారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా మధుమేహం చాప కింద నీరులా చాలా మందిని వెంటాడుతోంది. షుగర్ బాధితులు ఏది తినాలన్నా భయపడాల్సిన పరిస్థితి. ఎందుకంటే.. శరీరంలో షుగర్ లెవల్స్ పెరిగితే అది తీవ్ర అనారోగ్యానికి దారి తీస్తుంది. అందుకే డయాబెటిక్ బాధితులు సమతుల్య జీవనశైలి పాటింటాలి. పోషకాహారం తీసుకోవాలి, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ.. రోజూ మెడిసిన్ తీసుకోవాల్సి ఉంటుంది.

వాకింగ్: డయాబెటిస్‌ను కంట్రోల్‌లో ఉంచడంలో వాకింగ్ ఎంతో దోహదం చేస్తుంది. రెగ్యులర్ గా వాకింగ్ చేయడం వలన గుండె పనితీరు మెరుగవుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. పైగా వాకింగ్ అనేది చాలా సులభమైన ఎక్సర్‌సైజ్. వాకింగ్ చేయడానికి ఎలాంటి సాధనాలు అవసరం లేదు. ఎక్కువగా కష్టపడాల్సిన అవసరం కూడా లేదు. ఇది కండరాలను స్ట్రాంగ్‌గా చేస్తుంది. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది.


స్ట్రెంత్ ట్రైనింగ్: స్ట్రెంత్ ట్రైనింగ్ వలన కండరాలు బలంగా ఉంటాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపర్చడంలో ఇది ఎంతో దోహదం చేస్తుంది. శరీర బరువు నియంత్రణలో ఉంటుంది. స్ట్రెంత్ ట్రెయినింగ్ లేదా రెసిస్టెన్స్ ట్రెయినింగ్ అంటే వెయిట్స్‌ని లిఫ్ట్ చేయడం. రెగ్యులర్‌గా వెయిట్ ట్రెయినింగ్ చేసే వాళ్ళకి హార్ట్ డిసీజ్, కాన్సర్ డెవలప్ అయ్యే రిస్క్ తక్కువగా ఉంటుందట.

స్విమ్మింగ్: ఇది ఒక అద్భుతమైన ఏరోబిక్ వ్యాయామం. ఇది మొత్తం శరీరానికి ఒకేసారి ఎక్సర్ సైజ్ అవుతుంది. అందుకే ఈత ఒక ఫుల్ బాడీ వర్కౌట్ అంటారు.. డయాబెటిస్‌ను కంట్రోల్‌లో ఉంచడంలో ఇది ఎంతగానో దోహదం చేస్తుంది. దీని వలన గుండె పనితీరు మెరుగవుతుంది. ఈత కొట్టడం వల్ల శరీర కండరాలు బలపడతాయి. మీ శరీర ఫిట్‌నెస్ మెరుగుపడుతుంది. ఇది బరువును నియంత్రించడంలో కూడా ప్రభావవంతంగా ఉంటుంది.

సైక్లింగ్: సైక్లింగ్ చేయడం వలన గుండె పనితీరు మెరుగవుతుంది, కాళ్లు ధృడంగా ఉంటాయి. బ్లడ్ షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచడంలో ఇది ఎంతో దోహదం చేస్తుంది. సైకిల్ తొక్కడం వల్ల ఎముకలు, కండరాలు బలోపేతం అవుతాయి. నెలసరి నొప్పులు తగ్గుతాయి. కీళ్ల నొప్పులను తగ్గించడం, ఆర్థరైటిస్ వంటి సమస్యలను తగ్గించడం సైకిల్ తొక్కడం వల్ల కలిగే ఉపయోగాలు.

యోగా: యోగా చేయడం వలన ఫ్లెక్సిబిలిటీ మెరుగవుతుంది, ఒత్తిడి తగ్గుతుంది. దీని వలన రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగవుతాయి. యోగా చేయడం వల్ల శరీరానికి నూతనోత్సాహం కలుగుతుంది. ఒత్తిడిని తగ్గించి ప్రశాంతంగా వుండేట్లు చేస్తుంది. యోగా చేయడం వల్ల రక్తపోటు కూడా అదుపులో వుంటుంది. ఆరోగ్యకరమైన జీవితానికి యోగా ఎంతో సహాయపడుతుంది.

# భోజనం తర్వాత రోజు రెండు యాలకులు తింటే..!



యాలకులు భారతీయ వంటకాలలో అత్యంత విరివిగా ఉపయోగించే సుగంధ ద్రవ్యాలలో ఒకటి. యాలకులు రుచికరమైనవి మాత్రమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. ప్రతి రోజూ రెండు యాలకులు తినడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్యకరమైన లాభాలు అందవచ్చు. యాలకులు యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, మరియు డిటాక్సిఫైయింగ్ లక్షణాలు కలిగి ఉండటం వల్ల శరీరాన్ని రక్షించడంలో మరియు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. యాలకులలో ఉన్నటువంటి ఆల్కలైన్ ప్రభావం వలన ఎసిడిటీ తగ్గుతుంది, ఛాతిలో నొప్పి, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. యాంటీ ఆక్సిడెంట్లు, యాలకులలో పుష్కలంగా ఉంటాయి. దీని వలన కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి,గుండె పనితీరు మెరుగవుతుంది. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. యాలకులను రెగ్యులర్‌గా తీసుకోవడం వలన కేలరీలు కరిగిపోతాయి, జీర్ణశక్తి పెరుగుతుంది. శరీర బరువు నియంత్రణలో ఉంచడంలో సహాయపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు యాలకులలో సమృద్ధిగా ఉండటం వలన రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు స్థిరంగా ఉంటాయి. భోజనం తర్వాత యాలకులు నమలడం వలన నరాలకు మంచి విశ్రాంతి లభిస్తుంది, ఒత్తిడి తగ్గుతుంది. దీని వల మంచి నిద్ర కలుగుతుంది. యాలకులలోని యాంటీమైక్రోబాక్టీరియల్ గుణాల వలన ఓరల్ బాక్టీరీయాతో పోరాడే శక్తి లభిస్తుంది, దీని వలన తాజా శ్వాస లభిస్తుంది. యాలకులు తినడం వల్ల మూడ్ మెరుగుపడుతుంది. యాలకులు శరీర జీవక్రియలను నెమ్మదిగా పెంచుతాయి. రోజు రెండు యాలకులు తినడం వలన జీర్ణ ఎంజైముల ఉత్పత్తి పెరుగుతుంది. కడుపు ఉబ్బరం, ఎసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. వీటిలో ఉండే థర్మోజెనిక్ గుణాలు శరీరంలో క్యాలరీలను సమర్థంగా కరిగించేస్తాయి. రాత్రివేళ యాలకులు తింటే బరువు తగ్గడానికి దోహదపడతాయి. యాలకులు చర్మం, జుట్టు విషయంలోనూ మేలుచేస్తాయి. వీటిలో ఉండే యాంటి ఆక్సిడెంట్లు రక్త సరఫరాను మెరుగుపరుస్తాయి. దీంతో చర్మం మెరిసేలా కాంతివంతంగా తయారవుతుంది. యాంటి బ్యాక్టీరియల్ గుణాలు మొటిమలపై పోరాడతాయి. యాలకుల్లో ఉండే పోషకాలు జుట్టును బలంగా చేస్తాయి. చుండ్రును నివారిస్తాయి.

# గుమ్మడికాయ బెనిఫిట్స్ తెలిస్తే అస్సలు వదలరు!



గుమ్మడికాయ ఈ పేరు చెప్పగానే చాలా మందికి దిష్టి కోసం వాడుతారని గుర్తుకు వస్తుంది. చాలా మంది ఈ గుమ్మడి కాయను గుమ్మానికి వేలాడదీస్తుంటారు. అలాగే కొందరు వడియాలు, హల్వ వంటివి తయారు చేస్తుంటారు. అయితే, ఈ గుమ్మడి కాయ తినటం వల్ల ఊహించని లాభాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరంలోని వ్యర్థాలను తొలగించడానికి బూడిద గుమ్మడికాయ అద్భుతంగా పనిచేస్తుంది.గుమ్మడికాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. వివిధ రకాల సమస్యలను సులువుగా తొలగిస్తుంది. గుమ్మడికాయలో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండటం వలన జీర్ణశక్తి పెరుగుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. గుమ్మడికాయలో కేలరీలు తక్కువగా, ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీని వలన శరీర బరువు నియంత్రణలో ఉంటుంది. గుమ్మడికాయను తరచూ డైట్‌లో చేర్చుకోవడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. గుమ్మడికాయలో విటమిన్లు ఎ,సి, ఈ, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. గుమ్మడికాయలో విటమిన్ ఎ కంటెంట్ అధికంగా ఉంటుంది. దీని వలన కంటి ఆరోగ్యం మెరుగవుతుంది, వయస్సు సంబంధిత కంటి సమస్యలు తగ్గుతాయి. యాంటీ ఆక్సిడెంట్లు, బీటా కెరోటిన్లు గుమ్మడికాయలో అధికంగా ఉంటాయి. దీని వలన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఫైబర్, పొటాషియం మరియు విటమిన్ సి కంటెంట్ గుమ్మడికాయలో అధికంగా ఉంటుంది. దీని వలన గుండె పనితీరు మెరుగవుతుంది, రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. గుమ్మడికాయలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, బీటా కెరోటీన్ ఎక్కువగా ఉంటాయి. గుమ్మడికాయ తినడం వల్ల కణాల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. గుమ్మడికాయను తినడం వల్ల సెరోటోనిన్, మెలటోనిన్ ఉత్పత్తి అవుతాయి. ఇవి నిద్ర నాణ్యతను పెంచుతాయి. గుమ్మడికాయ తింటే నిద్రలేమి ఉండదు. గుమ్మడికాయలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడంలో సాయపడతాయి. గుమ్మడికాయలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇమ్యూనిటీని పెంచడంలో సహాయపడుతుంది. ఇన్ఫెక్షన్స్ నుంచి దూరంగా ఉంచుతుంది. గుమ్మడికాయ తింటే చర్మం ముడతలు తగ్గుతాయి.


## తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆరోగ్యం..

# రోజూ పరగడుపున తీసుకోవడం మర్చిపోకండి!



పసుపు నెయ్యి కలిపి తినడం వల్ల ఎన్ని లాభాలో తెలుసా..? పసుపును ఈ ఒక్క వస్తువుతో ఖాళీ కడుపుతో తినడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. మనం ఉదయం ఖాళీ కడుపుతో తీసుకునే కొన్ని ఆహారాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. పసుపు రుచికి మాత్రమే కాదు.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అలాగే నెయ్యి వంటలకు రుచిని ఇస్తుంది. ఈ రెండింటినీ కలిపి ప్రతి రోజు ఖాళీ కడుపుతో తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మేలు. ఉదయం ఒక చెంచా నెయ్యి, కొంత సేంద్రీయ పసుపుతో రోజును ప్రారంభించడం వల్ల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. నెయ్యి జీర్ణవ్యవస్థను మెరుగ్గా ఉంచుతుంది. కడుపులోని లోపలి పొరను రక్షిస్తుంది. ఇది పిత్తరసం ఉత్పత్తిని పెంచుతుంది. పసుపు ఆహారాన్ని సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. దీనివల్ల గ్యాస్, ఉబ్బరం సమస్యలు తగ్గుతాయి. చాలా మందికి కీళ్ల నొప్పులు సాధారణ సమస్యగా మారాయి. దీనికి సహజమైన పరిష్కారంగా నెయ్యి, పసుపు మిశ్రమం ఉపయోగపడుతుంది. ఈ మిశ్రమం కీళ్ల మధ్య ఏర్పడే ఘర్షణను తగ్గించి నొప్పిని తక్కువ చేస్తుంది. నెయ్యి సహజ నూనెలా పనిచేసి కీళ్ల కదలికను సులభతరం చేస్తుంది. అంతేకాకుండా నెయ్యి ద్వారా విటమిన్ డీ శరీరంలో బాగా శోషించబడుతుంది. పసుపులో ఉండే కర్కుమిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ గుణం కీళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీని వల్ల శరీరంలోని వాపు తగ్గి కీళ్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీర శ్రమ తక్కువగా ఉండటం, పోషకాహార లోపం వల్ల ఎముకలు బలహీనంగా మారుతాయి. దీనివల్ల అంతర్గతంగా మంటలు పెరుగుతాయి. ఈ సమయంలో ఖాళీ కడుపుతో నెయ్యి పసుపు మిశ్రమం తినడం వల్ల మంటలు తగ్గుతాయి. ఇందులో బ్యూటిరేట్ అనే ఫ్యాటీ యాసిడ్ మంటను నియంత్రిస్తుంది. పసుపులోని కర్కుమిన్ శరీర అవయవాలలో ఏర్పడే ఇన్ఫ్లమేటరీ కణాల ఉత్పత్తిని తగ్గిస్తుంది. పసుపు, నెయ్యితో కలిపి తినడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. నెయ్యిలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది శ్లేష్మ పొరలను రక్షిస్తుంది. పసుపు యాంటీవైరల్, యాంటీబాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలతో రోగాల నుండి రక్షణ కలిగిస్తుంది. నెయ్యి, పసుపు కలయిక నాడీ వ్యవస్థపై ప్రశాంతంగా పనిచేస్తుంది. నెయ్యిలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం సెరోటోనిన్‌గా మారి నిద్ర నియంత్రణలో సహాయపడుతుంది. అలాగే, పసుపులో ఉండే కర్కుమిన్ మెదడులో ఏర్పడే వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ రెండింటి కలయిక శరీరాన్ని ప్రశాంతంగా ఉంచి నాణ్యమైన నిద్రకు తోడ్పడుతుంది.

# చూయింగ్ గమ్ నమిలే అలవాటుందా..?



ఈ రోజుల్లో చాలా మంది చూయింగ్ గమ్ నమలడం అలవాటు చేసుకుంటున్నారు.. కానీ దానిని నమలడం ఆరోగ్యానికి ఎంత ప్రమాదకరమో మీకు తెలుసా..? అవును.. ఇది ప్లాస్టిక్ లాగానే సింథటిక్ పదార్థాలను కలిగి ఉంటుంది. అయితే, వాటిని తినడానికి సురక్షితమైనవిగా భావిస్తారు.. వాటిని మింగకూడదు. ఇవి నమలడానికి మాత్రమే తయారు చేయబడ్డాయని నిపుణులు చెబుతున్నారు.

చూయింగ్ గమ్.. ఈ రోజుల్లో గమ్‌ను చాలా మంది నమలడానికి ఇష్టపడతున్నారు. ఇది ఓ రొటీన్ అలవాటు కూడా.. కొంతమందికి ఇది మౌత్ ఫ్రెషనర్.. మరికొందరికి ఇది తీపిని కలిగిస్తుంది.. కానీ మీకు కూడా చూయింగ్ గమ్ నమలడం అలవాటు ఉంటే జాగ్రత్తగా ఉండాలంటున్నారు వైద్య నిపుణులు.. చూయింగ్ గమ్ తినడం ఆరోగ్యానికి హానికరమని పేర్కొంటున్నారు. ఇది ప్లాస్టిక్ లాగానే సింథటిక్ పదార్థాలను కలిగి ఉంటుంది. అయితే, దీనిని చాలా మంది సురక్షితమైనవిగా భావిస్తారు.. కానీ.. దాని సారాన్ని మింగకూడదు. ఇవి నమలడానికి మాత్రమే తయారు చేయబడ్డాయని నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి చూయింగ్ గమ్ ఒక సాగే, జిగురు పదార్థం.. నమలడానికి రూపొందించబడింది. కానీ మ్రింగడానికి కాదు. ఆధునిక చూయింగ్ గమ్.. గమ్ బేస్, స్వీటెనర్లు, రుచులు.. రంగులతో కూడి ఉంటుంది. ఇది మరింత హానికరం.


## బిజినెస్

### కేంద్రానికి ఆర్‌బిఐ భారీ డివిడెండ్?



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఖజానాను ఖాళీ చేసే పనిలో మోడీ సర్కార్ పడినట్లు తెలుస్తోంది. గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25కుగాను కేంద్రానికి ఏకంగా రూ.2.25 లక్షల కోట్ల నుంచి రూ.2.75 లక్షల కోట్లు డివిడెండ్ చెల్లించేందుకు ఆర్‌బిఐ సిద్ధం అవుతోందని టైమ్స్ ఓ కథనంలో వెల్లడించింది. ఈ భారీ డివిడెండ్‌ను ప్రస్తుత నెలలోనే ప్రకటించనుందని ఆర్థికవేత్తలు, విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గతేడాది రూ.2.10 లక్షల కోట్ల డివిడెండ్ అందించింది. ఈసారి దానిని మరింత పెంచనుందనే అంచనాలు వెలుపడుతున్నాయి. ఈ మొత్తం చెల్లిస్తే ఆర్థిక సంవత్సరం 2025-26 కోసం వార్షిక బడ్జెట్‌లో అంచనా వేసిన రూ. 2.2 లక్షల కోట్లు మించిపోతుంది. రూపాయి మారక విలువను కాపాడేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల రికార్డు స్థాయిలో డాలర్ అమ్మకాలు చేపట్టింది. 2024 సెప్టెంబర్ ముగింపు నాటికి భారత్ వద్ద రికార్డ్ స్థాయిలో 704 బిలియన్ డాలర్ల విదేశీ మారకం నిల్వలున్నాయి. కాగా.. 2024 ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి 2025 మధ్య రికార్డ్ స్థాయిలో 371.6 బిలియన్ డాలర్లను విక్రయించిందని అంచనా. పెద్ద ఎత్తున నగదు లభ్యత కార్యకలాపాలు చేపట్టింది. ఈ నిధులు కేంద్ర ప్రభుత్వానికి ఆర్థిక లోటును తగ్గిస్థాయని, ప్రభుత్వ వ్యయం, బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని సైతం పెంచుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

### త్వరలో లాంచ్ కాబోయే ఈవీ కార్లు ఇవే!



ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ అమాంతం పెరుగుతుంది. చాలా దేశాల్లో క్రూడ్ ఆయిల్ వినియోగాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం ఈవీ వాహనాలపై ప్రత్యేక సబ్సిడీలను అందిస్తున్నాయి. అయితే ఈవీ వాహనాల్లో స్కూటర్లు ఎక్కువ ప్రజాదరణ పొందినా ఇటీవల కాలంలో ఈవీ కార్ల కొనుగోలు కూడా భారీగా పెరుగుతున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల విభాగం రోజురోజుకూ వృద్ధి చెందుతుం ది. అగ్రశ్రేణి కార్ల తయారీ సంస్థలన్నీ ఐసీఈ నుంచి నుండి ఈవీ వాహనాలవైపు వేగంగా మారుతున్నారు. కియా, మహీంద్రా, మారుతి సుజుకి, టాటా ఎంజీ వంటి కంపెనీలు కొత్త కార్లను లాంచ్ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కియా క్లావిస్ ఈవీ: కియా క్లావిస్ ఈవీ త్వరలో లాంచ్ కానుంది. కియా కంపెనీ ఇప్పటికే ఈ మోడల్ ఇంధన వెర్షన్‌ను ప్రవేశపెట్టింది. ఈ మోడల్‌లో భవిష్యత్‌లో ఈవీ వెర్షన్ లాంచ్ కానుందని నిపుణులు చెబుతన్నారు. ఈ మోడల్ హాట్ సెల్లింగ్ ఉత్పత్తిగా ఉంది. క్రెటా ఎలక్ట్రిక్ నుండి చాలా కీలకమైన హార్డ్‌వేర్‌ను తీసుకుంటుందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి మోడల్ రెండు బ్యాటరీ కాన్ఫిగరేషన్‌లలో అందించే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నారు. ఎంజీ ఎం9: భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో ప్రదర్శించిన జేఎస్‌డబ్ల్యూ ఎంజీ ఎం9ని భారత మార్కెట్‌కు త్వరలో తీసుకురానుంది. ఎంజీ ప్రీమియం శ్రేణిలో ఉన్న ఈ కారు 90 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వస్తుంది. అలాగే ఈ కారును ఓ సారి ఛార్జ్ చేస్తే దాదాపు 430 కి.మీ. మైలేజ్ అందిస్తుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు.
మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్‌ఓ : మహీంద్రా కంపెనీ ఎక్స్‌యూవీ 3 ఎక్స్‌ఓ కారును ఈవీ వెర్షనలో త్వరలో లాంచ్ చేయనుంది. ఈ కారు 2025 చివర్లో మార్కెట్‌లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఈ లాంచ్ గురించి కంపెనీ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. అధికారికంగా లాంచ్ అయిన తర్వాత, ఈ మోడల్ టాటా పంచ్ ఈవీకు నేరుగా పోటీగా ఉంటుందని నివేదికలు వెల్లడిస్తున్నాయి.

# భారతీయుల దెబ్బకు టర్కీ
# అజర్‌బైజాన్ విలవిల!




"చెరపకురా చెడేవు.." అంటారు మన పెద్దలు. ఇప్పుడు ఇదే సామెతను టర్కీస్‌లో గుర్తు చేసుకుంటోంది ఆ దేశం. భారతదేశంపై దాడికి పాకిస్తాన్‌కు ఆయుధాలు అందించిన టర్కీని.. కోలుకోలేని దెబ్బతిస్తున్నారు భారతీయులు. బాయ్‌కాట్ టర్కీ అంటూ టూరిజంతోపాటు వస్తువులను కూడా బహిష్కరిస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టర్కీకి భారతీయుల బాయ్‌కాట్ నిర్ణయం పిడుగులా మారింది. "చెరపకురా చెడేవు.." అంటారు మన పెద్దలు. ఇప్పుడు ఇదే సామెతను టర్కీస్‌లో గుర్తు చేసుకుంటోంది ఆ దేశం. భారతదేశంపై దాడికి పాకిస్తాన్‌కు ఆయుధాలు అందించిన టర్కీని.. కోలుకోలేని దెబ్బతిస్తున్నారు భారతీయులు. బాయ్‌కాట్ టర్కీ అంటూ టూరిజంతోపాటు వస్తువులను కూడా బహిష్కరిస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టర్కీకి భారతీయుల బాయ్‌కాట్ నిర్ణయం పిడుగులా మారింది. అపకారికి సైతం ఉపకారం చేయడం భారత్ నైజం. కానీ ఆపదలో ఆదుకున్న ఉపకారికి కూడా అపకారం తలపెట్టి తన బుద్ధిని చాటుకుంది టర్కీ. పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు, వారి స్థావరాలను అంతం చేయడమే లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్‌ను చేపట్టింది భారత్. దీంతో పాక్‌కు అనుకూలంగా వ్యవహరించిన టర్కీ.. మనదేశంపై దాడి చేసేందుకు క్షిపణులు, డ్రోన్లను సరఫరా చేసింది. ఆ డ్రోన్లతోనే భారత భూభాగంపై దాడి చేసింది పాకిస్తాన్. 2023లో టర్కీని భారీ భూకంపం వణికించినప్పుడు అన్ని దేశాల కంటే ముందు ఆపరేషన్ దోస్త్ పేరుతో ఆదుకుంది భారత ప్రభుత్వం. ఆ మేలును మరిచిపోయిన టర్కీ.. భారత్‌పైనే విషం చిమ్మింది. దీంతో ఎర్డోగాన్ ప్రభుత్వం తీరుపై తీవ్రంగా మండిపడుతున్నారు..భారతీయులు. టర్కీ చేసిన ద్రోహంతో రగిలిపోతున్న భారతీయులు బాయ్‌కాట్‌టర్కీ పేరుతో సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. దీశీఎఝ్ఖబతీఎవఎ అంటూ ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులను నిరాకరిస్తున్నారు. టర్కీ పర్యాటకంతో పాటు టర్కీ ఎయిర్ లైన్స్ కోసం మనం ఖర్చు చేసే ప్రతి రూపాయి మన జాతి ప్రయోజనాలకు వ్యతిరేకంగా నిలబడే వారికి మద్దతు ఇస్తుందని.. అందుకే ఈ బాయ్ కాట్ టర్కీ ఉద్యమం అని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. టర్కీతో పాటు పాకిస్తాన్‌కు మద్దతుగా నిలిచిన అజర్‌బైజాన్‌కు కూడా భారతీయులు షాక్ ఇస్తున్నారు. ఆ రెండు దేశాలకు ట్రావెల్ బుకింగ్ సేవలు అందించే పలు ప్రముఖ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. అంతే కాకుండా అత్యవసరం అయితే తప్ప ఆ దేశాలకు ప్రయాణాలు పెట్టుకోవద్దని సూచిస్తున్నాయి.
ప్రముఖ టూరిస్ట్ సర్వీసెస్ సంస్థ 'కాక్స్ అండ్ కింగ్స్'.. టర్కీ, అజర్‌బైజాన్‌లకు కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. మరో ఆన్‌లైన్ ట్రావెల్ ఏజెన్సీ ఈజ్ మై ట్రిప్ కూడా అత్యవసర పరిస్థితులుంటే తప్ప టర్కీ, అజర్‌బైజాన్‌లను సందర్శించవద్దని కోరింది. ట్రావోమింట్ అనే మరో ట్రావెల్ ప్లాట్‌ఫామ్ కూడా టర్కీ, అజర్‌బైజాన్‌లకు సంబంధించిన అన్ని రకాల ప్రయాణ ప్యాకేజీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే చేసుకున్న బుకింగ్‌లు రద్దు చేసుకుంటే ఎలాంటి క్యాన్సలేషన్ ఫీజులు వసూలు చేయబోమని స్పష్టం చేసింది. గోవాలో టర్కిష్ పౌరులకు ఎలాంటి వసతి సేవలను అందించకూడదని తాము నిర్ణయించుకున్నట్లు గోవా విల్లాస్ సంస్థ వెల్లడించింది. టర్కిష్ ఎయిర్ లైన్స్‌తో తన భాగస్వామ్యాన్ని ముగించినట్లు గో హెూమ్ స్టేస్ సంస్థ ప్రకటించింది. పర్యాటకంపై ఆధారపడ్డ ఆ దేశాలపై ఈ నిర్ణయం భారీగా ప్రభావం చూపుతోంది. పుణేలోని వ్యాపారులు సైతం టర్కీ యాపిల్స్‌ను బహిష్కరిస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు. దీంతో స్థానిక మార్కెట్‌లో టర్కీ యాపిల్స్ కనిపించకుండా పోయాయి. పుణే మార్కెట్‌లో టర్కీ యాపిల్స్ సీజన్ టర్నోవర్ రూ.1200 కోట్ల వరకు ఉంటుందని అంచనా. వ్యాపారుల తాజా నిర్ణయం పండ్ల మార్కెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపనుంది. అయినప్పటికీ వర్తకులు దీన్ని కేవలం ఆర్థిక నిర్ణయంగా కాకుండా, ప్రభుత్వానికి, సాయుధ బలగాలకు సంఘీభావంగా చూస్తున్నామని చెబుతున్నారు. ఇక ఈ మధ్యకాలంలో టర్కీ మార్బుల్, కార్పెట్స్, డిజైనర్ వేర్స్, ఫర్నిచర్, లైట్స్‌కు కూడా భారత్‌లో డిమాండ్ పెరిగింది. తాజా పరిణామాల నేపథ్యంలో వాటి వ్యాపారంపై కూడా ప్రభావం కనిపిస్తోంది. దీంతో ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టర్కీకి..భారతీయుల నిర్ణయం పిడుగులా మారింది.

## రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెడుతున్నారా..?



భారతీయ సంప్రదాయంలో పండగలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి అందరూ ఎంతో ఉత్సాహంగా జరుపుకొంటారు. దసరా, దీపావళి, హెూలీ.. ఇలా ఏ పండగ వచ్చినా అందరూ సొంత గ్రామానికి చేరుకుని సంబరాలు చేసుకుంటారు. అలాగే పండగల రోజు కొత్త పని చేయడం శుభప్రదంగా భావిస్తారు. ఆ రోజు బంగారు ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేయడం, రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు పెట్టడానికి ప్రాధాన్యమిస్తారు. నేడు భూమి విలువ రోజురోజుకూ పెరుగుతోంది. ప్రతి ఒక్కరూ వాటిని కొనడానికి ప్రాధాన్యమిస్తున్నారు. దీంతో రియల్ ఎస్టేట్ రంగం ప్రగతి పథంలో దూసుకుపోతోంది. అయితే ఈ రంగంలో పెట్టుబడి పెట్టే ముందు కొన్ని అంశాలను గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు. అవి ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.
రియల్ ఎస్టేట్ సంస్థలు తమ భూములను కొనుగోలు చేసేవారికి అనేక ఆకర్షణీయమైన డిస్కౌంట్లు ప్రకటిస్తాయి. వాటినే కాకుండా కొన్ని ప్రాథమిక అంశాలపై కొనుగోలుదారులు అవగాహన పెంచుకోవాలి. భూమి ఉన్న ప్రదేశం, డెవలపర్ ట్రాక్ రికార్డు, ఆమోదాలు, మౌలిక సదుపాయాలు, ఇతర ప్రాంతాలతో కనెక్టివిటీ వంటి వాటిని చూసుకోవాలి. ప్రస్తుతం టైర్ 2 నగరాల్లో రియల్ ఎస్టేట్ జోరుగా సాగుతోంది. తక్కువ ఈఎంఐలు, నో కాస్ట్ డౌన్ పేమెంట్, ప్రత్యేక పండగ పథకాలను అందజేస్తున్నారు. రియల్ ఎస్టేట్ లోని పెట్టుబడులకు ఆదాయపు పన్ను చట్టం ప్రకారం కొన్ని మినహాయింపులు లభిస్తాయి. హౌసింగ్ రుణాలు, వాటి చెల్లింపులను కొనుగోలుదారులు క్లెయిమ్ చేసుకోవచ్చు. ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో పెట్టుబడి పెడితే రాబోయే ఏడ్లాదిలో పన్ను ప్రయోజనం పొందవచ్చు. వివిధ కంపెనీల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో జీతాలు పెరుగుతాయి. ఆ పెరిగిన మొత్తాన్ని రియల్ ఎస్టేట్ లో పెట్టుబడిగా పెడితే బాగుంటుంది.

## స్పోర్ట్స్

# భారత్‌లో వరల్డ్ కప్..
# ఐఎల్‌టీ20 షెడ్యూల్ మార్పు!

ఐపీఎల్ జూన్ 3న ముగియనున్న నేపథ్యంలో మరో పొట్టి క్రికెట్ యుద్ధానికి తెరలేవనుంది. డిసెంబర్ 2న ఇంటర్నేషనల్ టీ20 నాలుగో సీజన్ షురూ కానుంది. అయితే.. ఆనవాయితీ ప్రకారం ప్రతిసారి జనవరి - ఫిబ్రవరి మధ్యలో టోర్నీ జరిగేది. కానీ, ఈసారి టీ20 వరల్డ్ కప్ ఉన్నందున షెడ్యూల్‌ను మార్చాల్సి వచ్చిందని నిర్వాహకులు తెలిపారు. డిసెంబర్ 2న యునైటెట్ అరబ్ ఎమిరేట్స్ జాతీయ దినోత్సవం. యావత్ అరబ్ ప్రజానీకానికి పండుగ రోజైన ఆ తేదీని పునస్కరించుకొని లీగ్‌ను ప్రారంభించనున్నట్లు బుధవారం ఐఎల్‌టీ20 ఛైర్మన్ వెల్లడించాడు. 'వచ్చే ఏడాది ఆరంభంలో టీ20 వరల్డ్ కప్ ఉంది. అందుకే ఐఎల్‌టీ20 నాలుగో సీజన్ షెడ్యూల్‌ను ముందుకు మార్చాం. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జాతీయ దినోత్సవమైన డిసెంబర్ 2న ఐఎల్‌టీ20 నాలుగో సీజన్ ప్రారంభం కానుంది. అరబ్ క్యాలెండర్‌లో ఇవి మాకు చాలా ముఖ్యమైన రోజులు. వచ్చే ఏడాది జనవరి 4 వరకూ లీగ్ జరుగనుంది' అని ఐఎల్‌టీ ఛైర్మన్ డేవిడ్ వైట్(%ఖుజఱం ఔష్టఱవ%) వివరించాడు. వచ్చే ఏడాది జరుగనున్న పురుషుల టీ20 వరల్డ్ కప్ పోటీలకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న విషయం తెలిసిందే.




**మూడు సీజన్లలో..**
గత సీజన్‌లో దుబాయ్ క్యాపిటల్స్ విజేతగా నిలిచింది. ఉత్కంఠ రేపిన ఫైనల్లో డెజర్ట్ వైపర్స్‌ను ఓడించి ట్రోఫీని కొల్లగొట్టింది. ఆరంభ ఎడిషన్ 2023లో గల్ఫ్ జెయింట్స్ ఛాంపియన్‌గా అవతరించింది. రెండో సీజన్‌లో ఆద్యంతం అదరగొట్టిన ఎంఐ ఎమిరేట్స్ టైటిల్‌ను ముద్దాడింది.

## టెస్టు హీరోకు ఐసీసీ అవార్డు.. విజేతగా స్కాట్లాండ్ కెప్టెన్!

ప్రతిష్ఠాత్మక ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డులను యువ క్రికెటర్లు గెలుచుకున్నారు. ఏప్రిల్ నెలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ మెహిదీ హసన్ మిరాజ్ అవార్డుకు ఎంపికయ్యాడు. తద్వారా ఈ మెడల్ సాధించిన మూడో బంగ్లాదేశ్ క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడీ యంగ్‌స్టర్. మహిళల విభాగంలో స్కాట్లాండ్ కెప్టెన్ క్యాథరీన్ బ్రైసె విజేతగా నిలిచిందని ఐసీసీ బుధవారం వెల్లడించింది.స్వదేశంలో జింబాబ్వేతో జరిగిన టెస్టు సిరీస్‌లో మిరాజ్ ఆల్‌రౌండ్ షోతో ఆకట్టుకున్నాడు. తొలి టెస్టులో అనూహ్య ఓటమి నుంచి తేరుకొని.. పర్యాటక జట్టును మట్టికరిపించడంలో మిరాజ్ కీలక పాత్ర పోషించాడు. విధ్వంసక సెంచరీకి తోడు 5 వికెట్లు తీసినందుకు ప్లేయర్ ఆఫ్ ది మంత్ వఅవార్డు రేసులో నిలిచాడు. పేసర్ బ్లెస్సింగ్ ముజరబని(జింబాబ్వే), న్యూజిలాండ్ ఆటగాడు బెన్ సియర్స్‌ల కంటే అత్యధిక ఓట్లతో విజేతగా నిలిచాడు. మిరాజ్ కంటే ముందు బంగ్లా ఆటగాళ్లలో షకీబుల్ హసన్ ముష్ఫికర్ రహీంలు ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు అందుకున్నారు. 'ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు అందుకోవడం ఎంతో గర్వంగా ఉంది. ఏ క్రికెటర్‌కు అయినా ఐసీసీ అవార్డు గుర్తింపునిస్తుంది. ఓటింగ్ ఆధారంగా నాకు ఈ మెడల్ రావడం నాకెంతో సంతృప్తిని ఇస్తోంది' అని మిరాజ్ సంబురంగా చెప్పాడు. మహిళల విభాగంలో స్కాట్లాండ్ కెప్టెన్ క్యాథరిన్ బ్రసె




అవార్డుకు ఎంపికైంది. మహిళల వరల్డ్ కప్ క్వాలిఫయర్స్ 2025లో బ్యాటుతో, బంతితో రాణించింది. తమ జట్టు తరఫున అత్యధిక పరుగులు సాధించింది. క్యాథరీన్ 5 ఇన్నింగ్స్‌ల్లో 73.25 సగటుతో 293 రన్స్ చేసింది. 'ఐసీసీ అవార్డు గెలుపొందడం చాలా సంతోషంగా ఉంది. ఇది నాకెంతో ప్రత్యేకం. ఉత్తమ క్రికెటర్లు అయిన ఫాతిమా సనా, హేలీ మాథ్యూస్‌లను వెనక్కి నెట్టి ఈ అవార్డు అందుకోవడం థ్రిల్లింగ్‌గా అనిపిస్తోంది' అని క్యాథరిన్ తెలిపింది.

### వారిద్దరూ లెజెండరీ క్రికెటర్లు..
### 50 ఏళ్ల వరకు ఆడాల్సింది: యువీ తండ్రి



భారత టెస్టు క్రికెట్‌లో దిగ్గజ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి శకం ముగిసిన సంగతి తెలిసిందే. ఇంగ్లండ్ పర్యటనకు ముందు వీరిద్దరూ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి అందరికి షాకిచ్చారు. తొలుత రోహిత్ శర్మ టెస్టులకు వీడ్కోలు పలకగా..అతడి బాటలోనే కోహ్లి సైతం నడిచాడు. ఇంగ్లండ్ పర్యటనకు వరకు కొనసాగాలని కోహ్లిని బీసీసీఐ సూచించినప్పటికి కింగ్ మాత్రం తన మనసును మార్చుకోలేదు. ఈ క్రమంలో భారత క్రికెట్‌కు అందించిన సేవలకు గాను రోహిత్, కోహ్లిలపై మాజీలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా ఈ జాబితాలోకి మాజీ క్రికెటర్, టీమిండియా లెజెండ్ యువరాజ్ సింగ్ తండ్రి యోగరాజ్ సింగ్ చేరాడు. రోహిత్, కోహ్లి ఇద్దరూ గొప్ప ఆటగాళ్లు అని యోగరాజ్ కొనియాడాడు. కాగా రో -కో ద్వయం రిటైర్మెంట్ ప్రకటించడంతో యువ ఆటగాళ్లతో కూడిన భారత జట్టను ఇంగ్లండ్ టూర్‌కు వెళ్లనుంది. ఈ ఐదు మ్యాచ్‌ల సిరీస్ కోసం భారత జట్టును బీసీసీఐ సెలక్షన్ కమిటీ మే 23న ప్రకటించే అవకాశముంది. భారత టెస్టు జట్టు కొత్త కెప్టెన్‌గా యువ ఓపెనర్ శుబ్‌మన్ గిల్ పేరు దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. "విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలు అద్భుతమైన ఆటగాళ్లు. ఈ లెజెండ్స్ రిటైర్మెంట్ ప్రకటించడం భారత క్రికెట్‌కు నిజంగా గట్టి ఎదురుదెబ్బే అవుతోంది. సరిగ్గా ఇదే పరిస్థితి 2011లో? కూడా నెలకొంది. ఆ ఏడాది చాలా మంది స్టార్ ప్లేయర్లు రిటైర్ అవ్వడం, మరి కొంత మందిని సెలక్టర్లు పక్కన పెట్టడం వంటి చేశారు. ఆ సమయంలో భారత క్రికెట్ ఒడిదుడుకులను ఎదుర్కొంది. అయితే ప్రతీ ఒక్క ప్లేయర్ ఏదో ఒక సమయంలో రిటైర్ అవ్వక తప్పదు. కానీ రోహిత్, కోహ్లి మాత్రం కాస్త తొందరపడ్డారనే అన్పిస్తోంది. ఇంకా చాలా క్రికెట్ ఆడే సత్తా వారిలో ఉంది. యువ ఆటగాళ్లకు అవకాశమిచ్చేందుకు వారిద్దరూ ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చు. వీరిద్దరూ రిటైర్ అవ్వడంతో భారత జట్టులో మొత్తం యువ ఆటగాళ్లే ఉన్నారు. అనుభవం లేని ఆటగాళ్లతో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్తే అది కఠిన సవాలే అవుతుంది. ఇంగ్లండ్ వంటి కండీషన్స్‌లో రాణించడం అంత సులువు కాదు. కోహ్లి, రోహిత్ వంటి గొప్ప ఆటగాళ్లు కనీసం 50 ఏళ్ల వరకు అయినా ఆడాలి. వారి నిర్ణయంతో నేను ఆశ్చర్యపోయాను. యువ ఆటగాళ్లను గైడ్ చేసేందుకు అనుభవం ఉన్న ఆటగాళ్లు లేకుండా అయిపోయారని" ఎఎన్‌ఐకు ఇచ్చిన ఇంటర్వ్యూలో యోగరాజ్ పేర్కొన్నాడు.



## యూత్‌ని ఆకట్టుకునేలా 'వర్జిన్ బాయ్స్' టీజర్

'వర్జిన్ బాయ్స్' టీజర్ విడుదలైంది. గీతానంద్, మిత్రా శర్మ జంటగా నటిస్తున్న ఈ రొమాంటిక్ కామెడీలో శ్రీహాన్, రోనీత్, జెన్నిఫర్, అన్షుల, సుజిత్ కుమార్, అభిలాష్‌లు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. దయానంద్ దర్శకత్వంలో రాజా దరపునేని నిర్మాణంలో రాజ్‌గురు ఫిల్మ్స్ బ్యానర్‌పై ఈ చిత్రం రూపొందింది. టీజర్‌లో యూత్‌ఫుల్ ఎనర్జీ, కలర్‌ఫుల్ విజువల్స్, ఫ్రెష్ వైబ్స్ ఆకట్టుకుంటున్నాయి. స్మరణ్ సాయి సంగీతం టీజర్‌కు జోష్‌ను జోడించగా, వెంకట ప్రసాద్ సినిమాటోగ్రఫీ ఎనర్జిటిక్‌గా ఉంది. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్ టీజర్‌ను క్రిస్ప్‌గా, ఆకర్షణీయంగా మలిచింది. గీతానంద్, మిత్రా శర్మ కెమిస్ట్రీ టీజర్‌లో హైలైట్‌గా నిలుస్తుంది. హాస్యం, రొమాన్స్, ఎమోషన్స్‌తో నిండిన ఈ కథ ఆధునిక రిలేషన్‌షిప్స్‌ను సరికొత్త శైలిలో చూపించనుంది. బిగ్ బాస్ ఫేమ్ శ్రీహాన్ కామెడీ టైమింగ్, క్యారెక్టర్ టీజర్‌లో సందడి చేస్తున్నాయి, ఇంకా ఎక్కువ ఫన్‌ను సినిమాలో ఆశించవచ్చని తెలుస్తోంది. డైలాగ్స్, సీన్స్‌లో ఫన్ ఎలిమెంట్స్ యూత్‌ను ఆకర్షిస్తున్నాయి. ఈ సమ్మర్‌లో 'వర్జిన్ బాయ్స్' థియేటర్లలో యూత్‌ను అలరించే ఫుల్ ఎంటర్‌టైనర్‌గా నిలవనుందని మేకర్స్ ధీమాగా ఉన్నారు. నిర్మాత రాజా దరపునేని మాట్లాడుతూ, "'వర్జిన్ బాయ్స్' యూత్‌కు బాగా కనెక్ట్ అవుతుంది. గతంలో వచ్చిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్స్‌ను మించేలా, రొటీన్‌కు భిన్నంగా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దాం. యూత్ ఈ సినిమాతో తప్పకుండా రిలేట్ అవుతారు," అని అన్నారు.



## మన వ్యతిరేక దేశాలకు వెళ్లకండి

### హీరో నిఖిల్ సిద్ధార్థ్

టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ ప్రస్తుతం స్వయంభూ మూవీలో నటిస్తున్నారు. ఈ మూవీలో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతున్న ఈ భారీ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. ఇక సినిమాల సంగతి పక్కనపెడితే నిఖిల్ తాజాగా చేసిన ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఇంతకీ అదేంటో చూసేద్దాం. ఇండియా-పాకిస్తాన్ యుద్ధం నేపథ్యంలో నిఖిల్ సిద్ధార్థ్ ట్వీట్ చేశారు. పాక్‌కు మద్దతుగా టర్కీ నిలవడంపై నిఖిల్ ఫైరయ్యారు. ఇకపై ఎవరూ కూడా టర్కీని సందర్శించవద్దని భారతీయులను కోరారు. టర్కీలో భారతీయులు ప్రతి సంవత్సరం బిలియన్ల డాలర్లు ఖర్చు చేస్తారని.. భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించే దేశాల కోసం డబ్బు ఖర్చు చేయాల్సిన అవసరం లేదన్నారు. విహారయాత్రల కోసం అలాంటి దేశాలకు మనం వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. పాక్‌తో తాము సత్సంబంధాలు కొనసాగిస్తామని టర్కీ ప్రెసిడెంట్ ఎర్గోడాన్ చేసిన కామెంట్స్‌పై ఓ నెటిజన్స్ పోస్ట్ చేశాడు. దీనిపై టాలీవుడ్ హీరో నిఖిల్ రియాక్ట్ అయ్యారు. ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా.. ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఇండియా-పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేసింది. ఆ సమయంలో పాకిస్తాన్‌కు మద్దతుగా టర్కీతో పాటు చైనా కూడా సాయం చేశాయి. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే టర్కీ యాపిల్స్‌ను సైతం దిగుమతి చేసుకోవడం ఆపేశారు.

## ఉస్తాద్ భగత్ సింగ్‌పై క్రేజీ అప్‌డేట్..
## చిత్రంలో పవన్ ఏ పాత్రలో కనిపించనున్నారంటే..!

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడు రాజకీయాలతో బిజీగా ఉన్నాడు. అయితే గతంలో తాను కమిటైన సినిమాలు కొన్నాళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పుడు తాను అంగీకరించిన ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా అన్ని పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఇప్పటికే 'హరిహర వీరమల్లు' చిత్ర షూటింగ్‌ను పూర్తి చేసిన పవన్, ఇక 'ఓజీ'ని కూడా వీలైనంత త్వరగా ముగించే పనిలో ఉన్నాడు. వెంట వెంటనే డేట్స్ కేటాయించి తన సినిమాలను పూర్తి చేయాలని చూస్తున్నాడు. మరోవైపు పవన్ కళ్యాణ్ %-% హరీష్ శంకర్ కాంబినేషన్‌లో 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం రూపొందనుంది. గబ్బర్ సింగ్ చిత్రం తర్వాత వారిద్దరి కాంబోలో రాబోతున్న ఈ చిత్రంపై అందరిలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీ కోసం పవన్ సెట్‌లో అడుగు పెట్టబోతున్నారన్న వార్త బయటకు రావడంతో ఎప్పుడు ఈ చిత్రం మొదలు పెడతారని ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం ఈ షూటింగ్ జూన్ 12 నుండి ప్రారంభం కానుందని అంటున్నారు. ఇక ఎట్టి పరిస్థితుల్లో 2026 ఫస్ట్ హాఫ్‌లో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేలా ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తుంది. ఈ చిత్రానికి కూడా పవన్ భారీగా డేట్స్ కేటాయించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు ఫుల్ స్పీడుగా జరుగుతున్నాయట. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఆసక్తికర విషయం ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. గతంలో తమిళ హిట్ తేరి రీమేక్‌గా ఈ చిత్రం రూపొందుతుందని వార్తలు రాగా, ఇప్పుడు హరీష్ శంకర్ స్క్రిప్ట్‌లో సీరియస్ మార్పులు చేస్తున్నట్టు తెలుస్తుంది. ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో ఒక సైనికుడి హీరోయిజం, దేశభక్తితో కూడిన కథని రాస్తున్నాడని ఫిలిం నగర్ లో జోరుగా చర్చ నడుస్తుంది. పవన్ కళ్యాణ్ రియల్ లైఫ్ జనసేన ఇమేజ్‌ని, సైనికుడి పాత్రతో మిక్స్ చేసి, డైలాగ్స్‌లో రాజకీయ సెటైర్లు, మాస్ ఎలిమెంట్స్‌ని జోడించి ఫ్యాన్స్‌కి పిచ్చెక్కిపోయేలా హరీష్ శంకర్ కసరత్తులు చేస్తున్నాడట. ఈ సినిమాలో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గా నటించనుంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.





## 'పెద్ది' గురించి చెప్పి హైప్ పెంచిన రామ్ చరణ్

రామ్ చరణ్ మైనపు విగ్రహం.. రీసెంట్ గా లండన్ లోని మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం కోసం కుటుంబంతో కలిసి చరణ్ అక్కడికి వెళ్లాడు. విగ్రహావిష్కరణ పూర్తి కాగానే యూకేలోని తన అభిమానులని కలిసి ముచ్చటించాడు. 'పెద్ది' విశేషాలు చెప్పి హైప్ పెంచేశాడు. అభిమానులతో మాట్లాడిన చరణ్.. 'పెద్ది' సినిమా రంగస్థలం కంటే గొప్పగా ఉండబోతుంది. మామూలుగా అన్ని సినిమాలకు ఇలా చెప్పను. కానీ ఈసారి రాసిపెట్టుకోండి' అని చెప్పాడు. దీంతో అక్కడున్న ఫ్యాన్స్ అరిచి గోలగోల చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇదివరకే రిలీజ్ చేసిన 'పెద్ది' గ్లిం?ప్స్ కి మంచి రెస్పాన్స్ వస్తోంది. మరీ ముఖ్యంగా చివరలో వచ్చే క్రికెట్ షాట్ అందరికీ తెగ నచ్చేసింది. ఈ సందర్భంగా లండన్ లో ఫ్యాన్స్.. ఓ బ్యాట్ ని రామ్ చరణ్ కి బహుకరించారు. ఈ మూవీ వచ్చే ఏడాది మార్చి 27న థియేటర్లలోకి రానుంది. బుచ్చిబాబు దర్శకుడు కాగా.. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com